RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam







# వుదయం

Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

సంపుటి: 13 ‖ సంచిక : 74 ‖ ఆదిలాబాద్ ‖ శుక్రవారం,జూలై 18, 2025 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 3.00 ‖ పేజీలు : 12



# సెమీ కండక్టర్ ప్రాజెక్టులకు ఆమోదం తెలపండి

- నూతన రైలు మార్గాలు మంజూరు చేయండి
- కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయండి
- కేంద్ర ఐటీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు సీఎం ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

**ఢిల్లీ:**

తెలంగాణలో సెమీకండక్టర్ ప్రాజెక్టులకు త్వరగా ఆమోదం తెలపాలని కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, నూతన ఆవిష్కరణలకు అనుకూలమైన వాతావరణం, ప్రపంచ స్థాయి పరిశోధన, అభివృద్ధి కేంద్రాల తెలంగాణలో ఉన్నందున ప్రతిపాదిత అడ్వాన్స్‌డ్ సిస్టమ్ ఇన్ ప్యాకేజీ టెక్నాలజీస్ ( ASIP ) ప్రాజెక్ట్, మైక్రో LED డిస్ప్లే ఫ్యాబ్ ప్రాజెక్ట్ క్రిస్టల్ మ్యాట్రిక్స్ కు ఆమోదం తెలపాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. కేంద్ర ఐటీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రైల్ భవన్‌లో గురువారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ముచ్చెర్లలో హైటెక్ ఎలక్ట్రానిక్స్ పార్క్ ఏర్పాటుకు EMC 2.0 పథకం కింద తెలంగాణ వినతిని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. రీజినల్ రింగు రోడ్డు సమీపంలో నూతన ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ పార్క్‌ను ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు.

రీజినల్ రింగ్ రైలు.. డ్రైపోర్ట్–బందరు ఓడ రేవు అనుసంధాన మార్గాలు తెలంగాణలో రైల్వే అనుసంధానత పెంపు కోసం నూతన ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్డుకు సమాంతరంగా రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టును ప్రతిపాదించామని... ఇందుకు రైల్వే బోర్డు ఇప్పటికే ఫైనల్ లొకేషన్ సర్వేకు అనుమతి ఇచ్చిందని సీఎం తెలిపారు. రూ.8 వేల కోట్ల విలువైన ఈ రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్ట్ కు త్వరగా అనుమతులు ఇవ్వాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. రీజినల్ రింగ్ రైలుతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య అనుసంధానత పెరగడంతో పాటు హైదరాబాద్ నగరంలోని ప్రధాన స్టేషన్లలో ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. రీజినల్ రింగు రైలు ప్రాజెక్టుతో గ్రామీణ పేదరికం తగ్గడంతో పాటు పట్టణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని సీఎం తెలిపారు. హైదరాబాద్ డ్రైపోర్ట్ నుంచి బందరు ఓడ రేవుకు అనుసంధానంగా రైలుమార్గం మంజూరు చేయాలని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఔషధాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఫుడ్ ప్రాసెసింగ్ ఉత్పత్తుల ఎగుమతులకు ఈ మార్గం దోహదపడుతుందని సీఎం కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

తెలంగాణ రాష్ట్రంలో రైల్వే ఆపరేషన్స్ ను మరింత సమర్థంగా నిర్వహించేందుకు కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి సీఎం అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రయాణికులకు భద్రత, వేగవంతమైన సేవలు అందించేందుకు కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. తెలంగాణలో వివిధ ప్రాంతాల అనుసంధానత, పారిశ్రామిక, వ్యవసాయక ఎగుమతులు, దిగుమతుల కోసం వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి నూతన రైలు మార్గాలు మంజూరు చేయాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇందులో భాగంగా వికారాబాద్–కృష్ణా (122 కి.మీ.– అంచనా వ్యయం రూ.2,677 కోట్లు, కల్వకుర్తి–మాచర్ల (100 కి.మీ.– అంచనా వ్యయం రూ.2 వేల కోట్లు, డోర్నకల్–గద్వాల (296 కి.మీ.–అంచనా వ్యయం రూ.6,512 కోట్లు), డోర్నకల్–మిర్యాలగూడ (97 కి.మీ.–అంచనా వ్యయం 2,184 కోట్లు) మార్గాలను వంద శాతం రైల్వే శాఖ వ్యయంతో మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. సమావేశంలో ఎంపీలు పోరిక బలరాం నాయక్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, కుందూరు రఘువీర్ రెడ్డి, రామసహాయం రఘురాంరెడ్డి, సురేశ్ షెట్కార్, రాష్ట్ర పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, ఆర్ అండ్ బీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, కేంద్ర ప్రభుత్వ పథకాల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.



# రేవంత్ తెలంగాణ హక్కులు కాలరాస్తున్నడు

- ఇలాంటి నాన్ సీరియస్ ముఖ్యమంత్రి రాజీనామా చెయ్యాలే
- ఢిల్లీ మీటింగ్ లో మొదట చర్చించిందే బనకచర్ల మీద
- గోదావరి జలాలను చంద్రబాబుకు గిఫ్ట్ గా ఇచ్చిండు
- బనకచర్ల, బీసీ రిజర్వేషన్ల మీద ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలి
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్ : సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ హక్కులను కాలరాస్తున్నాడని.. ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రి గోదావరి నీళ్లను చంద్రబాబు గిఫ్ట్ గా ఇచ్చారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. గురువారం బంజారాహిల్స్ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ, ఢిల్లీ మీటింగ్ లో బనకచర్లపై అసలు చర్చే జరగలేదని రేవంత్ రెడ్డి బుకాయించారని అన్నారు. ఢిల్లీ మీటింగ్ లో మొదట చర్చ జరిగిందే బనకచర్ల మీద అని తనకు స్పష్టమైన సమాచారం ఉందన్నారు. రేవంత్ రెడ్డి నాన్ సీరియస్ ముఖ్యమంత్రి అని, తెలంగాణ హక్కులను కాలరాస్తోన్న ఆయనకు పదవిలో కొనసాగే అర్హత లేదన్నారు. వెంటనే రేవంత్ సీఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

తన స్కూల్ బీజేపీ, కాలేజీ టీడీపీ, ఉద్యోగం కాంగ్రెస్ లో అని సీఎం చెప్తుంటారని.. ఇంకా కాలేజీలోనే ఉన్నాననుకొని చంద్రబాబుకు గోదావరి నీళ్లను కట్టబెట్టారని కవిత ఈ సందర్భంగా అన్నారు. ఢిల్లీ మీటింగ్ లో శాలువాలు కప్పుకొని సన్మానం చేయించుకొని రేవంత్ రెడ్డి బలికా బక్రా అయ్యారని..

ఆయన ఏం అయినా నష్టం లేదు కాని ఇక్కడ బలి అయ్యేది తెలంగాణ ప్రయోజనాలని ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీ మీటింగ్ లో నాలుగు విజయాలు సాధించానని రేవంత్ చెప్పుకుంటున్నారని.. అందులో ఏ ఒక్క అంశం కూడా కొత్తది కాదన్న విషయం గుర్తు పెట్టుకోవాలన్నారు. టెలిమెట్రీ స్టేషన్లు ఇదివరకే ఉన్నాయని..

కేఆర్ఎంబీ ఏపీలో ఉండాలన్నది విభజన చట్టంలోనే ఉందని గుర్తు చేశారు. తెలంగాణ ప్రజల హక్కులను రేవంత్ రెడ్డి చంద్రబాబు కాళ్ల దగ్గర తాకట్టు పెట్టారని అన్నారు. బనకచర్ల ప్రాజెక్టుతో ఏపీ ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. తెలంగాణలోని తుపాకులగూడెం నుంచి నదుల అనుసంధానం చేపడితే రెండు రాష్ట్రాలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. మేఘా ఇంజనీరింగ్ కంపెనీ ఇచ్చే కమీషన్ల కోసమే రేవంత్ రెడ్డి ఈ ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని అన్నారు. చంద్రబాబుకు రేవంత్ సద్దిమోస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ జాగృతి పక్షాన న్యాయపోరాటం చేసి బనకచర్లను ఆపితీరుతామన్నారు. బనకచర్లపై చర్చించేందుకు ఢిల్లీకే వెళ్లనని చెప్పిన రేవంత్ రెడ్డి.. కేంద్ర మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్ అఫీషియల్ మీటింగ్ కు ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. చంద్రబాబు ఎజెండాలో భాగంగానే రేవంత్ ఢిల్లీ పర్యటనకు వెళ్లారని అన్నారు. ఒకవేళ ప్రభుత్వం బనకచర్లపై సరైన రీతిలో చర్యలు తీసుకోకుంటే కలిసివచ్చే పక్షాలతో ఢిల్లీలో పోరాటం చేస్తామన్నారు. ఈనెల 21 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమవుతున్నాయని.. బనకచర్లతో పాటు బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. కొప్పుల ఈశ్వర్ స్వయంగా బొగ్గుగని కార్మికుడని, ఆయనకు టీబీజీకేఎస్ బాధ్యతలు అప్పగించడాన్ని స్వాగతిస్తున్నానని అన్నారు. ఒక ఎమ్మెల్సీని జనాభా లెక్కల నుంచి తీసేశానని.. ఆయన ఎవరో తనకు తెలియదన్నారు. ఆయన గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదన్నారు.

# సచివాలయంలో ఘనంగా బోనాల ఉత్సవాలు





హైదరాబాద్, జూలై 17 : డా.బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. తెలంగాణ సచివాలయ ఉద్యోగుల సంఘం, నల్ల పోచమ్మ దేవస్థానం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవ ఊరేగింపు, బోనాల సమర్పన తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. సచివాలయం సమీపంలో ఉన్న నల్ల పోచమ్మ దేవాలయంలో పలువురు సచివాలయ అధికారులు, సచివాలయ సిబ్బంది పూజలు నిర్వహించారు. సచివాలయం ప్రాంగణం నార్త్ గేట్ నుండి ప్రారంభమైన ఉత్సవాల ఊరేగింపు బాహుబలి గేట్, సౌత్ గేట్ ద్వారా పోచమ్మ దేవాలయం వరకు కొనసాగింది. ఈ ఊరేగింపులో డప్పు విన్యాసాలు, పోతరాజుల ప్రదర్శనలతో పలు కళారూపాలకు చెందిన కళాకారులు పాల్గొన్నారు. ఈ ఉత్సవాలలో తెలంగాణ సెక్రటేరియట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షులు గిరి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు నవీన్ కుమార్, లావణ్య లత, జనరల్ సెక్రటరీ ప్రేమ్, అదనపు కార్యదర్శి రాము భూక్య, ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీనివాసరావు తదితరులు హాజరయ్యారు.

# క్లీన్ ఎనర్జీని నడిపించటంలో

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారం అవసరం
- ద్వితీయ శ్రేణి నగరాలకు సీజీడీ నెట్ వర్క్ విస్తరణ
- ఉర్జా మంథన్ 2025 కార్యక్రమంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



హైదరాబాద్ : కేంద్ర ప్రభుత్వ పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని భారత మండపం 'ఉర్జా మంథన్ 2025' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో భారతదేశ ఇంధన భద్రత, సహకార విధానాలపై చర్చ జరిగింది. దేశంలోని 22 రాష్ట్రాల నుంచి మంత్రులు హాజరై తమతమ అభిప్రాయాలను పంచుకున్నారు. తెలంగాణ ప్రభుత్వ తరఫున హాజరైన మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. భారతదేశ క్లీన్ ఎనర్జీ భవిష్యత్తును నడిపించడంలో కేంద్ర–రాష్ట్రాల పరస్పర సహకారం అవసరాన్ని నొక్కి చెప్పారు. తెలంగాణ నాయకత్వాన్ని హైలైట్ చేస్తూ.. రాష్ట్ర క్లీన్, గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 కింద తీసుకున్న కీలకమైన చర్యలను వివరించారు. బయో ఇంధనాలు, కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ), సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సీజీడీ) నెట్‌వర్క్‌లపై దృష్టి సారించి.. ద్వితీయ శ్రేణి నగరాలకు విస్తరిస్తున్నట్టు చెప్పారు.

తెలంగాణ ప్రభుత్వం తరఫున శ్రీధర్ బాబు ప్రతిపాదనలు..

1.నగర గ్యాస్ పంపిణీ నెట్‌వర్క్‌ల విస్తరణ:

హైదరాబాద్ నగరమే కాకుండా.. ద్వితీయ శ్రేణి పట్టణాలలో సీజీడీ నెట్‌వర్క్‌లను వేగవంతం చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా సమానమైన ఇంధన లభ్యతను పెంచాలని మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు.

2.బీజీఎల్‌లో మరిన్ని సీఎన్జీ స్టేషన్లు, పెట్టుబడులు:

సీఎన్జీ స్టేషన్ల సంఖ్యను పెంచాలి. భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్‌లో పెట్టుబడులను పెంచాలి. తద్వారా తెలంగాణలో పట్టణ, సెమీ–అర్బన్ పైప్డ్ గ్యాస్ మౌలిక సదుపాయాల విస్తరణకు వీలు కల్పించాలని శ్రీధర్ బాబు కేంద్రాన్ని కోరారు. 3.ఎల్ఎన్జీ, సీఎన్జీ టెర్మినల్స్‌కు నిధులు.. పెరుగుతున్న పారిశ్రామిక, దేశీయ అవసరాలను తీర్చడానికి తెలంగాణలో సీఎన్జీ, ఎల్ఎన్జీ టెర్మినల్స్‌ను స్థాపించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సహ–నిధుల వినియోగాన్ని మంత్రి ప్రతిపాదించారు. 4.తెలంగాణ వ్యవసాయ వ్యర్థాల సామర్థ్యాన్ని పెంచుకోవడం.. తెలంగాణలో గణనీయమైన వ్యవసాయ వ్యర్థాల ఉత్పత్తిని ఉదహరిస్తూ.. రాష్ట్రంలో కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ) ఉత్పత్తి ఉపయోగించని సామర్థ్యాన్ని ఆయన వివరించారు. కేంద్ర ప్రభుత్వం వీటిలో పెట్టుబడి పెట్టాలని శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు. 5.సీబీజీ, వ్యర్థాల నుంచి శక్తి సాంకేతికతలు, వ్యవసాయ సంపన్న ప్రాంతాలలో కొత్త సీబీజీ యూనిట్లను ఏర్పాటు చేయాలని అభిప్రాయపడ్డారు.

# సంపాదకీయం

## వ్యవసాయానికి 'ఇథనాల్' ముప్పు

రాష్ట్రంలోని జోగులాంబ గద్వాల్ జిల్లా రాజోలి మండలం, పెద్ద ధన్వాడ వద్ద నిర్మించతలపెట్టిన ఇథనాల్ (ఇథైల్ ఆల్కహాల్) తయారీ పరిశ్రమతో పర్యావరణ, అనారోగ్య సమస్యలొస్తాయని స్థానిక రైతులు ఉద్యమిస్తున్న విషయం తెలిసిందే. తుంగభద్ర నది ఒడ్డున ముప్ఫయి ఎకరాల్లో రూ.190 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేస్తున్న పరిశ్రమ, చుట్టుపక్కల పన్నెండు గ్రామాల నివాసితుల నుండి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటున. ఇది ఒక జీవ ఇంధనం అయినప్పటికీ దాన్ని తయారు చేసే విధానం నీటి కాలుష్యానికి, వాయు, నేల, ఇతరత్రా అనేక కాలుష్యాలకు దారితీస్తుంది. ఇథనాల్ బ్లెండెడ్ పెట్రోల్ (ఇబిపి) కార్యక్రమంలో పెట్రోల్‌కు కొద్ది పరిమాణంలో దీన్ని కలుపుతారు. ఉదారణకు తొంభై శాతం పెట్రోల్‌లో పదిశాతం ఇథనాల్ కలిపితే దానిని ఇ10 పెట్రోల్ అని, 80శాతం పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ కలిపితే దాన్ని ఇ20 పెట్రోల్ అని పిలుస్తారు. ప్రత్యామ్నాయ, పర్యావరణ అనుకూల ఇంధనాల వాడకాన్ని ప్రోత్సాహానికంటూ ఇథనాల్ బ్లెండెడ్ పెట్రోల్ కార్యక్రమాన్ని భారత ప్రభుత్వం జనవరి, 2003లో ప్రారంభించింది. రవాణారంగంలో మొత్తం చమురు అవసరాల్లో 85 శాతం భారత దేశం దిగుమతి చేసుకుంటున్నది. 98 శాతం శిలాజ ఇంధనాలు వాడుతుండగా కేవలం రెండుశాతం మాత్రమే జీవ ఇంధనాలు వాడబడుతున్నాయి. మనదేశంలో ఇథనాల్ ఉత్పత్తికి ప్రధానంగా చెరకు ప్రాసెసింగ్ ఉప ఉత్పత్తి అయిన మొలాసిస్‌పై ఆధార పడింది. చెరుకు సాగు అధిక మొత్తంలో నీటిని వినియోగించుకోవడం వలన భూగర్భ జలాలు కూడా క్షీణిస్తాయి. అయితే ఈ ఏకైక మార్గం పెట్రోల్‌కు 20శాతం ఇథనాల్(ఇ20 పెట్రోల్) కలిపే లక్ష్యాన్ని సాధించడానికి సరిపోదని నిరూపించబడింది. (వినియోగదారుల వ్యవహారాలు, ఆహార,ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ, 2023). తత్ఫలితంగా, మొక్కజొన్న, దెబ్బతిన్న ఆహార ధాన్యాలు(డిఎఫ్‌జి), భారత ఆహార సంస్థ (ఎఫ్‌సిఐ)ద్వారా లభించే బియ్యం వంటి ప్రత్యామ్నాయ వనరుల ద్వారా అవసరమైన ఇథనాల్ ఉత్పత్తిని సాధించాలని కేంద్రం నిర్ణయించింది. అందుకు ఇథనాల్ బ్లెండెడ్ పెట్రోల్ కార్యక్రమానికి అవసరమైన ఇథనాల్ తయారీ కోసం కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ మొక్కజొన్న,ధాన్యం, చెరకు ఆధారిత అనేక ఇథనాల్ ప్రాజెక్టులకు అనుమతి ఇచ్చింది. తెలంగాణ, ఏపీలోని ప్రతిపాదిత ఇథనాల్ తయారీ పరిశ్రమల్లో ఎక్కువ భాగం ధాన్యం ఆధారితమైనవి. ఈ పరిశ్రమలు అసిటాల్డిహైడ్, ఫార్మాల్డిహైడ్, అక్రోలిన్, హెక్సేన్ వంటి ప్రమాద కరమైన వాయు కాలుష్య కారకాలను (హెచ్‌ఎపి/టి) విడుదల చేస్తాయి. నేల, నీరు, గాలిని కలుషితం చేస్తాయి. ఇవి శ్వాసకోశ వ్యాధులు నుండి క్యాన్సర్ వరకు అనేక అనారొగ్య సమస్యలను కలిగి స్తాయని పరిశోధనలో గుర్తించారు. గాలిలోకి ఈ కాలుష్య కారకాలు విడుదల కావటం వలన చుట్టపక్కల గ్రామాల్లోకి ఈవిషవాయువులు ప్రవేశించటమే కాక గ్రామాల్లో వాసనను కలుగచేస్తాయి.అంతర్జాతీయ వర్గీకరణల ప్రకారం, ఎసిటాల్డిహైడ్‌ను, ఫార్మాల్డి హైడ్‌ను, అక్రోలిన్ లను మానవులకు క్యాన్సర్ కారకాలుగా వర్గీకరించారు. హెక్సేన్ వంటి కాలుష్య కారకాలకు గురికావడం వల్ల తిమ్మిరి, జలదరింపు, బలహీనత వంటి తీవ్రమైననాడీ సంబంధిత ప్రభావాలకు గురవుతారు. దేశంలో పర్యావరణ క్లియరెన్స్ నివేదికల నుండి ఈ కాలుష్య కారకాలను తొలగిం చడం వల్ల ఇథనాల్ ప్లాంట్ల సమీపంలోని గ్రామీణ ప్రాంతాల ప్రజలు తీవ్రమైన అనారోగ్యం బారిన పడతారు. అలాగే ఇథనాల్ ఉత్పత్తికి మొక్కజొన్న, బియ్యం,చెరకు వంటి ఆహార పంటలను ఉపయోగించడం ఆహార భద్రతపై కూడా ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా ఆహార ధాన్యాలను ఉపయోగించే ఇథనాల్ పరిశ్రమల వలన గణనీయమైన కాలుష్యం విడుదలయ్యే అవకాశం ఉంది. అందుకే వీటిని రెడ్ కేటగిరీ పరిశ్రమలుగా గుర్తించారు. అంటే ఇవి అరవై, అంతకంటే ఎక్కువ కాలుష్య సూచిక స్కోరు కలిగిన పారిశ్రామిక రంగాలు. ఇథనాల్ ఉత్పత్తి చేయడానికి ఆహార ధాన్యాలకు డిమాండ్ పెరగడం వల్ల వ్యవసాయ పద్ధతులు మారిపోయి పంటపొలాలు నిస్సారవంతంగా మారిపోతాయి. ఇథనాల్ ఉత్పత్తి చేయడానికి అవసరమైన ఒకే పంటను తరచూ పండించటం వలన నేలలో సేంద్రీయ పదార్థాల పరిమాణం, కార్బన్ నిల్వచేసే సామర్థ్యం తగ్గి పోతుంది. ఇథనాల్ ఉత్పత్తి కోసం పంట అవశేషాలను (గడ్డి వంటివి) తొలగించడం వలన నేల కోతకు గురవుతుంది. ఇథనాల్ పరిశ్రమల నుండి వెలువడే కలుషిత నీరు, భూగర్భ జలాలను, చెరువులు వంటి ఉపరితల నీటి వ్యవస్థలను కాలుష్య జలముగా మార్చివేయటం వలన గ్రామాల్లో నీటి కొరత ఏర్పడుతుంది. ఈ నీటిని తాగిన జంతువులు చనిపోతాయి. నారాయణపేట జిల్లాలోని, చిత్తనూర్ గ్రామంలో ఇథనాల్ పరిశ్రమ ద్వారా విడుదలయ్యే వ్యర్థ జలాల్లో ఆమ్లాలు, భారీ లోహాలు కలిగిఉండి చుట్టుపక్కల గ్రామాలకు సరఫరా చేసే ప్రధాన నీటి వనరుల్లో చేరాయి.దీంతో గ్రామస్తులకు చర్మవ్యాధులు సంభవించాయి. అందుకే గద్వాల రైతులు ఈ పరిశ్రమను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ముప్పు తెచ్చే పరిశ్రమలను అనుమతించకూడదు.

# ప్రకంపనలు సృష్టిస్తున్న పదవీవిరమణ

బిజెపిలో 75 ఏళ్లకు అన్ని అధికార, పార్టీ పదవుల నుండి నిష్క్రమించాలనే నిర్దుష్టమైన నిబంధన ఏమీ లేనప్పటికీ ఈ అంశం ఇప్పుడు ఆ పార్టీలో ప్రకంపనలు సృష్టిస్తున్నది. ముఖ్యంగా ఆర్‌ఎస్‌ఎస్ అధినేత డా. మోహన్ భగవత్ గత వారం మరో సందర్భంలో సీనియర్ సంఘ్ నేత మోరోపంత్ పింగ్లేపై రాసిన గ్రంథాన్ని ఆవిష్కరిస్తూ ఆయన అన్నమాటలను ఉటంకించడంతో పరోక్షంగా బిజెపి నాయకులకు ఆయన సందేశం ఇచ్చారనే కథనాలు వ్యాపిస్తున్నాయి. ప్రస్తుత రాజకీయాలను, రాజకీయ నాయకులను దృష్టిలో ఉంచుకొని ఆ విధమైన మాటలు చెప్పలేదని అంటూ ఆ తర్వాత ఆర్‌ఎస్‌ఎస్ వివరణ ఇవ్వడం గమనిస్తే ఆయన ప్రకటన రాజకీయంగా ఎంతటి కలకలం రేపిందో వెల్లడి చేస్తున్నది. అయితే, ఆయన ప్రకటన కన్నా ముందే రోజే కేంద్ర హెూం మంత్రి అమిత్ షా తన రాజకీయ రంగ నిష్క్రమణ గురించి ప్రస్తావించడం కూడా ఈ కలకలంకు ఆజ్యం పోసింది. ఇదంతా మరో రెండునెలల్లో ప్రధాని నరేంద్ర మోడీ 75 ఏళ్ళ వయస్సుకు రాజకీయ ప్రకంపనలకు దారితీస్తున్నది. దానితో తాను ఏర్పర్చిన ఈ నిబంధనను ప్రధాని తాను ఏమేరకు పాటిస్తారో అన్న ఆసక్తి అన్ని వర్గాలలో సహజంగానే నెలకొంటుంది. 2015లో ప్రధాని పదవి చేపట్టగానే (%ఖుంంబఎఅఅస్త్ర శీటటఅఎవ్రాతీఅఎవ వీఇఅ- అర్వతీ%) పార్టీ ప్రారంభంనుండి కీలకంగా వ్యవహరిస్తూ వస్తున్న ఎల్‌కె అద్వానీ, మురళీ మనోహర్ జోషి, శాంత కుమార్ వంటి వారికి కనీసం పార్టీ పార్లమెంటరీ బోర్డులో కూడా స్థానం లేకుండా చేయడంతో అనధికారికంగా అటువంటి నిబంధన పార్టీలో అమలు చేయడం ప్రారంభించారు. 'మార్గదర్శకులు' అంటూ వారికి ఓ హెూదాను కట్టబెట్టినప్పటికీ అటువంటి వారితో ఇప్పటి వరకు ఒక సమావేశం కూడా జరపకపోవడం గమనార్హం. అప్పటినుండి అనేకమంది నాయకులను గవర్నర్లు, మంత్రులు, పార్టీ పదవులనుండి ఈ నిబంధన పేరుతో తొలగిస్తూ వస్తున్నప్పటికీ రాజకీయ అవసరాలకోసం 80 ఏళ్ళు పైబడిన వారికి సైతం ఎన్నికలలో సీట్లు ఇవ్వడం, నామినేట్ పదవులు ఇవ్వడం చేస్తూనే ఉన్నారు. అయితే, ఇప్పుడు అమిత్ షా తన రాజకీయ నిష్క్రమణ గురించి ఎందుకు ప్రస్తావించారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎందుకంటే ఆయన మరో 15 ఏళ్లకు గాని 75 ఏళ్ళ పరిధికి చేరుకోరు. రాజకీయాల నుండి నిష్క్రమిస్తే తాను వేదాలు, ఉపనిషత్తులు చదువుకుంటూ ప్రకృతి వ్యవసాయం చేసుకుంటూ గడుపుతానని చెప్పడం ద్వారా చివరికంటా పదవులను పట్టుకొనే వేలాడననే సంకేతం ఇచ్చే ప్రయత్నం చేశారు. అయితే ఆయన వ్యవసాయం చేస్తారని ఎవ్వరూ విశ్వసించే పరిస్థితి లేదు. కేవలం ఓ రాజకీయ ఎత్తుగడగా ఈ ప్రకటన చేశారని స్పష్టం అవుతుంది. నేటి జాతీయ నాయకులలో వ్యక్తిగత విషయాలపై బహిరంగంగా ఎప్పుడూ మాట్లాడని నాయకుడు అమిత్ షా. కేవలం ఈ మధ్య ఒకసారి తన ఇద్దరు మనవరాళ్లతో కలిసి ఉన్న ఫోటోను పంచుకున్నారు. కుటుంబ విషయాలను మీడియావారు ప్రస్తావించినా నిర్మొహమాటంగా సమాధానం ఇచ్చేందుకు నిరాకరిస్తారు. అటువంటిది ఈ విషయం గురించి ప్రసావించడం సహజంగానే రాజకీయంగా ఆసక్తి కలిగిస్తుంది. ఆయన ఈ ప్రకటన మహిళా బృందాలతో మాట్లాడుతున్నప్పుడు చేశారు. సహకార మంత్రిగా వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించేందుకు తీవ్రంగా కృషిచేస్తున్నట్లు చెబుతూ వారికి నేరుగా వారి బ్యాంకు అకౌంటులలో చెల్లింపులు జరిగేటట్లు చూడటమే తన అభిలాష అని చెప్పారు. అయితే, ఈ లక్ష్యం నెరవేరేందుకు ఓ పదేళ్లు పట్టవచ్చని చెప్పడం ద్వారా మరో పదేళ్లు అధికారంలో కొనసాగుతానని సంకేతం ఇదే సమయంలో ఇచ్చారు. బిజెపి అధ్యక్ష ఎన్నిక విషయంలో ప్రతిష్టంభన నెలకొనడంతో ఆయన కొంత అసహనంగా ఉన్నారనే ప్రచారం జరుగుతుంది. గత 11 ఏళ్లుగా పార్టీ వ్యవహారాలు అన్ని ఆయన కనుసన్నలలో జరుగుతున్నాయి. తన తర్వాత ఐదున్నరేళ్లుగా జెపి నడ్డా అధ్యకునిగా ఉంటున్నప్పటికీ మొత్తం అధికారం అమిత్ షా చేతుల్లోనే కొనసాగుతున్నది. పార్టీకి సంబంధించిన అన్ని వ్యవహారాలు ఆయన అభీష్టం మేరకే జరుగుతున్నాయి. అందుకనే నడ్డా వారసునిగా సహజంగా తాను ఎంపిక చేసేవారే ఉండాలని కోరుకుంటారు. కానీ, గత ఏడాది లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఒక ఇంటర్వ్యూలో బిజెపి ఎంతో ఎదిగిందని, ఇంకా తమకు ఆర్‌ఎస్‌ఎస్ మద్దతు అవసరం లేదని, సొంతంగా తమ వ్యవహారాలు చక్కబెట్టుకోగలమని చెప్పడం ద్వారా నడ్డా పార్టీకి ఎంతో నష్టం కలిగించారు. ఆయన మాటల ప్రభావమో, మరేమిటో గాని 400 సీట్లు గెలుస్తామని ప్రచారం చేసుకుంటే సొంతంగా మెజారిటీ కూడా లేకుండా 240 సీట్లకు పరిమితం కావాల్సి వచ్చింది. ఆ తర్వాత జరిగిన మహారాష్ట్ర, హర్యానా అసెంబ్లీ ఎన్నికలలో కేవలం ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు ప్రతిష్ఠాకరంగా పనిచేయడంతోనే ఓటమి నుండి బిజెపి విజయంవైపు ప్రయాణం చేయగలిగింది. పైగా, ప్రధాని మోడీ ప్రచారంతో మాత్రమే ఓట్లు పొందే పరిస్థితులు కూడా కనిపించడం లేదు. అందుకనే ఆర్‌ఎస్‌ఎస్ సూచనలను కాదని పార్టీ అధ్యక్షుడిని ఎన్నుకుంటే రాబోయే రోజులలో భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందనే భయం పార్టీ వర్గాలలో ఉంది. ఆర్‌ఎస్‌ఎస్ సైతం పార్టీ అధ్యక్ష పదవికి ఓ నిర్దిష్టమైన పేరు సూచింపకుండా, ఓ బృందంగా పనిచేస్తూ, పార్టీని సంస్థాగతంగా పటిష్టపరిచే వారిని ఎనుకోవాలని మాత్రమే చెబుతున్నట్లు తెలుస్తున్నది. ఈ విషయంలో ఆర్‌ఎస్‌ఎస్ బిజెపి మధ్య ఏకాభిప్రాయం ఏర్పడటంలేదని చెబుతున్నారు. ఓ విధంగా మొత్తం పార్టీ వ్యవస్థను ఈ మధ్య కాలంలో తలాకుతలం కావించారు. విధానపరమైన విషయాలపై పార్టీలో చర్చలు జరగడంలేదు. ఎక్కువగా సోషల్ మీడియాపై, ప్రచార వ్యూహాలపై దృష్టి సారిస్తున్నారు. జెపి నడ్డా పదవీకాలం జనవరి, 2023లోనే అయిపోయింది. అప్పటినుండి ఏదో ఒక సాకుతో ఆయన పదవీకాలాన్ని పొడిగిస్తూ మరో అధ్యక్షుడిని ఎన్నుకోలేకపోతున్నారు. బిజెపి అధ్యక్షుడి పదవీకాలం మూడేళ్లు మాత్రమే. కానీ 2014 నుండి అమిత్ షా, ఆ తర్వాత జెపి నడ్డా మాత్రమే అధ్యక్షులుగా ఉన్నారు. పార్టీ నిబంధనల మేరకు ఈ పాటికి నాలుగో అధ్యక్షుడు ఉండాల్సి ఉంది. గతంలో బిజెపి నాయకత్వంలో ఎన్ని సమస్యలు ఉన్నప్పటికీ సంస్థాగత వ్యవహారాలు క్రమబద్ధంగా జరుగుతూ ఉండెడివి. ప్రతి ఏడాది రెండు సార్లు జాతీయ మండలి సమావేశాలు, మరో రెండు సార్లు జాతీయ కార్యవర్గ సమావేశాలు జరుపుతూ ఉండేవారు. కానీ ఇప్పుడు చాలా అరుదుగా సమావేశాలు జరుపుతున్నారు. చివరకు 2024 పార్లమెంట్ ఎన్నికల అనంతరం ఇప్పటి వరకు బిజెపి ఎంపిల సమావేశాలే జరపడం లేదు.

ప్రజాస్వామ్య సంప్రదాయం ప్రకారం కూటమి ప్రభుత్వం ఉంటే, కూటమిలో పెద్ద పార్టీ ఎంపిలు ముందుగా తమ నాయకుడిని ఎన్నుకొని, ఆ నాయకుడికి ఇతర మిత్రపక్షాల మద్దతు తీసుకొనేవారు. కానీ, ఆశ్చర్యకరంగా 2024 ఎన్నికల అనంతరం ఎన్‌డిఎ ఎంపిల సమావేశం జరిపే, అందులో నరేంద్ర మోడీని నాయకునిగా ఎన్నుకున్నారు. అంతకు ముందు పార్లమెంట్ సమావేశాల సమయంలో ప్రతి వారం బిజెపి ఎంపిలు సమావేశమై సమావేశాల తీరుతెన్నులు, వ్యూహాలపై చర్చించేవారు. కానీ ఇప్పుడు ఎన్‌డిఎ ఎంపిల సమావేశాలు జరుగుతున్నాయి గాని, విడిగా బిజెపి ఎంపిల సమావేశాలు జరపడం లేదు. పార్టీ ఎంపీల సమావేశాలు జరిగితే విధానపరమైన అంశాలపై నేతలను ప్రశ్నించేందుకు కనీసం 50 మంది ఎంపీలు సిద్ధంగా ఉన్నారని, అందుకనే దాటవేస్తున్నారనే ప్రచారం కూడా జరుగుతోంది. ఏదిఏమైనా ప్రధాని మోడీ 75 ఏళ్ళు రాగానే రాజీనామా చేయాల్సిన అవసరం లేదని ఇప్పటికే అమిత్ షా, దేవేంద్ర ఫడ్నవీస్ వంటి నేతలు స్పష్టం చేశారు. 2024 ఎన్నికలలో ఆయనను ఐదేళ్లపాటు ఎన్నుకున్నారని, అందుకనే 2029 వరకు ఆయనే కొనసాగుతారని నిషికాంత్ దూబే వంటి వారు స్పష్టం చేస్తున్నారు. అయితే ఆర్‌ఎస్‌ఎస్‌లో కొంతకాలంగా ఈ నిబంధనను పాటిస్తూవస్తున్నారు. ఇప్పుడు మోడీ కూడా పాటించాలని కోరుకోవడం సహజమే కాగలదు. ఆ మేరకు స్పష్టమైన సంకేతాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. అందుకనే ఈ అంశం ఇప్పుడు రాజకీయంగా ప్రాధాన్యత సంతరింప చేసుకుంటుంది. ఒక వంక ప్రధాని మారి, పార్టీకి కొత్త అధ్యక్షుడు కూడా వస్తే మొత్తం పార్టీ, ప్రభుత్వ వ్యవహారాలు పూర్తిగా మారిపోయే అవకాశం ఉంది. అందుకనే సహజంగానే ప్రస్తుతం కీలకంగా వ్యవహరిస్తున్నవారు అటువంటి మార్పును స్వాగతిపలేరు.

# ఆఫ్రికాలో ఉద్యమించిన నల్లసూర్యుడు

దక్షిణ ఆఫ్రికా జాతి వివక్ష వ్యతిరేక పోరాటయోధుడు, న్యాయవాది, ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ (ఏఎన్‌సి) నాయకుడు, దాణశీలి, ప్రజాసేవకుడు, ప్రజాస్వామ్యయుతంగా ఏర్పడిన దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వంలో తొలి నల్లజాతి దేశాధ్యక్షుడు (1994-99), 27 ఏండ్ల పాటు జైలు జీవితం అనుభవించిన అవిశ్రాంత నల్లజాతి ప్రతినిధి అయిన నెల్సన్ మండేలా పుట్టిన రోజు (18 జూలై 1918) సందర్భంగా ఐరాస చొరవతో ప్రతి ఏట 18 జూలై రోజున "అంతర్జాతీయ నెల్సన్ మండేలా దినం" లేదా "ఇంటర్నేషనల్ డే ఆఫ్ నెల్సన్ మండేలా"ను పాటించడం 18 జూలై 2010 నుంచి ప్రారంభం అయ్యింది. దక్షిణ ఆఫ్రికాలోని "మ్వోజో" గ్రామంలోని "తెంబూ రాయల్" కుటుంబంలో జన్మించిన మండేలా వంశంలో తొలి విద్యావేత్తగా పోర్ట్‌హేర్, విట్‌వాటర్స్రాండ్ యూనివర్సిటీల్లో బిఏ, న్యాయ పట్టాలు పొంది ఉన్నత విద్యావేత్తగా పేరు తెచ్చుకొని, లాయర్‌లా పని చేశారు. పాఠశాల ఉపాధ్యాయుడు తన పేరు ముందు నెల్సన్‌ను చేర్చడంతో నెల్సన్ మండేలా అనే పేరు ఖ్యాతిలోకి వచ్చింది. 1943లో వర్ణవివక్ష వ్యతిరేక పోరాటాలు ప్రారంభించిన మండేలా ఏఎన్‌సి పార్టీలో చేరి శ్వేతజాతి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాటాలు ప్రారంభించారు. వర్ణ వివక్ష పోరాటంలో చురుకుగా పాల్గొనడంతో అరెస్టు కూడా అయ్యారు. ఇదే క్రమంలో మర్క్సిజం వైపు ఆకర్షితులై దక్షిణ ఆఫ్రికా కమ్యూనిస్టు పార్టీలో చేరి రహస్యంగా ఉద్యమాలు చేశారు. శాంతియుతంగా పోరాటం చేస్తూ "ఉమ్కోంటో వీ స్విజ్వే" అనే తీవ్రవాద సంస్థను స్థాపించారు. నాటి శ్వేత జాతి ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తూ, 12 జూన్ 1963 రోజున యావజ్జీవ కారాగార శిక్షను విధించడంతో 27 ఏండ్ల పాటు సుదీర్ఘ జైలు జీవితం అనుభవిస్తూ అంతర్జాతీయ మానవాళి దృష్టిని ఆకర్షించారు. జాతీయ, అంతర్జాతీయ ఒత్తిడులకు లొంగిన నాటి ప్రభుత్వం 11 ఫిబ్రవరి 1990న విడుదల చేసింది. జైలులో 466 గదిలో బంధించబడి 63 (1963)లో విడుదల కావడంతో 46663ని మండేలా సంఖ్యగా పిలవబడం జరుగుతోంది. విడుదల అనంతరం నాటి శ్వేతజాతి ప్రభుత్వంతో జరిపిన చర్చల ఫలితంగా 1994లో నిర్వహించిన ఎన్నికల్లో ఏఎన్‌సి పార్టీ నేతృత్వంలో ఏర్పడిన సంకీర్ణ ప్రభుత్వంలో నల్లజాతికి చెందిన తొలి అధ్యక్షుడిగా సేవలు అందించారు. వర్ణ వివక్షను రూపుమాపే కొత్త రాజ్యాంగాన్ని రూపొందించారు. భూసంస్కరణలు, పేదరిక నిర్మూలన, స్వపరిపాలనలకు పట్టం కట్టిన మండేలా నల్లజాతి ఉద్ధారకుడిగా చరిత్రలో నిలిచిపోయారు. 1998-99 మధ్య అలీనోద్యమం సెక్రెటరీ జనరల్‌గా విశిష్ట సేవలు అందించారు. రెండవ దఫా అధ్యక్షుడిగా సేవలు అందించడాన్ని ఇష్టపడకుండా తన పేరున ఒక ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసి పేదరిక నిర్మూలన, హెచ్‌ఐవి-ఏయిడ్స్ వ్యతిరేక పోరాటాలు చేశారు. "అంతర్జాతీయ నెల్సన్ మండేలా దినోత్సవం" సందర్భంగా పేదరిక నిర్మూలన కేంద్రంగా అన్నదాన కార్యక్రమాలు, వృద్ధుల పట్ల ఆదరణ, యువతకు ప్రేరణాత్మక కార్యక్రమాలు, స్వచ్ఛంద సేవలు, పరిసరాల పరిశుభ్రత లాంటి కార్యక్రమాలు నిర్వహించవచ్చు. వర్ణ సమానత్వం, స్వేచ్ఛాయుత పౌర సమాజం, సమానావకాశాల కల్పన, సుహృద్భావ వాతావరణం, ప్రజాస్వామ్య పరిరక్షణ, అందరికీ అందుబాటులో విద్య లాంటి కనీస అంశాలకు అంకితభావంతో సేవలు అందించిన నల్లజాతి వెలుగుల సూరీడు మండేలా నేటి యువతకు నిత్య ప్రేరణగా నిలుస్తూ, భవిష్యత్తుకు దారులు చూపే దారి దీపం అవుతున్నారు. "ఏ లాంగ్ వాక్ టు ఫ్రీడం" అనబడే పేరుతో ఆత్మకథను రాసిన మండేలాను "దక్షిణ ఆఫ్రికా గాంధీ"గా పిలవడం సముచితంగా వుంది. మండేలా 67 ఏండ్ల జీవితాన్ని ప్రేరణగా తీసుకొని 67 నిమిషాలు ప్రజాహిత సేవలో అందరం గడిపి ఆయనకు అసలైన నివాళి అర్పించాలి. సామాజిక న్యాయమే ఊపిరిగా జీవించిన ప్రజాస్వామ్య జ్యోతి మండేలాను భారత రత్న, నోబెల్ శాంతి బహుమతి, దక్షిణాఫ్రికా జాతి పిత, జవహర్‌లాల్ నెహ్రూ అంతర్జాతీయ సయోధ్య పురస్కారం లాంటి 250కి పైగా పురస్కారాలు ఆయన్ని వరించి మురిసి పోయాయి. ప్రతిష్టాత్మక 'మడిబా' అనే బిరుదును పొందిన మండేలా 05 డిసెంబర్ 2013న తుది శ్వాస విడిచారు.

# వినడమే జీవన సాఫల్యం

ప్రపంచ శ్రవణ దినోత్సవం అనే విశిష్ట దినోత్సవం ప్రతి సంవత్సరం జూలై 18వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారు. మన చుట్టూ ఉన్న శబ్దాల ప్రపంచాన్ని, శ్రవణ అనుభూతిని, మరియు శబ్దాల ద్వారా మన సంస్కృతుల, పరిసరాల పట్ల మన బంధాన్ని గుర్తు చేసుకోవడానికి ఈ దినోత్సవం ఒక విలక్షణమైన వేదిక. శబ్దానికి సంబంధించిన చైతన్యాన్ని పెంపొందించడం, శ్రవణ సామర్థ్యానికి ప్రాధాన్యత నివ్వడం, శబ్ద కాలుష్యాన్ని అరికట్టే శబ్దాలను స్వాగతించడం, వాటిని శ్రద్ధగా విన గలాగడం, వాటి వెనుకనున్న ప్రకృతి, భావం, జీవితాన్ని అర్థం చేసుకోవాలి అనే సంకల్పంతో జరుపుకునే ఈ దినోత్సవం వినికిడి అనే ప్రక్రియను వ్యక్తిత్వ వికాసానికి, పర్యావరణ పరిరక్షణకు, మానవ సంబంధాల మెరుగుదలకూ మార్గంగా చూపుతుంది. ఈ దినోత్సవాన్ని కెనడాకు చెందిన ప్రసిద్ధ స్వరకర్త, శబ్ద పర్యావరణ శాస్త్రవేత్త, రచయిత అయిన ఆర్. ముర్రే షేఫర్ జన్మదినాన్ని పురస్కరించుకొని జరుపుతారు. శబ్ద భౌగోళిక శాస్త్రానికి పితామహుడిగా గుర్తింపు పొందిన షేఫర్ స్థాపించిన వరల్డ్ సౌండ్‌స్కేప్ ప్రాజెక్ట్ ద్వారా శబ్దాన్ని శాస్త్రీయంగా అధ్యయనం చేయాలనే ఆలోచనకు బలమైన పునాదులు ఏర్పడ్డాయి. ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశం వినే సామర్థ్యానికి ప్రాధాన్యత నివ్వడం, శ్రవణ నైపుణ్యాలను ప్రజల్లో అభివృద్ధి చేయడం, శబ్ద పర్యావరణంపై అవగాహన పెంపొందించడం. వినడం అనేది కేవలం చెవుల ద్వారా శబ్దాలను గ్రహించడమే కాదు, అది మనసుతో కూడిన అవగాహన ప్రక్రియ. శ్రద్ధగా వినడం ద్వారా ఇతరుల భావోద్వేగాలను అర్థం చేసుకోవచ్చు, గౌరవించవచ్చు. సంభాషణల్లో స్పష్టత, సంబంధాల్లో గాఢత, సమస్యల పరిష్కారంలో లోతైన అర్థం వినికిడి ద్వారానే సాధ్యమవుతుంది. వినడం ఒక జీవిత నైపుణ్యం, అది అభ్యాసంతో బలపడే సామర్థ్యం. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా దాదాపు పదిహేను కోట్ల మందికి పైగా వ్యక్తులు శ్రవణ సమస్యలతో బాధపడుతున్నారు. ఈ సమస్యలు శబ్ద కాలుష్యం వల్ల మరింత తీవ్రంగా మారుతున్నాయి. పరిశ్రమల శబ్దం, వాహనాల మోత, నగరాల్లో పెరిగిన శబ్ద స్థాయిలు, నిరంతరంగా వినిపించే హెూర్న్‌లు వంటివి మానవ శ్రవణ సామర్థ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. శబ్ద కాలుష్యం వల్ల నిద్రలేమి, మానసిక ఆందోళన, రక్తపోటు, హృదయ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశాలు పెరుగుతున్నాయని అధ్యయనాలు స్పష్టంగా సూచిస్తున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన విధంగా రాత్రిపూట శబ్ద స్థాయి 40 డెసిబెల్స్ లోపు ఉండాలి. కానీ భారతదేశం లోని మెట్రో నగరాల్లో ఇది 65 నుండి 85 డెసిబెల్స్ వరకు నమోదవుతోంది. ఈ విషయం శ్రవణ పరిరక్షణకు ఎంత అప్రమత్తత అవసరమో తెలియజేస్తుంది. ఈ నేపథ్యంలో ప్రపంచ శ్రవణ దినోత్సవం యొక్క ప్రాముఖ్యత మరింత పెరిగింది. ఈ దినోత్సవం సందర్భంగా అనేక దేశాలలో శ్రవణ కళలను ప్రోత్సహించే కార్యక్రమాలు నిర్వహించ బడుతున్నాయి. సౌండ్‌వాక్‌లు ద్వారా ప్రజలను తమ పరిసరాల శబ్దాల పట్ల శ్రద్ధగల వారుగా తయారు చేస్తారు. శ్రవణ కళా ప్రదర్శనలు, శాస్త్రీయ సెమినార్లు, వర్క్ షాపులు, సంగీత కచేరీలు వంటి కార్యాచరణలు వినే సంస్కృతిని అభివృద్ధి చేయడంలో తోడ్పడతాయి. ప్రతి సంవత్సరం ఈ దినోత్సవానికి ఒక ప్రత్యేకమైన థీమ్‌ను నిర్ణయిస్తారు. 2023లో "భవిష్య శ్రవణం" అనే అంశంతో, 2024లో "దూరపు వినికిడి" అనే అంశంతో నిర్వహించారు. ఈ థీముల ప్రకారం కళాకారులు, శాస్త్రవేత్తలు, విద్యార్థులు కొత్త ఆవిష్కరణలతో ముందుకొస్తారు. శ్రవణాన్ని ఒక కళగా, విజ్ఞానంగా, జీవన విలువగా చూడటానికి ఇది ఒక గొప్ప వేదికగా నిలుస్తోంది. భారతదేశంలో కూడా శబ్ద కాలుష్య నియంత్రణకు చర్యలు చేపడుతున్నా, అవి పరిమిత స్థాయిలోనే ఉన్నాయి. కొన్ని నగరాల్లో నాయిస్ మ్యాపింగ్ ద్వారా శబ్ద స్థాయిని కొలుస్తున్నారు. మౌన ప్రదర్శనలు, శబ్ద వినికిడి ప్రయోగాలు, కళా కార్యక్రమాలు పలు విద్యా, పర్యావరణ సంస్థలు నిర్వహిస్తున్నాయి. అయినా, వినే సామర్థ్యాన్ని విలువైన శక్తిగా గుర్తించి శ్రద్ధా శ్రవణాన్ని జీవితంలో భాగం చేసుకోవాలనే చైతన్యం ఇంకా విస్తృత స్థాయిలో ఏర్పడాల్సి ఉంది. శ్రవణం ప్రకృతితో మన బంధాన్ని మరింత బలపరుస్తుంది. కోయిల కూత, వర్షపు చినుకుల రమణీయత, అడవి జంతువుల అరుపులు, సముద్ర తరంగాల గర్జనలు - ఇవన్నీ మన శ్రవణ అనుభవాన్ని భౌతికానికి అందని పరవశ స్థాయికి తీసుకెళ్తాయి. ప్రకృతి ధ్వనులను మనసు పోగా వినగల సామర్థ్యం మనల్ని మానవతా వాదులుగా మలచ గలదు. శ్రవణం ఒక ధ్యాన ప్రక్రియ. అది మౌనాన్ని అర్థం చేసుకునే మార్గం. ఈ శ్రవణం ద్వారా మనం ప్రపంచాన్ని మరింత లోతుగా, ప్రశాంతంగా, స్పృహతో చూడ గలుగుతాం. ప్రపంచ శ్రవణ దినోత్సవం వినే సామర్థ్యానికి అంకితమైన ఒక సాంస్కృతిక ఉద్యమంగా నిలుస్తోంది. ఇది కేవలం ఒక రోజు జరుపుకునే కార్యక్రమం మాత్రమే కాదు, శ్రవణాన్ని ఒక జీవన విలువగా అభివృద్ధి చేసుకునే అవకాశం. ఈ దినాన్ని పురస్కరించుకొని మనమందరం ఒక్కసారి చుట్టూ ఉన్న ప్రకృతిని గమనించుదాం, మౌనాన్ని అలవర్చుకుందాం, శ్రద్ధగా వినే మనస్తత్వాన్ని మన జీవితాలలో నాటుదాం. వినడం ద్వారా అర్థం, అనుభూతి, అవగాహన పెరుగుతుంది. శ్రవణం ద్వారా మనిషి మౌనాన్ని అర్థం చేసుకుంటాడు. ఆ మౌనం లోనే ఉన్నది ప్రకృతి, శాంతి, జ్ఞానం. అందుకే వినే సామర్థ్యం మనకు అనుగ్రహం మాత్రమే కాదు, బాధ్యత కూడా. శ్రవణం మనిషి సంస్కృతికి మూలపునాది. దానిని గౌరవించాల్సిన సమయం ఇది.

# సామాజిక మార్పుకు సాధనం సాహిత్యం

రెంటాల గోపాలకృష్ణ, (5 సెప్టెంబర్ 1920 -18 జూలై 1995) తెలుగు సాహిత్య భూమికపై తనదైన ముద్ర వేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి. రచయిత, పాత్రికేయుడు, సంపాదకుడు, విమర్శకుడు, అనువాదకుడు, నాటకకర్తగా ఆయన సాహిత్య సేవ విస్తృత పరిధిని కలిగి ఉంది. భావ ప్రకటనను సామాజిక బాధ్యతగా స్వీకరించి, సాహిత్యాన్ని సామాజిక మార్పుకు సాధనంగా మలచిన రచయితగా ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోయింది. గుంటూరు జిల్లా రెంటాల గ్రామంలో 1920లో జన్మించిన గోపాలకృష్ణ, బాల్యంలోనే పఠనంపై ఆసక్తి కలిగి చరిత్ర, ఆర్థికశాస్త్రాలలో విద్యాభ్యాసం చేశారు. విద్యాభ్యాసం తరువాత పాత్రికేయ వృత్తిలోకి అడుగుపెట్టి, 'ఆంధ్రప్రభ' పత్రికలో ఉపసంపాదకుడిగా తన జర్నలిజం జీవితాన్ని ప్రారంభించారు. ఆపై 'ఈనాడు' పత్రికలో కీలక పదవులు నిర్వహించారు. వార్తలను సామాజిక రాజకీయ విశ్లేషణతో సమన్వయం చేస్తూ, నూతన దృక్పథాన్ని పాఠకుల ముందు ఉంచారు. ఆయన రాసిన సంపాదకీయాలు పాఠకుల ఆలోచనా సరళిని ప్రభావితం చేశాయి. పత్రికా రచనను ప్రాణంలా భావించిన గోపాలకృష్ణ, మాతృభూమి, అభ్యుదయ, విజయప్రభ, ఆనందవాణి, ఆంధ్రజ్యోతి వారపత్రిక, స్వాతి మాసపత్రిక, బాలజ్యోతి పిల్లల పత్రిక వంటి అనేక ప్రముఖ ముద్రిత మాధ్యమాల్లో రచనలు కొనసాగించారు. వార్తల వెనుకనున్న సంక్లిష్టతను విశ్లేషించి ప్రజలకు చేరువ చేసే శైలితో ఆయన పాత్రికేయత విలక్షణంగా నిలిచింది. ఆయన కలం మానవీయ విలువలకు ప్రతిబింబంగా మారింది. సాహిత్య రంగంలో కూడా గోపాలకృష్ణ అభినవ దిశల్లో ప్రయాణించారు. ఇది నా కథ కాదు, కాలం కాకిలా ఎగిరింది, మనిషి స్వప్నం వంటి నవలల్లో వ్యక్తిగత స్వేచ్ఛ, సామాజిక నిరంకుశత, కుల వ్యవస్థలపై పోరాటం వంటి అంశాలను శక్తివంతంగా చిత్రించారు. ఆయన కథలు చిన్నవైనా భావ వ్యాప్తి లోతుగా, మానవ స్వభావం లోని అంతర్లీన సంఘర్షణలను ప్రతిఫలించే విధంగా ఉండేవి. ఆయన రచనల్లో సామాజిక స్పృహ స్పష్టంగా ప్రతిఫలించేది. అనువాద రంగంలో గోపాలకృష్ణ చేసిన కృషి విశేషంగా నిలిచింది. ముఖ్యంగా మార్క్సిస్ట్ సిద్ధాంతాలకు సంబంధించిన పలు ఆంగ్ల గ్రంథాలను తెలుగులోకి అనువదించి, అభ్యుదయ భావజాలాన్ని తెలుగు పాఠకులకు పరిచయం చేశారు. అనువాదాన్ని ఆయన భాషాంతరం కాదని భావాంతరంగా చూసారు. భావ గంభీరతను, భాషా సామర్థ్యాన్ని సమన్వయించుతూ చేసిన ఆయన అనువాదాలు తెలుగులో విశిష్టమైన స్థానం సంపాదించాయి. విమర్శా రచనలలో గోపాలకృష్ణ నిర్మాణాత్మక దృష్టితో, నిశితంగా, వాస్తవతను విశ్లేషించగల శైలితో నిలిచారు. వ్యక్తిగత అభిప్రాయాల కన్నా సామాజిక అవసరాలను ప్రతిబింబించగల రచనలవైపు దృష్టిపెట్టి, సమకాలీన సాహిత్యంపై గంభీరంగా స్పందించారు. ఆయన విమర్శలు సాహిత్యాన్ని తన సామాజిక బాధ్యత గుర్తు చేసుకునేలా చేసేవి. సంపాదకునిగా గోపాలకృష్ణ పాత్ర అసాధారణంగా నిలిచింది. అభ్యుదయ రచయితలకు ప్రోత్సాహం ఇచ్చి, వారి రచనలకు పత్రికల్లో చోటు కల్పించారు. నూతన రచయితలను తీర్చిదిద్దడంలో ఆయన నైపుణ్యం ప్రత్యేకమైనది. సంపాదకత్వాన్ని కేవలం పేజీల ఆవరణగా కాక, ప్రజా చైతన్య వేదికగా మలచిన వ్యక్తిగా ఆయన సాహిత్య చరిత్రలో గుర్తింపు పొందారు. సమకాలీన సమస్యలపై మౌలిక విమర్శను మేల్కొల్పే వ్యాసాల ద్వారా పాఠకులలో కొత్త దృక్పథాన్ని పెంపొందించారు. రచయితగా గోపాలకృష్ణను ప్రత్యేకంగా నిలిపే అంశాల్లో ముఖ్యమైనవి - పదజాలంలో స్పష్టత, భావ ప్రకటనలో లోతు, విమర్శలో నిజాయితీ, సంపాదకత్వంలో తాత్త్విక నిబద్ధత. రచనను వృత్తిగా కాక, బాధ్యతగా పరిగణించి, జీవితాన్ని సాహిత్యానికి అంకితం చేసిన అరుదైన ఉదాహరణగా ఆయన నిలిచారు.

## ప్రతి గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అత్యాధునిక పరికరాలతో సేవలు

పెద్దపల్లి జిల్లా జూలై 17(వుదయం ప్రతినిధి): పెద్దపల్లి పట్టణంలోని లయన్స్ విజన్ సెంటర్ / సవేరా ఆప్టికల్స్‌లో లయన్స్ క్లబ్ విజన్ కేర్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడుతోంది. ప్రతి గురువారం నిర్వహిస్తున్న ఈ శిబిరం క్లబ్ కార్యదర్శి, అఫ్తాల్మిక్ ఆఫీసర్ అబ్దుల్ వాసే సహకారంతో అత్యాధునిక పరికరాల ద్వారా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కంటి సమస్యలు ఉన్నవారు ముందుగా నమోదు చేసుకుని ప్రయోజనం పొందవచ్చని పేర్కొన్నారు. అవసరమైనవారికి ఉచిత కంటి శస్త్రచికిత్సలు కూడా అందిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా కంటి ఆరోగ్యం పట్ల ప్రజల్లో అవగాహన పెరిగే అవకాశం ఉందని లయన్స్



క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మరియు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320 G ఐ క్యాంప్స్ కమిటీ ఛైర్మన్ పూదరి దత్తాగౌడ్ వెల్లడించారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సమర్ధంగా వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## నిరుద్యోగ యువతకు వోల్వో డంప్ ట్రక్ శిక్షణ

బెల్లంపల్లి, జులై17 (వుదయం ప్రతినిధి) హెవీ గూడ్స్ వెహికల్ (హెచ్ జి వి) డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉన్ననిరుద్యోగ యువకులకు ఉచితంగా వోల్వో డంప్ ట్రక్ శిక్షణ ఇవ్వనున్నట్లు జి ఎం ఎం విజయభాస్కర్ రెడ్డి గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. హెవీ గూడ్స్ వెహికల్ (హెచ్ జి వి) డ్రైవింగ్ లైసెన్స్, డ్రైవింగ్ లో మూడేళ్ళ అనుభవం , పదవ తరగతి విద్యార్హత కలిగిన యువకులు అర్హులని తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా 60 మందికి శిక్షణ ఇవ్వనుండగా బెల్లంపల్లి ఏరియా నుండి 10 మందికి అవకాశం ఇవ్వనున్నారు. ఈ నెల 21 వ తేదీ నుండి ఆగష్టు 9 వ తేదీ వరకు ఏరియా ఎంవిటిసి లో ప్రాథమిక శిక్షణ , ఆగష్టు 11 వ తేదీ నుండి 23 వ తేదీ వరకు అర్జీ 1 ఏరియా లో ప్రాక్టికల్ శిక్షణ ఉంటుందన్నారు. ఆసక్తి గల యువకులు ఈ నెల 21 వ తేదీ లోపు గోలేటి లోని ఎంవిటిసి (గనుల వృత్తి శిక్షణ కేంద్రం) లో సంప్రదించాలని కోరారు.

## అకాడమిక్ శిక్షకులను నియమించండి

### పిఆర్టియు జిల్లా అధ్యక్షులు వై జనార్దన్ రెడ్డి



నారాయణపేట టౌన్ జూలై 17(వుదయం ప్రతినిధి) నారాయణ పేట జిల్లా లో పాఠశాలలలో జరుగుతున్న కార్యక్రమాలు పర్యవేక్షణ చేయడం కోసం వచ్చిన, జిల్లా తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ యోగితా రాణి, డైరెక్టర్ నవీన్ నీకోలాస్ లను పి ఆర్ టి యు నాయకులు కోరారు. గురువారం కొత్తపల్లి మండలం లోని నిడ్జింత ఉన్నత పాఠశాలలో పి ఆర్ టి యు నారాయణ పేట జిల్లా శాఖ వారిని మర్యా ద పూర్వకంగా కలిసి జిల్లా లోని విద్యా పరంగా ఉన్న కొన్ని సమస్యలు పరిష్కారం చేయాలనీ కోరుతూ వినతి పత్రంఅందించారు. ప్రత్యేకంగా అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ ల ను, నూతన ఎమ్మార్సిలకు మిస్ లను, డాటా ఎంట్రీ ఆపరేటర్ ల ను, సియార్పి లను నియమించాలని కోరారు. ఎం డి ఎం బిల్లులు సకాలంలో చెల్లించగలరు అని కోరారు. ఉపాధ్యాయ పదోన్నతి లు, బదిలీలు చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వై. జనార్ధన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి వెంకట్ రెడ్డి,గౌరవ అధ్యక్షుడు తిరుపతి,నర్సింహా రెడ్డి,శ్రీనివాస్,భీమేష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గాయకుడు రాజేందర్ రెడ్డి సేవలు మరువలేనివి



నారాయణపేట టౌన్ జూలై 17(వుదయం ప్రతినిధి) ఎస్పి బాలు అభిమాన సంఘం వ్యవస్థపకుడు గాయకుడు రాజేందర్ రెడ్డి కళా రంగానికి అందించిన సేవలు మరువలేనివని ఎస్పీ బాలు ఫ్యాన్స్ రాష్ట్ర అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి అన్నారు. రాజేందర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన నివాసంలో గురువారం పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన తోటి కళాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో బాలు అభిమాన సంఘాన్ని స్థాపించి ప్రతి యేటా జిల్లా, రాష్ట్ర స్థాయి లో నృత్య సంగీత పోటీలను నిర్వహించి ఎందరో కళా కారులను ప్రోత్సహించిన గాయకుడు రాజేందర్ రెడ్డి అన్నారు.అని ఎస్పి బాలు ఫ్యాన్స్ రాష్ట్ర అధ్యక్షులు మహిపాల్ రెడ్డి అన్నారు. కళాకారులకు అయన అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్ర మంలో రాజేందర్ రెడ్డి సతీమణి రాధ, కళాకారులు ప్రభాకర్ రెడ్డి, అనంత్ రెడ్డి,సంగ నర్సింహులు, వసంత్,పాండు, సునీల్, లింగి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బానోజిపేట గ్రామంలో ఉచిత వైద్య శిబిరం.



నర్సంపేట జూలై 17(వుదయం ప్రతినిధి): బానోజీపేట గ్రామం లో సంపన్ ముడుంబై ఇందిరా రాఘవాచార్యుల జ్ఞాపకార్థం ముడుంబై రామానుజాచారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నర్సంపేట ప్రైవేట్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జనరల్ ఫిజీషియన్ , న్యూరో డాక్టర్ అందరినీ చెకప్ చేసి తగు రీతిలో ఉచితముగా మందులు ఇవ్వడం జరిగిందని సుమారుగా 150 మందికి పైగా వైద్య సేవలను అందుకున్నట్టు తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రజలకు తెలియజేస్తూ ఆరోగ్యంపై శ్రద్ధ చూపించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీవిద్య, శ్రీకర్, హర్షవర్ధన్, బానోజీపేట గ్రామస్తుల పాల్గొన్నారు.

## మహిళా శక్తి సంబరాలలో పాల్గొన్న మంత్రి సీతక్క

ములుగు, జూలై 17(వుదయం ప్రతినిధి): ములుగు జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో గురువారం ఇందిరా మహిళా శక్తి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఇందిరా మహిళా శక్తి సంబరాలకు మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు బ్యాంకు లింకేజీ చెక్స్ ని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, సెర్ఫ్ సీఈవో దివ్య, ములుగు కలెక్టర్ దివాకరతో కలిసి మంత్రి సీతక్క అందించారు.

## సదాశివపేటలో ఘనంగా బోనాల జాతర

సంగారెడ్డి, జూలై 17(వుదయం ప్రతినిధి): ఆషాఢమాస బోనాల ఉత్సవాల సందర్భంగా సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండల కేంద్రంలో ఎంతో మహిమాన్వితమైన గ్రామ దేవత శ్రీ దుర్గా భవానీ బోనాల జాతర గురువారం ఘనంగా నిర్వహించారు. మహిళలు తలపై బోనాలు ఉంచి శోభాయాత్ర నిర్వహించి అమ్మవారికి నైవేద్యం సమర్పించి తమ ముత్తైదు సౌభాగ్యాన్ని చల్లంగచూడమ్మా అంటూ మొక్కులు చెల్లించుకున్నారు.

## 578 పాఠశాలలకు వంట గ్యాస్ కనెక్షన్లు

ఆందోల్, జూలై 17(వుదయం ప్రతినిధి): సంగారెడ్డి జిల్లాలోని 578 ప్రభుత్వ పాఠశాలలకు ఎల్పిజి గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేస్తూ పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసిందని డీఈవో వెంకటేశ్వర్లు గురువారం తెలిపారు. త్వరలోనే పాఠశాలలకు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. గ్యాస్ కనెక్షన్లు రానుండడంతో పాఠశాలలో మధ్యాహ్న భోజనం వండే కార్మికులకు కట్టెల పొయ్యిల బాధలు తప్పనున్నాయని అన్నారు.

## రైలు నుంచి పడి యువకుడికి తీవ్రగాయాలు

చెన్నూరు, జూలై 17(వుదయం ప్రతినిధి): జైపూర్ మండలం కిష్టాపూర్ కు చెందిన మాదాసు తరుణ్ రైలు కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. పెద్దపల్లి పోత్కపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో సికింద్రాబాద్ నుంచి సిర్పూర్ కాగజ్నగర్ వెళ్తున్న భాగ్యనగర్ ఎక్స్ప్రెస్ రైలు నుంచి రాత్రి పడి తీవ్రంగా గాయపడ్డాడు. తరుణ్ కు రెండు కాళ్లు విరగడంతో సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## రాష్ట్ర ప్రభుత్వం అందించే సబ్సిడీని సద్వినియోగం చేసుకొని రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పమని శాసన మండలి సభ్యులు, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి తెలిపారు.



మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా. జూలై 17(వుదయం ప్రతినిధి): బుధవారం శామీర్ పేట మండలంలోని అలియాబాద్‌లోని శుభం పంక్షన్ హాల్‌లో సెర్ప్, మెప్మా ఆద్వర్యంలో స్వయం సహాయక సంఘాలు సభ్యులతో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాల లో చీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బ్యాంక్ లింకేజీ కింద 619 స్వయం సహాయక సంఘాలకు రూ. 38 కోట్ల 86 లక్షలు, 5 మండలాలకు 3698 స్వయం సహాయక సంఘాలకు సభ్యులకు వడ్డీ రాయితీ కింద కోటి 79 లక్షలు, 5 మంది మహిళలకు లోన్ భీమా కింద 3 లక్షల 19 వేల విలువగల చెక్కుల మేడ్చల్ శాసభ్యులు సిహెచ్. మల్లారెడ్డి, జిల్లా కలెక్టర్ మిక్కినినేని మను చౌదరి లతో కలిసి చీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్టీసీలో ఆడబిడ్డకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో పాటు మహిళా సంఘాలకు బస్సులిచ్చి కిరాయికి ఇచ్చే విధంగా అవకాశం కల్పించామని, 200 యూనిట్ కరెంట్ ఉచితంగా ఇస్తున్నాం. అలాగే జిల్లా కేంద్రాల్లో స్వయం సహాయక సంఘాలకు పెట్రోల్ బంక్ లు నడిపించే బాధ్యత అప్పగించామని, అమ్మ ఆదర్శ పాఠశాల పేరుతో వాటిని నిర్వహించే బాధ్యత ఇచ్చాం. గృహజ్యోతి పథకం, ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి రూ. 5 లక్షల వరకు అందిస్తున్నామని తెలిపారు, మహిళలను కోటీశ్వరులుగా చేయటకు దృడ సంక్పంతో రాష్ట్ర ప్రభుత్వము అనేక పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. అలాగే స్వయం సహాయక మహిళా సంఘాలకు ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్లు ఇచ్చి వారు వ్యాపార రంగంలో రాణించే విధంగా కృషి చేశామని ఆయన తెలిపారు. గతంలో మహిళలను లక్షాదికారులను చేయాలని లక్షం కాగా ప్రస్తుత ప్రభుత్వము కోటీశ్వరులను చేయాలని కృత నిశ్చయంతోపనిచేస్తుందని తెలిపారు. ఇందుకు అర్హులైన ప్రతి మహిళ స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా చేరేందుకు ప్రస్తుతం ఉన్న సభ్యులు, సంఘాంలో చేరితే వచ్చే లాభాలగురించి క్షుణ్ణంగా వివరించి నూతన సభ్యులకు సభ్వత్యం కల్పించాలని సూచించారు. మహిళలు నిర్ధిష్టమైన లక్ష్యాలను ఎంచుకొని అందుకు తగిని విధంగా ప్రణాళికను సిద్దం చేసుకుని, లక్ష్యాలను సాధించేందుకు మరింత కష్టపడాలని ఆయన తెలిపారు. చిన్న వ్యాపారమే కదా అని అనుకోకుండా, నిరంతరం కృషి చేస్తే మున్ముందు ప్రగతి సాధించడం పెద్ద కష్టం కాబోదని, తద్వారా ఆర్ధికంగా ఎదుగుటకు దోహదపడుతుంది ఆయన సూచించారు.

ఈ సందర్భంగా చామకూర మాల్లారెడ్డి మాట్లాడుతూ ,, ధైర్యే సహాసే లక్ష్మి,, ప్రతి మహిళ ధైర్యంగా ముందుకు సాగాలని తెలిపారు. మేడ్చల్ నియోజకవర్గంలో ప్రస్తుతం సుమారు 36 వేల స్వయం సహాయక సంఘాలలో సభ్యులు ఉన్నారని, అర్హులైన మహిళలందరిని స్వయం సహాయక సంఘాల గ్రూపులలో చేర్పింటకు కృషి చేయాలన్నారు. మహిళల స్వాలబన కోసం ప్రభుత్వాలు కోట్ల రూపాయలు రుణాలు అందించి వారి ఆర్ధిక ఎదుగుదలకు కృషి చేస్తుందని సూచించారు. ప్రపంచ దేశాలలో మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ యం. మను చౌదరి మట్లాడుతూ మహిళలు ఉత్పత్తి చేసిన వస్తువును అమ్ముకొనుటకు ప్రభుత్వ అవకాశాలు కల్పిస్తుందని, తద్వారా వచ్చే లాభాలను వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాని చెప్పారు. ఇంట్లో బాధ్యతలు నిర్వహణలో మహిళలే రోల్ మోడల్‌గా



ఎదుగుతున్నారని, స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు పొందిన సభ్యులకు వ్యాపారం చేసేందుకు కావల్సిన శిక్షణలు ఇస్తామని తెలిపారు. వారు ఎ రంగంలో కావాలంటే ఆ రంగంలోనే శిక్షణ ఇప్పిస్తామని తెలిపారు. ప్రభుత్వ మహిళ ఆర్ధిక అవృద్ధికి పెద్ద పీఠ వేస్తుందని తెలిపారు. పాఠశాలలో అమ్మ ఆదర్శ కమీటీలు బాధ్యతకూడా మహిళలకు అప్పగించామని అన్నారు. పాఠశాలలో యూనిఫామ్స్ కుట్టుటకు వారికే అప్పగిస్తే నిర్ధేశించిన సమయంలోపు బట్టలను కుట్టి అప్పగించడం అభినందనియమని ఆయన అన్నారు. మహిళా సంఘాల ద్వారా ఐకెపి సంఘాల కు వడ్ల కొనుగోలులో ప్రాధాన్యత కల్పించామని తెలిపారు. సమాజంలో మహిళలు అభివృద్ధి చెందితే వారి కుటుంబంతో పాటు రాష్ట్రం , దేశం మొత్తం బాగుంటదని ఆయన వివరించారు. అత్యదికంగా మహిళలు పనిచేస్తున్న దేశాలు అభివృద్ధిలో కొనసాగుతున్నాయని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. మహిళా సంఘాల ద్వారా లబ్దిపొందిన మహిళా సభ్యులు తమ తమ అనుభవాలను తెలియజేసారు. ముందుగా తెలంగాణ సాంస్కృతిక సారధులు ఇందిరా మహిళా శక్తి పై పాడిన పాటలు ఆహుతులను ఎంతగానో అలరించాయి.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాధికా గుప్తా , వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ నర్సింగ్ యాదవ్, గ్రందాలయ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్, ఇంచార్జీ డిఆర్‌డిఓ ప్రాజెక్టు డైరెక్టర్ శాంతమ్మ, జిల్లా సమాఖ్య అధ్యక్షులు అజయలక్ష్మి, తహాశీల్దార్, యంపిడిఓ, అలియాబాద్ మున్సిపల్ కమీషనర్, స్వయం సహాయక సంఘాల సభ్యులు, సెర్ప్, మెప్మా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాగజ్‌నగర్‌లో దంచి కొడుతున్న వాన

కాగజ్‌నగర్,జూలై 17(వుదయం ప్రతినిధి): కాగజ్‌నగర్ పట్టణంలో గత అరగంట నుండీ వాన దంచి కొడుతుంది. గురువారం ఉదయం నుండి ఆకాశం మేఘామృతమై ఉండి ఒక్కసారిగా వర్షం ప్రారంభమైంది. భారీ వర్షనికి రహదారులు అన్నీ జలమయమయ్యాయి. ఒకేసారి వర్షం రావడంతో వివిధ పనుల నిమిత్తం బయటకు వచ్చిన వారు తలోచోట తలదాచుకున్నారు. భారీ వర్షానికి పట్టణవాసులు ఇళ్ళకే పరిమితమయ్యారు.

## చెరువులో పడి బాలుడు మృతి

నిర్మల్,జూలై 17(వుదయం ప్రతినిధి): ప్రమాదవశత్తు చెరువులో పడి బాలుడు మృతి చెందిన ఘటన నిర్మల్ జిల్లా దిలావర్పూర్ మండల కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన అశ్విత్ మతిస్థిమితం లేక నిన్నటి నుండి పుట్టినిల్లు వెతకగా కుడి చెరువులో పడి మృతి చెందినట్లు తెలిపారు. పోలీసులకు సమాచారం అందించగా వారు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## మేము తెలంగాణలోనే కొనసాగాలని కోరుకుంటున్నాం

ఆసిఫాబాద్, జూలై 17(వుదయం ప్రతినిధి): ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని 14 గ్రామాలను కలిపేస్తున్నట్లు మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన నేపథ్యంలో గురువారం ఆసిఫాబాద్ జిల్లాలోని పలు గ్రామాల ప్రజలు తమ అభిప్రాయాన్ని స్పష్టం చేశారు. తాము పూర్తిగా తెలంగాణకే చెందినవారమని, ఓటు, ఆధార్, రేషన్ కార్డు అధికారిక గుర్తింపు పత్రాలు తెలంగాణవేఅని చెప్పారు.

మహారాష్ట్రతో తమకు ఎలాంటి సంబంధం లేదని పేర్కొంటూ తెలంగాణలోనే కొనసాగించాలని అధికారులను ప్రార్థించారు.

## బీసీలపై కపటప్రేమ చూపుతున్నారు

వేములవాడ, జూలై 17(వుదయం ప్రతినిధి): బీసీ బిల్లుపై కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కౌంటర్ ఇచ్చారు. గురువారం క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ బీసీలపై బండి సంజయ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిలు మొసలి కన్నీరు కారుస్తూ.. కపట ప్రేమ చూపుతున్నారని చెప్పారు. నిజంగా మీకు బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే, కేంద్రంలో బిల్లులు ఆమోదించాలని చెప్పారు.

## శిథిలావస్థకు చేరిన భువనగిరి తహాశీల్దార్ కార్యాలయం

భువనగిరి, జూలై 17(వుదయం ప్రతినిధి): యాదాద్రి జిల్లా కేంద్రమైన భువనగిరి తహాశీల్దార్ కార్యాలయ భవనం పురాతనమైన కట్టడం పెచ్చులూడుతూ ప్రమాదకరంగా ఉండడంతో కార్యాలయానికి రావాలన్నా ప్రజలు భయపడుతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందో అన్న భయం ఇటు ప్రజల్లో, అటు అధికారుల్లో వ్యక్తం అవుతోంది.

మండల వ్యాప్తంగా ప్రజలు పలు సమస్యల పరిష్కారం, భూముల రిజిస్ట్రేషన్ కోసం నిత్యం వస్తుంటారు. వెంటనే నూతన భవనం ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## కల్తీకల్లు ను అరి కట్టాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు




నాగర్ కర్నూల్ జూలై 17(వుదయం ప్రతినిధి) జిల్లా కేంద్రానికి రోజు వివిధ పనుల నిమిత్తం వివిధ ప్రాంతాల నుండి వచ్చే ప్రజలు జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి కళ్ళు దుకాణాలలో కల్తీకలు సేవించి బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో పడిపోవడం అనారోగ్యాలకు గురి కావడం కొన్ని సందర్భాల్లో చనిపోయిన ఘటనలు కూడా ఉన్నాయని దీనిమీద సంబంధిత ఎక్సైజ్ అధికారులు కానీ ఎవరు పట్టించుకొని కారణంగా విచ్చలవిడిగా కల్తీ కళ్ళు విక్రయాలు జరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు నాగర్ కర్నూల్ పరిసర ప్రాంతాలలోఈత తాటి చెట్లు ఎక్కడ అందుబాటులో లేకపోయినా కేవలం మత్తు పదార్థాలు ఉపయోగించి కళ్ళు తయారు చేస్తున్నారని దీన్ని సేవించడం వలన ప్రజలు అనేక రోగాలపరిన పడుతున్నారని జిల్లా కేంద్రంలో కళ్ళు విక్రయాలు నిర్వహిస్తున్న ఒక షాపుకు గాని అనుమాతు లేవని కేవలం ఎక్సైజ్ అధికారుల కను సన్నల్లో నడుస్తున్నాయని ఆయన అన్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించే అనుమతులు లేని షాపులను వెంటనే సీజ్ చేయాలని కల్తీకలను అరికట్టి ప్రజల ప్రాణాలు కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేదంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎక్సైజ్ ఎస్సీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పొదిలరామయ్య నాయకులు వెంకటేష్ పాల్గొన్నారు

## పోలీస్ స్టేషన్ను తనిఖీ చేసిన సీపీ సంప్రీత్ సింగ్.

### పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేసిన సిపి.



ఖానాపురం జూలై 17(వుదయం ప్రతినిధి): స్థానిక పోలీస్ స్టేషన్ ను వరంగల్ సిపి సంప్రీత్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేసిన సంతృప్తి వ్యక్తం చేశారు. పోలీస్ స్టేషన్ సందర్శనకు వచ్చిన వరంగల్ సీపీకి దుగ్గొండి సీఐ సాయిరమణ, స్థానిక ఎస్ఐ సిహెచ్ రఘుపతి పూల మొక్కను అందించి స్వాగతం పలికారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్లోని రికార్డులను క్షుణంగా పరిశీలించి కేసుల వివరాలను అడిగి తెలుసుకుని పోలీస్ స్టేషన్ పరిసరాలను సిపి పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అలాగే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల కోసం తగిన రీతిలో బందోబస్తు ఏర్పాటు చేసి విధులు నిర్వహించాలని సిబ్బందికి సిపి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపితో పాటు ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

కొల్లాపూర్, జూలై 17(వుదయం ప్రతినిధి): కొల్లాపూర్ మండలం చుక్కా పల్లి గ్రామానికి చెందిన ఉగ్గ వెన్నెలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ. 85, 500 చెక్కును కాంగ్రెస్ నాయకులు పసుపుల నరసింహ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు కొండంత అండ అని తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులు మంత్రి జూపల్లి కృష్ణారావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలస్వామి మహేష్ పాల్గొన్నారు.

## పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ పై శిక్షణ



కాసిపేట జులై 17 (వుదయం విలేకరి)

కాసిపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో మండల పంచాయతీ అధికారి షేక్ సఫ్దర్ అలీ ఆధ్వర్యంలో మండలం లోని అన్ని గ్రామ పంచాయతీ ల 9 తీమ్ లకు సంబందించిన పంచాయతీ అడ్వాన్స్ మెంట్ ఇండెక్స్ డాటా సేకరించి ఆన్లైన్ చేయుట కొరకు గ్రామ పంచాయతీ స్థాయి మండల స్థాయి అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమం లో మండల హెల్త్ సెంటర్ డాక్టర్ శ్రీదివ్య , మండల వ్యవసాయ అధికారి చల్ల ప్రభాకర్ ఐ సి డి ఎస్ సూపర్వైజర్ రాధిక సీనియర్ సహాయకులు లక్ష్మినారాయణ గ్రామ పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్ లు పాల్గొన్నారు.

# రాష్ట్ర క్రీడ పాఠశాలకు ఎంపికైన విద్యార్థులు

జయశంకర్ భూపాలపల్లి జులై 17(వుదయం ప్రతినిధి)

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామానికి చెందిన ముగ్గురు విద్యార్థులు రాష్ట్ర క్రీడ పాఠశాలకు ఎంపికయ్యారు. ఈనెల 1నుండి 8వరకు హైదరాబాదులోని హకీంపేట్ క్రీడా పాఠశాల ఆవరణలో జరిగిన ఎంపిక పోటీలలో జిల్లా నుండి ముగ్గురు విద్యార్థినీలు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి నాలుగవ తరగతి లో తమ స్థానాలను సుస్థిరం చేసుకున్నారు. ఎంపికైన వారిలో కోల శాన్వి, గంట హరిచందన, నాగుల తులసి అనే ముగ్గురు చిన్నారులు కాళేశ్వర గ్రామం నుండి ఎంపికయ్యారు. ముగ్గురిలో ఇద్దరు చిన్నారులు ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చిన్నారులకు అభినందనలు తెలిపారు . రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రాతినిధ్యం వహిస్తున్న మంథని నియోజకవర్గంలోని



మారుమూల ప్రాంతమైన కాళేశ్వరం నుండి ముగ్గురు విద్యార్థులు ఎంపిక అవ్వడం పట్ల మంత్రి శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేశారు. దీనితోపాటు స్థానికంగా కూడా గ్రామస్తుల నుండి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుకుంటున్నారు.

## డీజే అరుణను ఘనంగా సన్మానించిన బిజెపి నాయకులు



నారాయణపేట టౌన్ జూలై 17(వుదయం ప్రతినిధి) తెలంగాణ ఫుడ్ కార్పొ రేషన్ అఫ్ ఇండియా చైర్ పర్సన్ గా బాధ్యతలు తీసుకున్న పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ గురువారం హైద్రాబాద్ లోని తన కార్యాలయంలో బిజెపి రాష్ట్ర సీని యర్ నాయకులు నాగు రావు నామాజీ,కే.రతంగ్ పాండు రెడ్డి,జిల్లా బిజెపి మాజీ అధ్య క్షుడు వగుడా కుల శ్రీనివాసులు జిల్లానాయకులుఎం.భాస్కర్ ,తిరుపతిరెడ్డి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇతర నాయకులు కార్యక ర్తలు పాల్గొన్నారు.

## భద్రతపై మహిళలకు భరోసా కల్పించడం కోసం షీ టీం ఏర్పాటు.

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్.









నర్సంపేట జూలై 17(వుదయం ప్రతినిధి): నర్సంపేట డివిజన్ పరిధిలోని మహిళలు, విద్యార్థునులకు భద్రతపై భరోసా కల్పించడంలో భాగంగా నర్సంపేటలో ఏర్పాటు చేయడం జరిగిందని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలియజేసారు. నర్సంపేట డివిజన్ పరిధిలో మహిళల భద్రత కోసం నర్సంపేట పట్టణ కేంద్రంలో పోలీస్ సిబ్బంది నివాస సముదాల ప్రాంగణంలో నూతనంగా షీ టీం కార్యాలయాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ లాంఛనంగా ప్రారంభించారు. నర్సంపేట షీ టీం విభాగం తొలి ఎస్.ఐ స్వాతి కి పోలీస్ కమిషనర్ మొక్కను అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నర్సంపేట లో నూతనంగా ఏర్పాటు చేసిన షీ టీం విభాగం నిర్వహించాల్సిన విధులపై షీ టీం ఏసిపి సదయ్య పోలీస్ కమిషనర్‌కు వివరించగా, మహిళ కాలేజీ, పాఠశాల విధ్యార్థునుల భద్రత కోసం షీ టీం తరుపున కాలేజీ విధ్యార్థునులు అకతాయిల నుండి తమకు తాము రక్షించుకొనేందుగాను షీ టీం ఆధ్వర్యంలో సెల్ఫ్ డిఫేన్స్‌లో భాగంగా విద్యార్థునులకు మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ అందించాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మీడియాతో మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న నర్సంపేట పట్టణంలో పదుల సంఖ్యలో ఉన్నత విద్యకు సంబంధించిన కళాశాలతో పాటు, చుట్టు ప్రక్కల ప్రాంతాల నుండి మహిళలు పెద్ద సంఖ్యలో వివిధ అవసరాల కోసం నర్సంపేట నగరానికి వచ్చి పోయే మహిళలతో పాటు స్థానిక మహిళలు, విద్యార్థునులకు భద్రత కల్పించడం కోసమే నర్సంపేటలో షీ టీం విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రస్తుతం మూడు షీ టీంలు పనిచేస్తున్నాయని ఎవరైన ఆకతాయిలు మహిళలను వేధించిన, ల్కైంగిక వేధింపులు గురిచేసిన తక్షణమే నర్సంపేట టీం విభాగం ఫోన్ నంబర్ 8712552326 సమాచారం అందించాల్సి వుంటుందని. నర్సంపేటలో ఏర్పాటు చేసినట్లే రాబోవు రోజుల్లో జనగామ జిల్లా కేంద్రంలోను షీ టీంను ఎర్పాటు చేయడం జరుగుతుందని. అదే విధంగా అవకాశాన్ని బట్టి వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మరిన్ని షీ టీం బృందాలను ఎర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమములో ఈస్ట్‌జోన్ డిసిపి అంకిత్ కుమార్, నర్సంపేట, షీ టీం ఏసిపిలు రవీందర్ రెడ్డి, సదయ్య, వరంగల్ పోలీస్ కమిషనరేట్ షీ టీం ఇన్స్‌స్పెక్టర్ సుజాత, నర్సంపేట ఇన్స్‌స్పెక్టర్ రఘుపతి రెడ్డి, దుగ్గొండి సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్ సాయిరమణ,

నర్సంపేట డివిజన్ ఎస్.ఐలు రవి, అరుణ్ కుమార్ ఇతర పోలీస్‌సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మార్నింగ్ వాక్ నిర్వహించిన రాష్ట్రమంత్రి పొంగులేటి ఎమ్మెల్యే జారె







అశ్వరావుపేట, జూలై 17(వుదయం ప్రతినిధి): రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణం సమాచార మరియు పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్థానిక ఎమ్మెల్యే గౌరవనీయులు జారె ఆదినారాయణ ఐటీడీఏ పీవో బి రాహుల్ తో కలిసి గురువారం ఉదయం అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో మార్నింగ్ వాక్ చేశారు ఈ సందర్భంగా ఇటీవల మున్సిపాలిటీగా ప్రకటించబడిన అశ్వారావుపేటలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ పట్టణ సుందరీకరణ పరిసరాల పరిశుభ్రత తాగునీటి సరఫరా వంటి అంశాలపై స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు వారి అవసరాలను తెలుసుకున్నారుఅధికారులతో చర్చిస్తూ పనుల నాణ్యతపై కచ్చితమైన పర్యవేక్షణ ఉండాలని ప్రజల అవసరాలకు తగిన విధంగా ప్రణాళికలు రూపొందించాలని సూచనలు చేశారు అభివృద్ధి పనుల వేగం పెంచాలని మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రావడమే లక్ష్యంగా పనిచేయాలని పేర్కొన్నారు..

.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు స్థానిక ప్రజాప్రతినిధులు వ్యాపారస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలకు నీటి ప్యూరిఫైర్ అందించిన పొన్నాల సంధ్య

కామారెడ్డి, జూలై 17(వుదయం ప్రతినిధి): కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు సరంపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలకు నీటి ప్యూరిఫైర్ అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షురాలు పొన్నాల సంధ్య గురువారం అందించారు. ఈ సందర్భంగా పొన్నాల సంధ్య మాట్లాడుతూ ఇటీవల పాఠశాలలో బోరు వేయించిన సందర్భంగా.. పిల్లలు మినరల్ వాటర్ తాగాలనే ఉద్దేశ్యంతో పిల్లలకు ప్యూరిఫైర్ ఇప్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బాలికల వసతి గృహంలో ఆరోగ్య శిబిరం

ఎల్లారెడ్డి, జూలై 17(వుదయం ప్రతినిధి): ఎల్లారెడ్డి పట్టణంలోని బీసీ బాలికల వసతి గృహంలో గురువారం మత్తమాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థినులకు ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో విద్యార్థినులకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సరిత, ఎంఎల్హెచ్పీ సచిన్, ఆశా వర్కర్ మంజుల, హాస్టల్ వార్డెన్ విజయశాంతి పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి: అటవీ భూమిలో వరినాట్లు జేసీబీతో దున్నేసిన అధికారులు

బాన్సువాడ, జూలై 17(వుదయం ప్రతినిధి): ఎల్లారెడ్డి మండలం లక్ష్మాపూర్ గ్రామ పరిధిలో అటవీశాఖకు సంబంధించిన భూమిలో కొందరు రైతులు వరినాట్లు వేశారు. అటవీ శాఖ అధికారులకు అందిన సమాచారం మేరకు గురువారం ఉదయం జేసీబీతో వెళ్లిన అధికారులు వరినాట్లు వేసిన భూమిలో దున్నేసి, ఆ భూమిలో కందకాన్ని తవ్వించారు. తదుపరి చర్యలు ఎలా వుంటాయన్నది వేచి చూడాల్సిందే.

## వేల్పూర్ లో ఉద్రిక్తత

జుక్కల్, జూలై 17(వుదయం ప్రతినిధి): వేల్పూర్ లో బీఆర్ఎస్, కాంగ్రెస్ సవాళ్లతో రెండు పార్టీల శ్రేణులు చేరుకోవడం జరిగింది. రెండు పార్టీలకు చెందిన నాయకులను అరెస్ట్ చేసి, పీఎస్ లకు తరలిస్తున్నారు. ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఇంటి వద్ద పెద్ద ఎత్తున బీఆర్ఎస్ కార్యకర్తలు చేరుకొని ప్లకార్డులతో నినాదాలు చేశారు. దీంతో పోలీసులు చేరుకొని బీఆర్ఎస్ నాయకులను అక్కడి నుంచి వెళ్లగొట్టారు. దీంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి.

## రెసిడెన్సియల్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన రెవెన్యూ మంత్రి పొంగులేటి శ ఎమ్మెల్యే జారె







అశ్వరావుపేట, జూలై 17(వుదయం ప్రతినిధి): అశ్వారావుపేట మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలను రాష్ట్రరెవెన్యూ గృహనిర్మాణం సమాచార మరియు పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ భద్రాచలం ఐటిడిఏ పీవో బి. రాహుల్ ఆకస్మికంగా సందర్శించారు ఈ సందర్భంగా వారు పాఠశాలలోని విద్యా పరిస్థితులు హాస్టల్ వసతులు విద్యార్థులకు అందుతున్న ఆహారం నీటిసరఫరా శుభ్రత తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు హాస్టల్‌లో ఉన్న విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలు అవసరాలు తెలుసుకున్నారు విద్యార్థుల అభిప్రాయాలను అడిగి సంతృప్తికరంగా ఉన్నారా అని తెలుసుకున్నారు మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు అన్ని ఉత్తమంగా పనిచేయాలన్నదే సీఎం గారి ఆశయమని వారి శ్రేయస్సు కోసం వ్యవస్థలో సంస్కరణలు తీసుకొచ్చి ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహిస్తూ నూతన మెనూ తన బియ్యం పంపిణీ చేయుడం జరుగుతుందన్నారు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఏ అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు హాస్టల్ యాజమాన్యానికి ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు..

## యూరియా కోసం చెప్పులను క్యూ లైన్‌లో పెట్టిన్ రైతులు

జనగామ, జులై 17(ఎ.ఎం.ఎస్): హన్మకొండ జిల్లా పరకాల వ్యవసాయ మార్కెట్‌లో గురువారం యూరియా కోసం రైతులు, మహిళా రైతులు చెప్పులను క్యూ లైన్‌లో పెట్టి నానా అవస్థలు పడుతున్నారు. పొలం పనులు వదులుకొని రోజంతా తిప్పలు పడితే, రెండు యూరియా బస్తాలే ఇస్తున్నారని రైతులు, మహిళా రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


## షీటీం కార్యాలయం ప్రారంభించిన సీపీ

నర్సంపేట,జూలై 17(వుదయం ప్రతినిధి): వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో గురువారం నూతన షి టీం కార్యాలయాన్ని వరంగల్ సీపీ సన్ ప్రిత్ సింగ్ ప్రారంభించారు. కార్యక్రమంలో క్రైమ్ డీసీపీ, ఈస్ట్ జోన్ డీసీపీ, డివిజన్ పోలీస్ అధికారులు, షి టీం అధికారులు పాల్గొన్నారు.

## నర్సాపూర్‌లో మంత్రి వివేక్‌కు తప్పిన ప్రమాదం

నర్సాపూర్, జూలై 17(వుదయం ప్రతినిధి): మెదక్ జిల్లా నర్సాపూర్ లో గురువారం మంత్రి వివేక్ కారు ముందు వెళ్తున్న ఓ కారు సడెన్ బ్రేక్ వేయడంతో ఒకదానికొకటి 4 కార్లు ఢీ కొట్టుకున్నవి. నుజ్జునుజ్జైన కార్ల ముందు భాగం. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో కార్యకర్తలు, అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



కోదాడ టౌన్ జూలై 17(వుదయం)

కోదాడలో ప్రభుత్వ 30 పడకల దవాఖాన ను సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి రిజిస్టర్ పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు, గైనకాలజిస్ట్ పద్మావతి రోగులకు అందుబాటులో లేకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రిని పరిశీలనకు వచ్చిన ప్రతిసారి గైనకాలజిస్ట్ విధులలో కనిపించడం లేదని ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ దశరథ ను నివేదిక సమర్పించాల్సిందిగా ఆదేశించారు. పేషెంట్లకు మందులు అందుతున్నాయా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రసూతి గదిలో సాధారణ ప్రసవాలు ఎన్ని జరిగాయని డ్యూటీ డాక్టర్ వైష్ణవిని అడిగి తెలుసుకున్నారు. అక్కడ సాధారణ ప్రసవం అయిన రెడ్ల కుంట గ్రామానికి చెందిన ముత్యాల శిరీష తో కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్లు వైద్యం సరిగా అందిస్తున్నారా, సకాలంలో మందులు అందజేశారా, పుట్టిన బాబుకు వ్యాక్సినేషన్ చేశారా లేదా అని అడిగారు. కొత్త బ్లాక్ కొరకు జరుగుతున్న భవన నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. లేఅవుట్ ను పరిశీలించి వారానికి ఒకసారి జరుగుతున్న పనుల యొక్క నివేదిక సమర్పించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఆర్డిఓ సూర్యనారాయణ, తహసిల్దార్ వాజిద్ ఆలి, డిసిహెచ్ఎస్ యస్. వెంకటేశ్వర్లు డాక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# చెత్త రాహిత పట్టణంగా తీర్చిదిద్దుదాం...

**మున్సిపల్ ఇంజనీర్ చిట్యాల శ్రీనివాస్**

కోరుట్ల జులై 17 (వుదయం ప్రతినిధి) చెత్త రహిత పట్టణంగా కోరుట్ల ను తీర్చిదిద్దుదామని కోరుట్ల మున్సిపల్ మేనేజర్ చిట్యాల శ్రీనివాస్ ప్రజలను కోరారు గురువారం కోరుట్ల మున్సిపల్ 16వ వార్డులో మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆదేశాల మేరకు స్థానిక మాజీ కౌన్సిలర్ బలిజ పద్మ రాజారెడ్డి ఆధ్వర్యంలో తడి పొడి చెత్త పై ప్రజలకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ తడి పొడి చెత్తను వేరు చేసి వార్డులోకి వచ్చే చెత్త బండికి ఇవ్వాలని కోరారు చెత్తను రోడ్లపై మురికి కాల్వలలో వేయకూడదని అన్నారు ప్రతి ఒక్కరు తప్పకుండా తడి పొడి చెత్తను వేరు చేయాలని కోరారు



ఈకార్యక్రమంలో మున్సిపల్ వార్డు ఆఫీసర్ జగదీశ్వర్ ఆర్పి పావని బలిజ శివప్రసాద్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి జులై 17(వుదయం ప్రతినిధి)విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలోను రాణించి నెంబర్ వన్ స్థాయికి చేరాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.గురువారం చిట్యాల మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని (కేజీబీవీ) జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు.10 వ తరగతి గదిని పరిశీలించి విద్యార్థులతో హిందీ పాఠం చదివించి అభినందిరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యలో బాగా రాణించాలంటే ఉదయం, సాయంత్రం అదనపు తరగతులు నిర్వహించాలని ప్రిన్సిపల్ కు సూచించారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా ఉండాలని, తల్లిదండ్రులు నుండి దూరం వచ్చి చదువుకుంటున్నారని, విద్యార్థులను మన పిల్లలుగా భావించి వారిలో



ఆత్మస్థైర్యాన్ని నింపుతూ, విద్యా ప్రగతికి బాటలు వేయాలని స్పష్టం చేశారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. స్టోర్ రూము, వంటగదిని పరిశీలించి వంట గది నిర్వహణను స్వయంగా ఫోటో తీసుకున్నారు. పాఠశాల నిర్వహణను పరిశీలించిన కలెక్టర్ భోజనం నాణ్యత, పరిశుభ్రత, నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్, భోజనం బాగుంది స్టోర్ రూమ్ నిర్వహణ బావుంది ఇలానే మంచిగా నిర్వహించండని సిబ్బందిని అభినందించారు విద్యార్థులకు వసతి, భోజనంతో విద్యాభ్యాసానికి మంచి వాతావరణం కల్పించడంలో ఉపాధ్యాయుల కృషిని



ప్రశంసించారు భోజన సమయంలో విద్యార్థులతో రాహుల్ శర్మ స్నేహపూర్వకంగా మాట్లాడి, వారి అభిప్రాయాలను సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లో మురుగునీరు వెళ్లేందుకు అవుట్ లెట్, కాంపౌండ్ వాల్, సోలార్ విద్యుత్తు సౌకర్యం కల్పించాలని ప్రిన్సిపాల్ కోరగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాజేందర్, ఎంపీడీవో జయశ్రీ, ప్రిన్సిపల్ సుమలత తదితర అధికారులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడలో బీఆర్ఎస్ గూటికి చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు.

## -మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి సమక్షంలో చేరిక



మేడిపల్లి జులై 17,(వుదయం ప్రతినిధి) పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ 3వ డివిజన్ పరిధిలోని బీజేపీ, కాంగ్రెస్ పార్టీ లకు చెందిన సుమారు 20 మంది నాయకులు 3వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోనేటి వెంకట్ ఆధ్వర్యంలో గురువారం మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ ఎడవెల్లి రఘువర్ధన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన నాయకులకు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సాయిప్రియ నగర్ కాలనీ బీజేపీ నాయకులు అమర్ పటేల్ తో పాటు నాగరాజు రావు, ప్రశాంత్, మహేష్, ఆంజనేయులు పటేల్, సంతోష్, లక్ష్మారెడ్డి, అబ్దుల్, భాస్కర్, శంకర్, అశోక్, రవికాంత్, సునీల్, రామిరెడ్డి, గౌస్ భాయ్, కిషోర్, టింకు, శామ్యూల్, జోసెఫ్, రవితో పాటు తదితరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షుడు పైళ్ల ప్రభాకర్ రెడ్డి, 4వ డివిజన్ అధ్యక్షులు యసారం శ్రీనివాస్, 2వ డివిజన్ అధ్యక్షులు బాల్ రాజు, 3వ డివిజన్ జనరల్ సెక్రటరీ పింగళి జోగిరెడ్డి, రెండవ డివిజన్ యూత్ అధ్యక్షుడు కిరణ్ నాయక్, 2వ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వరికల శ్రీనివాస్ అత్యధిక సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# దేవాలయాల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి

## -ఎమ్మెల్యే జీఎస్సార్



జయశంకర్ భూపాలపల్లి జులై 17(వుదయం ప్రతినిధి) రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం గొప్ప కార్యాచరణతో ముందుకు సాగుతున్నదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు గురువారం భూపాలపల్లి నియోజకవర్గంలోని వివిధ గ్రామాలల్లో జిల్లా జడ్పీ సీఈవో, దేవాదాయ శాఖ అధికారులు, ఇతర శాఖల అధికారులతో కలిసి కామన్ గుడ్ ఫండ్(సీజీఎఫ్)పథకం నిధులు రూ.247 లక్షలతో కొత్తపల్లిగోరి మండల కేంద్రంలో శ్రీ బీరన్న ఆలయం, రేగొండ మండలం రావులపల్లి లో పోచమ్మ ఆలయం, చిట్యాల మండలం చల్లగరిగ లో శ్రీ అయోధ్య ఆలయం, చిట్యాల మండలం ముచినిపర్తి లో శ్రీ హనుమాన్ ఆలయం, మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో శ్రీ పోచమ్మ ఆలయం మరియు శ్రీ పెద్దమ్మ ఆలయం, మొగుళ్ళపల్లి మండలం ఆకినపల్లి లో శ్రీ హనుమాన్ ఆలయం, టేకుమట్ల మండలం వెంకట్రావుపల్లి(బి)లో పెద్దమ్మ తల్లి ఆలయం, గణపురం మండల కేంద్రంలో పెద్దమ్మతల్లి ఆలయం, గణపురం మండలం బుద్దారం లో శ్రీ పెద్దమ్మ తల్లి, శ్రీ పోచమ్మ తల్లి బీరన్న ఆలయాలు, భూపాలపల్లి మండలం గుడాడుపల్లి లో పెద్దమ్మ ఆలయాలల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే టెంకాయలు కొట్టి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలల్లో ఏర్పాటు చేసిన సభా వేదికల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ... దేవాలయాల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆలయాల అభివద్ధిని పూర్తిగా విస్మరించిందని, పదేళ్లలో ఒక్క యాదగిరిగుట్ట నిర్మాణం తప్ప రాష్ట్రంలో ఎక్కడా ఆలయాల గురించి పట్టించుకోలేదని ఎమ్మెల్యే విమర్శించారు. జీవోలు జారీ చేసి నిధులు కేటాయించలేదని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత యాదగిరిగుట్టతో పాటు రాష్ట్రంలోని అన్ని ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు భూపాలపల్లి నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పనులను చూసి ఓర్వలేకనే మాజీ ఎమ్మెల్యే తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం హయాంలో కేవలం కొత్తపల్లిగోరి మండలాన్ని మాత్రమే ఏర్పాటు చేసిందని, ఇప్పుడు ప్రజా ప్రభుత్వం ఏర్పడిన కొన్ని నెలల్లోనే ఎమ్మార్వో, ఎంపీడీవో భవనాలను మంజూరీ చేశానని అన్నారు. మరో రెండు మూడు రోజుల్లోనే కొత్తపల్లిగోరిలో పోలీస్ స్టేషన్ ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి తక్కువ ధరకు ఇసుకను అందిస్తుంటే అది చూసి మాజీ ఎమ్మెల్యే తట్టుకోలేక ధర్నాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఇకనైనా ఇలాంటి తప్పుడు ఆరోపణలు మానుకోవాలని మాజీ ఎమ్మెల్యేకు ఎమ్మెల్యే హెచ్చరించారు.

# మెసెంజర్ పోస్ట్ కు దరఖాస్తులు ఆహ్వానం

కాసిపేట జులై 17 (వుదయం విలేకరి) కాసిపేట మండలంలోని మండల విద్యా వనరుల కేంద్రం లో గల ఖాళీగా ఉన్న మెసెంజర్ పోస్ట్ భర్తీ కొరకు స్థానిక అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి యం. వెంకటేశ్వర స్వామి తెలిపారు మెసెంజర్ పోస్ట్ కొరకు పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని తేదీ 30.06.2025 నాటికి 18 సంవత్సరాల నుండి 45 సం.లో లోపు ఉండాలని తెలిపారు అభ్యర్థులు దరఖాస్తులో పదవ తరగతి మార్కుల మేమో 1 వ తరగతి నుండి పదవ తరగతి వరకు బోనఫైడ్ సర్టిఫికెట్స్ ఆధార్ కార్డు జత చేయాలని పేర్కొన్నారు తేదీ 18.07.2025 ఉదయం 10 గంటల నుండి 19.07.2025 సాయంత్రం నాలుగు గంటల వరకు మండల విద్యా వనరుల కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాధికారి యం. వెంకటేశ్వర స్వామి తెలిపారు దరఖాస్తు ఫారం మండల విద్యా వనరుల కేంద్రం కాసిపేట జిరాక్స్ సెంటర్ లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు

## చంద్రకళ ఫెర్టిలైజర్స్, జనరల్ మర్చంట్ ఫర్టిలైజర్ షాపును ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్.



కోదాడ టౌన్ జూలై 17(వుదయం) కోదాడ పట్టణంలోని చంద్రకళ ఫెర్టిలైజర్ షాపును కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. యూరియా డిఏపి ఇతర స్టాకును పరిశీలించారు. యూరియా డిఏపీలను రైతులకు ఎంతకు అమ్ముతున్నారో తెలుపవలసిందిగా దుకాణ యజమాని పూర్ణచంద్రరావుని కలెక్టర్ అడగగా, యూరియాను 266 డిఏపి 1350 అమ్ముతున్నట్లు ఆయన కలెక్టర్కు వివరించారు. అనంతరం కలెక్టర్ స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. రైతులకు అందిస్తున్న బిల్ బుక్కు రసీదులను పరిశీలించారు. ఎక్కువగా ఇక్కడ అమ్ముతున్న విత్తనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలని, సకాలంలో ఎరువులను అందజేయాలన్నారు. వ్యవసాయ అధికారి ఎప్పటికప్పుడు నిల్వలను పరిశీలించి రైతులకు ఎలాంటి లోటు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, తాసిల్దార్ వాజిద్ అలీ, ఏవో రజిని అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పిల్లలకు మంచి జీవితాన్ని అందించాల్సిన బాధ్యత మనదే.

## -ఏ డబ్ల్యూ డబ్ల్యూ, ఏ అధ్యక్షులు భారతి



కుత్బుల్లాపూర్, జులై 17,(వుదయం ప్రతినిధి),ఆదర్శ్ మహిళా సంక్షేమ సంఘం ప్రగతినగర్ లోని రాజీవ్ గృహకల్ప వద్ద ఉన్న అంగన్వాడీ పాఠశాలలో పిల్లలకు స్వీట్లు హాట్స్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఏ డబ్ల్యూ డబ్ల్యూ ఏ వ్యవస్థాపక అధ్యక్షురాలు చలసాని భారతి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు, మనం వారికి మంచి విద్య, ఆహారం అందించాలి, మన సంప్రదాయ, సంస్కృతిని కూడా నేర్పించాలని, ప్రతి పౌరుడుకి భవిష్యత్ తరాలకు మంచి జీవితాన్ని అందించాల్సిన బాధ్యత ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతి, గూడూరు శ్రీలత (జనరల్ సెక్రటరీ), పద్మకాంతి (జాయింట్ సెక్రటరీ), సభ్యులు సుజాత, నాగలక్ష్మి, ఫణి, తదితరులు పాల్గొన్నారు.

# నూతన అధ్యక్షులు పీట్ల శ్రీధర్ ను కలిసిన దండుగుల స్వామి.



కుత్బుల్లాపూర్, జులై 17,(వుదయం ప్రతినిధి),జాతీయ వడ్డెర సంఘం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన పీట్ల శ్రీధర్ ని హైదరాబాద్ బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో వడ్డెర సంఘం నాయకులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దండుగుల స్వామి శ్రీధర్ ని మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ వడ్డెర్లనే ఎస్ టీ జాబితాలో చేర్చాలని జాతీయ స్థాయిలో పోరాటాలను చేసి మన హక్కులను సాధించుకోవాలన్నారు.

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వడ్డెరలను గుర్తించి తగిన సీట్లు కేటాయించాలని మనలో ఐకమత్యం పెరిగినాడే ఆశించిన స్థాయిలో రాజకీయ ఫలితాలు, వస్తాయన్నారు.

# ఘనంగా తీజ్ ఉత్సవాలు.



ఖానాపురం జూలై 17 (వుదయం ప్రతినిధి ): మండలంలోని కొత్తూరు గ్రామంలోని జాటోత్ సోదరులాల్, జాటోత్ బాలునాయక్ ఆధ్వర్యంలో తీజ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. గత తొమ్మిది రోజులుగా గోధుమలను బుట్టలో పోసి నానబెట్టి ప్రతిరోజు పెళ్లి కానీ యుక్త వయసు ఆడపిల్లలు తలంటి స్నానం చేసుకుని బుట్టలో నానబెట్టిన గోధుమలకు నీళ్లు పోస్తే త్వరగా పెండ్లి అవుతుందని లంబాడి కులస్తుల ఆచారమని వారు తెలుపుతూ గత తొమ్మిది రోజులుగా నీళ్లు పోసి పెంచిన గోధుమలను ఈరోజు గిరిజన సంప్రదాయ బద్ధంగా పూజలు చేసి బతుకమ్మను ఏ విధంగా ఆడతారో ఆ విధంగా ఆటపాటలతో ఆడి అనంతరం చెరువులో వాగులలో కాలువలో వదులుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రవీందర్, యాకూబ్, గణేష్, ఆలు, చందు, ఎల్లయ్య, రమేష్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన కె హెచ్ అర్



కుత్బుల్లాపూర్, జులై 17,(వుదయం ప్రతినిధి),పలువురు పేదలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్థోమత లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డిని సంప్రదించగా వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ.60,000/- , ముఖ్యమంత్రి సహాయనిధి ని మంజూరు చేయించి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 125 డివిజన్ శ్రీనివాస్ నగర్ వాసులు కొత్ర కళావతికి -రూ.21,500/-, కె.సింధు రూ.37,500/- సి ఎం అర్ ఎఫ్ మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ఎనకపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



జయశంకర్ భూపాలపల్లి జులై 17(వుదయం ప్రతినిధి) మహాదేవపూర్ ఉమ్మడి మండలంలోని పలిమెల పరిధిలోని అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం ఎనక పల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు ఎంపీహెస్,మాషుక్ అలీ తెలిపారు అంబటపల్లి వైద్యురాలు డాక్టర్ కళ్యాణి ఆదేశాల మేరకు డాక్టర్. మల్లికార్జున్ నేతృత్వంలో అంబటపల్లి సబ్ సెంటర్ లోని ఎనకపల్లి గ్రామంలో ఉచిత వైద్య ఆరోగ్య క్యాంపు నిర్వహించి వివిధ రకాల అనారోగ్యలతో బాధ పడుతున్న వారికి పరిశీలించి జ్వర పిడితులకు రక్త నమూనాలు సేకరించి, ఉచిత మందులు పంపిణి చేయడం జరిగిందని పేర్కొన్నారు, అదే విదంగా వర్షా కాలములో తీసుకోవలసిన వ్యక్తి గత పరిశుభ్రత పరసరాల పరిశుభ్రత గురించి ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు, పంట పొలాలకు వెళ్లే సమయంలో టార్చ్ లైట్ తప్పనిసరిగా తీసుకెళ్ళాలి, పాము కాటు తేలు కాటు వేసినప్పుడు మంత్రాలు తంత్రాలు అనకుండా తప్పనిసరిగా ప్రభుత్వ హాస్పిటల్ కు తీసుకురాగలరు ప్రతి ప్రభుత్వ హాస్పిటల్ లో పాము కాటు మందులు అందుబాటులో ఉన్నాయి తెలిపారు, ఏదేని ఆపస్మారక పరిస్థితి సంబవించినట్లు అయితే ప్రభుత్వ ఉచిత 108 అంబులెన్సు కు సమాచారం అందించి ఉచిత సేవలను వినియోగించుకోగలరు, ఏదేని అనారోగ్యం సమస్యలు సోకినట్లు అయితే మీ సమీపంలోని వైద్య ఆరోగ్య సిబ్బందికి సమాచారం అందించిన వారి సేవలను పొందలని ప్రజలకు సూచించారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సోనాజీ, కె. సత్య నారాయణ,సుజాత,స్వరూపరాణి, స్వప్న, పాల్గొన్నట్లు తెలిపారు.

# భట్టి విక్రమార్క కృషితో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన



మధిర జూలై 17 (వుదయం ప్రతినిధి) గత పది ఏళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం పేదవాడి సొంతింటి కలను వమ్ము చేయగా ఆనాడు ప్రతిపక్ష నాయకుడుగా ఉన్న మల్లు భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్రతో 1360 కిలోమీటర్ల పాదయాత్రలో ఎంతోమంది పేదవారు గుడిసెలు జీవిస్తూ ఇళ్ళు లేక ఇబ్బంది పడుతున్న విధానాన్ని చూసి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇందిరమ్మ ఇళ్లకు5 లక్షల రూపాయలు మంజూరు చేపించి ఇస్తామని హామీలలో భాగంగా నేడు తెలంగాణ రాష్ట్రంలో నియోజకవర్గానికి 35 ఇండ్లను కేటాయించి పేదవాడి సొంత ఇల్లు చేసే విధంగా ఇల్లు మంజూరు చేపించి నేడు శంకుస్థాపన కార్యక్రమాలు జరుపుకుంటున్న సందర్భంగా తొండల గోపవరం పంచాయతీలో 12 ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవ్వగా గురువారం వాటికి శంకుస్థాపన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ, మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చిరామయ్య, కృష్ణాపురం మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు, గ్రామ శాఖ అధ్యక్షులు నరేడ్ల వెంకటరెడ్డి, చేబ్రోలు కృష్ణ షేక్, కన్నం సాహెబ్ వాసిరెడ్డి రవికుమార్, హౌసింగ్ అక్తర్ సెక్రెటరీ శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ భూమిలో ప్రవేట్ రోడ్డు నిర్మాణంపై చర్యలు తీసుకోవాలి.

## -ప్రజానాయకుడు ఆకుల సతీష్



కుత్బుల్లాపూర్, జులై 17,(వుదయం ప్రతినిధి),దుండిగల్ మున్సిపల్ పరిధిలోని బౌరంపేట్, సర్వే నె. 166/1,3 రెవెన్యూ అధికారుల నుంచి అనుమతుల్లేకుండా దాదాపు 5 ఎకరాల పైచిలుకలో ప్రవేట్ వెంచర్ 40 ఫీట్ల రోడ్డు నిర్మాణం జరుగుతున్న రెవెన్యూ మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోకుండా ప్రత్యక్షంగా వరోక్షంగా సహకరించడంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని దుండిగల్ ఎంఆర్ఓ, మున్సిపల్ కమిషనర్ కు ఆకుల సతీష్ ఫిర్యాదు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రవేటు వెంచర్ల కోసం అధికారులు రోడ్ల నిర్మాణానికి సహకరించడం బాధాకరమని ప్రజా అవసరాలకు ఇబ్బంది కలిగిస్తున్న మల్లంపేట నుండి బాచుపల్లి వరకు మాస్టర్ ప్లాన్ రోడ్డు వేయడానికి సహకరించరు గాని ప్రైవేట్ రోడ్లకు ఎలా సహకరిస్తారని నిలదీసారు. ప్రైవేట్ వెంచర్లైన రుద్ర/జేఎన్ఎస్ కన్స్ట్రక్షన్ కోసం దుండిగల్ మున్సిపల్ కమిషనర్ సర్వే చేసి హద్దులు గుర్తించాలని ఎమ్మార్వో కి లెటర్ రాయడం, రెవెన్యూ అధికారులు సర్వే చేసి సహకరించడంతో ప్రభుత్వ సర్వే నెంబర్లు 166/1,3 లో దాదాపు 5 ఎకరాల స్థలంలో కలెక్టర్ ఎన్ఓసి లేకుండానే వెంచర్ వారే రోడ్డు నిర్మాణ పనులు చేస్తున్నారంటే మున్సిపల్ రెవెన్యూ అధికారుల సహకారం లేకుండా ఎలా జరుగుతుందని, ఫిబ్రవరిలో చిన్న నిర్మాణానికి నోటీస్ ఇచ్చి కూల్చి వేసిన ఎమ్మార్వో ఇంత పెద్ద రోడ్డు నిర్మాణం జరుగుతుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని, కమిషనర్ ప్రవేటు వెంచర్ వారి కోసం ఎమ్మార్వో కి లెటర్ రాయడంలో అర్థమేంటని, అనుమతులు లేని ప్రభుత్వ భూమిలో ప్రైవేట్ వెంచర్ రోడ్డు నిర్మాణానికి ముఖ్య మంత్రి ఆఫీస్ నుండి ఫోన్లు వచ్చాయని చెప్పుకోవడం విడ్డూరమని, వెంచర్ రోడ్డు కోసం ఒక కాంగ్రెస్ నాయకుడు సీఎంఓ పేరు చెప్పి పనులు చేయడం విడ్డరంగా ఉందని తక్షణమే వారిపై, వారికీ సహకరిస్తున్న దుండిగల్ కమిషనర్, ఎంఆర్ఓ పై శాఖ పరంగా చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని కాపాడాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, అరుణ్ రావు, చందు, రాజు, శ్రీనివాస్, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట ఖానాపూర్ దుగ్గొండి పోలీస్ స్టేషన్ సందర్శించిన సిపి.

## -సీపీకి మొక్క అందించి స్వాగతం పలికిన నర్సంపేట సిఐ రఘుపతి రెడ్డి.



నర్సంపేట జులై 17,(వుదయం ప్రతినిధి): నర్సంపేట డివిజన్లోని నర్సంపేట, ఖానాపూర్, దుగ్గొండి పోలీస్ స్టేషన్లను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ గురువారం సందర్శించినారు. నర్సంపేట డివిజన్ పరిధిలోని నర్సంపేట, దుగ్గొండి, ఖానాపూర్ పోలీస్ స్టేషన్లతో పాటు, నర్సంపేట ఏసిపి, దుగ్గొండి సర్కిల్ పోలీస్ కార్యాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ అధికారులు పోలీస్ కమిషనర్‌కు మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలిమచడంతో పాటు, స్టేషన్ పనీతీరూ, స్టేషన్ పరిధిలో అధికంగా నమోదయ్యే కేసుల వివరాలతో పాటు, గ్రామాల వివరాలను పోలీస్ కమిషనర్ సంబంధిత స్టేషన్ అధికారిని అడిగి తెలుసుకున్నారు.

# విద్యార్థులు కనీస సామర్థ్యాలు సాధించేందుకు కృషి చేయాలి

## -జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్.



కోదాడ టౌన్ జూలై 17(వుదయం) ఆగస్టు 15 నాటికి జిల్లాలోని అన్ని పాఠశాలల్లోని విద్యార్థులు కనీస సామర్థ్యాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గురువారం కోదాడ పట్టణంలోని జడ్.పి. హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు ఈ సందర్భంగా కలెక్టర్ పదవ తరగతి విద్యార్థుల పఠన నైపుణ్యాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల హాజరు పట్టికను తనిఖీ చేసి, గత సంవత్సరం నిర్వహించిన కార్యక్రమాలను ఈ విద్యా సంవత్సరం నిర్వహించే యాక్షన్ ప్లాన్ ను పరిశీలించారు. బేస్ లైన్ టెస్ట్ ఫలితాలను సమీక్షించి విద్యార్థుల్లో ఇంకా సామర్థ్యాల పెంపుదలకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. పాఠశాలలో 20 లక్షలతో నిర్మించబడుతున్న ప్రత్యేక కంప్యూటర్ ల్యాబ్ పనుల పురోగతిని, నూతనంగా నిర్మిస్తున్న గదుల నిర్మాణాన్ని పరిశీలించారు. బాలికలకు ప్రత్యేకంగా టాయిలెట్ల నిర్మాణానికి 7 లక్షల రూపాయలు మంజూరు చేస్తూ వాటి నిర్మాణానికి ఆదేశించారు. బాలుర టాయిలెట్స్ నిర్మాణానికి, పాఠశాలలో అసంపూర్తిగా నిర్మించబడి ఉన్న తరగతి గదులను పూర్తి చేయడానికి తగిన చర్యలు తీసుకోవడానికి ఇంజనీరింగ్ శాఖ వారికి పలు సూచనలు చేశారు. ప్రత్యేకంగా బడి తోటను పరిశీలించి దాని అభివృద్ధి గురించి పలు సూచనలు చేస్తూ పాఠశాలలో పెద్ద ఎత్తున మొక్కలను నాటి సంరక్షించాలని అందుకు గాను మున్సిపల్ శాఖ సహకారాన్ని తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, తాసిల్దార్ వాజిద్ అలీ, మండల విద్యాధికారి సలీం షరీఫ్, ఇంచార్జి ప్రధాన ఉపాధ్యాయులు మార్కండేయ, ఉపాధ్యాయులు జానకి రాములు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

-ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి
-రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్
-ఓబేదుల్లా కొత్వాల్





నారాయణపేట టౌన్ జూలై 17(వుదయం ప్రతినిధి) రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలకు ప్రాధాన్యత కల్పిస్తూ సంక్షేమ పథకాలు అందిస్తున్నదని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం. పర్ణిక రెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్లా కొత్వాల్ లు అన్నారు. గురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జిల్లా మైనార్టీ కార్పొరేషన్ శాఖ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన 200 మంది ముస్లిం మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం. పర్ణిక రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ రెండేళ్లలో అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడం జరిగిందని రాబోయే మూడేళ్లలో మరిన్ని ప్రజా సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్ని పథకాలను అమలు చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీని ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ కొత్వాల్ మాట్లాడుతూ నిరుపేద ముస్లిం మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ ద్వారా ఉచితంగా కుట్టుమిషన్లను అందించడం జరుగుతుందన్నారు. ముస్లిం మహిళలు ఆర్థికంగా బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కంకణబద్ధమై పనిచేస్తుందన్నారు. పట్టణంలో రూ. 25 లక్షలతో బట్టల కటింగ్ మిషన్, బటన్ మిషన్ లు ఏర్పాటు కు నిధులు కేటాయిస్తామని ఆసక్తి ఉన్న ముస్లిం మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మిషన్లు రానివారికి మరిన్ని మిషిన్లు కేటాయించి వారికి అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎండి సలీం, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మహమూద్ ఖురేషి, నాయకులు యూసుఫ్ తాజ్,అమీరుద్దీన్, తఖి బాబా దర్గా పీఠాధిపతులు సయ్యద్ గయాసుద్దీన్ ఖాదిరి,గందే చంద్రకాంత్, మనోహర్ గౌడ్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# పేదల పార్టీ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ సిపిఐ



పెద్దపల్లి జిల్లా: జూలై 17 (వుదయం) ప్రతినిధి: పేదల పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అని, ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ కూడా ఇదే అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనమనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్ఎస్ భవన్‌లో గురువారం జరిగిన సిపిఐ 4వ మహాసభలు ఘనంగా నిర్వహించారు. మహాసభల ప్రారంభంలో పతాకావిష్కరణను పార్టీ మాజీ జిల్లా కార్యదర్శి గౌతమ్ గోవర్ధన్ నిర్వహించగా, జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి అమరుల స్తూపానికి నివాళులర్పించారు. సభకు అధ్యక్షులుగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మార్కపురి సూర్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణిగుంట్ల ప్రీతం వ్యవహరించారు. జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం సంతాప తీర్మానం తో పాటు రాజకీయ నివేదికను సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనమనేని సాంబశివరావు మాట్లాడుతూ, పార్టీకి వందేళ్ల చరిత్ర ఉందని, కార్యకర్తలు పార్టీని రక్షిస్తే, అదే ప్రజాస్వామ్య రక్షణకు దోహదపడుతుందని పేర్కొన్నారు. కార్మిక చట్టాల అమలుకు, భూమి పంపిణీ వంటి స్థూల మార్పులకు సిపిఐ పోరాటాలే మూలమని గుర్తు చేశారు. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ, తెలంగాణలో నిజాం వ్యతిరేక ఉద్యమాల నుంచి భూమి పంపిణీ వరకూ అనేక ఘట్టాల్లో సిపిఐ కీలకపాత్ర వహించిందన్నారు. విద్యార్థుల విద్య హక్కు, కార్మికుల హక్కులు, మహిళల సంక్షేమం కోసం సిపిఐ పోరాడిందన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం మావోలను అణిచివేయడాన్ని 'ఆటవిక చట్టం'గా పేర్కొంటూ, సుప్రీంకోర్టు సుమోటోగా స్పందించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి-ఆర్ఎస్ఎస్ అజెండాను ప్రజలు ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ, సింగరేణి కార్మికులు పోరాటాల ద్వారానే హక్కులు సాధించారని పేర్కొన్నారు. సిపిఐని జిల్లాలో బలోపేతం చేయడానికి స్థానిక శ్రేణులు కృషి చేయాలన్నారు. కలవైన శంకర్ మాట్లాడుతూ, ప్రతి కార్యకర్త తమవంతు పాత్ర పోషించాలని, ఉద్యమాల ద్వారానే అభివృద్ధి సాధ్యమని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల అధ్యక్షులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ నూతన భవనాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి, మట్టా



సత్తుపల్లి జూలై 17 (వుదయం ప్రతినిధి ) మంత్రి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి గురువారం పెనుబల్లి మండలం, పాత కుప్పెనకుంట్ల గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ పంచాయతీ నూతన భవనానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని సమాంతరంగా కొనసాగిస్తుందని అన్నారు. గత పాలకులు అమలు చేసిన మంచి పథకాలను కొనసాగిస్తూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. పేద ప్రజలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఉగాది నుండి రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత బస్ ప్రయాణం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. దేశంలో మరెక్కడా లేని విధంగా ఉగాది నుండి తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం అందిస్తున్నామన్నారు. 22 వేల 500 కోట్లతో ప్రభుత్వం పేద ప్రజల సొంతింటి కల కోసం 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మొదటి విడతలో మంజూరు చేసిందని అన్నారు. ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఉంటుందని, నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇండ్ల పథకం కొనసాగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు రాలేదని ఎవ్వరు అధైర్య పడవద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందజేస్తామన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందించిందని మంత్రి తెలిపారు. రైతు భరోసా పథకం క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి 10 వేల నుంచి 12 వేల రూపాయలకు పెంచి, రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. ఎన్నో కార్యక్రమాలు అమలుచేసి, అర్హులకు అందజేస్తున్నామని, ఇంకనూ చేయాల్సివుందని, ప్రభుత్వానికి అండగా నిలవాలని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా, విజ్ఞప్తి మేరకు మంత్రి, సత్తుపల్లి నియోజకవర్గానికి మరో 1500 ఇండ్లు అదనంగా ఇచ్చారన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి క్రింద 200 యూనిట్ల ఉచిత కరంట్, క్రొత్త రేషన్ కార్డుల జారీ, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ, రైతు ఋణమా, రైతు భీమా, రైతు భరోసా, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు, 500 రూపాయల బోనస్ ప్రభుత్వం ఇస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఎంతో పారదర్శకంగా అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, పెనుబల్లి మండల తహసీల్దార్ నారాయణ మూర్తి, ఎంపిడివో అన్నపూర్ణ, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా జరిగే పోరాటాలలో ప్రజలు భాగస్వాములు కావాలి.

-స్మార్ట్ మీటర్లు రద్దు చేయకపోతే మరో బషీర్బాగ్ ఉద్యమం తప్పదు.
- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య.



తిరుపతి, జూలై 17(వుదయం ప్రతినిధి): రాష్ట్రంలో విద్యుత్ బాలలకు వ్యతిరేకంగా స్మార్ట్ మీటర్లు బిగించడానికి రద్దు చేసుకోవాలని కోరుతూ విద్యుత్ వారాలపై ప్రజావేదిక ఆధ్వర్యంలో దశలవారీగా జరిగే పోరాటాలలో ప్రజలు భాగస్వాములు కావాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య పిలుపునిచ్చారు గురువారం స్మార్ట్ మీటర్ల వద్దు ట్రూ ఆఫ్ చార్జీల రద్దు అనే అంశంపై యశోద నగర్ లోనే సిపిఎం కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు హరికృష్ణ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందారపు మురళి ఐఎఫ్టియు నాయకులు పి వెంకటరత్నం మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం ప్రజల పైన భారం మోపడానికి స్మార్ట్ మీటర్లు విధానాన్ని తీసుకొస్తూ సర్దుబాటు చార్జీల పేరుతో చార్జీల పేరుతో ప్రజలను నిలువైన దోపిడీ చేయడానికి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కోరుకుంటున్నాని విమర్శించారు అధికారంలో లేనప్పుడు ఇవ్వగలం పాదయాత్రలో నారా లోకేష్ జగన్ ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగలగొట్టండి అని పిలుపునిచ్చిన వారు నేడు యధాతిధిగా జగన్ ప్రభుత్వం లో ఉన్న విధానాల్ని అమలు చేయడానికి ఉత్సాహపడుతున్నారని దీని ద్వారా అదాని విద్యుత్ ఒప్పందాలను ముందుకు తీసుకోవడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. స్మార్ట్ మీటర్ల ద్వారా ప్రజలకు తీరని నష్టం జరగబోతున్నదన్నారు గతంలో విద్యుత్తు బిల్లులు పేపర్ రూపంలో వినియోగదారులకు అందితే ఒక రోజు రెండు రోజులు అటు ఇటు జరిగిన బిల్లులు కట్టుకొని విద్యుత్ వినియోగంతో ఉండేవారు కానీ స్మార్ట్ మీటర్ల వల్ల ఏ అర్ధరాత్రి కరెంటు పోతుందో ఎలాంటి ఇబ్బందులు ప్రజలు ఎదుర్కోవాల్సి ఉంటుందో అర్థం కావడం లేదన్నారు స్పాట్ మీటర్లు నేడు సెల్ఫోన్ రీఛార్జి లాంటిదని వారు గుర్తు చేశారు ఈ నెల నుంచి ఆగస్టు 5వ తేదీ వరకు దశలవారీగా వివిధ పద్ధతులలో వీధి గ్రామాల సమావేశాలు మండల సదస్సులు కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహిస్తున్నట్టు వారు తెలిపారు ఈ స్మార్ట్ మీటర్ల వద్దు ట్రూ ఆఫ్ చార్జీలు రద్దు చేసేంతవరకు పోరాటం ఆగదని హెచ్చరించారు స్మార్ట్ మీటర్లు రద్దు చేయకపోతే మరో బషీర్బాగ్ ఉద్యమానికి శ్రీకారం చుట్టాల్సి వస్తుందని చంద్రబాబు నాయుడు ప్రభుత్వాన్ని హెచ్చరించారు గతంలో బషీర్బాగ్ విద్యుత్తు పోరాటం వల్లనే చంద్రబాబు నాయుడు ఇంటికి పోయాడు అన్న విషయాన్ని వారు గుర్తు చేశారు. నరేంద్ర మోడీ అంబానీ అధానీల విధానాలను అమలు చేయడానికి జగన్ అయినా చంద్రబాబు నాయుడు అయినా పవన్ కళ్యాణ్ అయిన అంతా ఒకే తానులో పేలుకులని ప్రజా సమస్యలు కాకుండా కార్పొరేటర్ సమస్యల పరిష్కారానికే ప్రభుత్వాలు ఉన్నాయని కార్పొరేట్లకు ఊడిగం చేయడంలో చంద్రబాబు నాయుడు మొదటి వరుసలో ఉంటాడు అనడానికి ఇదే నిదర్శనం అన్నారు . ఈ సమావేశంలో సిపిఎం నగర కార్యదర్శి వేణు సిఐటియు నాయకులు ఎం సుబ్రహ్మణ్యం బుజ్జమ్మ శ్రీనివాసులు సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు లోకేష్ అరుణ ఆంధ్ర ప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి జే నాగరాజు హరిబాబు నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ మున్సిపాలిటీ పరిధిలో డ్రైవ్ క్లీనింగ్ శానిటేషన్ పనులు.

-డ్రైవ్ క్లీనింగ్ శానిటేషన్ పనుల విస్తృతంగా సందర్శన.
-జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్





జగిత్యాల జూలై 17 (వుదయం ప్రతినిధి) జగిత్యాల అర్బన్ మున్సిపాలిటీ పరిధిలో డ్రైవ్ క్లీనింగ్ శానిటేషన్ లో భాగంగా విస్తృతంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ గురువారం జగిత్యాల అర్బన్ లో ఎల్ ఎల్ గార్డెన్ వెనకాల 27వ వార్డు నాలా సమస్యల గురించి పరిశీలించారు వాటర్ సరిగా వెళ్తుందా లేదా ఇల్లీగల్ అక్రమ కట్టడాలు ఉన్నట్లయితే కోర్టు ద్వారా నోటీసులు జారీ చేయాలని నీటిపారుదల శాఖకు రెవెన్యూ శాఖ అధికారులకు ఆదేశించారు ధరూర్ క్యాంప్ రామాలయం దగ్గర మేజర్ జంక్షన్ నాలలు ఎప్పటికప్పుడు క్లీనింగ్ చేయాలి సూచించారు ధరూర్ కెనాల్ దగ్గర రోడ్ ప్రమోషన్ అయిన దానిని పరిశీలించి ఇరిగేషన్ అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ చింతకుంట చెరువు వాటర్ బయటకు వెళ్ళుట కొరకు నాలాలు రాజీవ్ చౌరస్తా కూడలిలో పరిశీలించారు డ్రైనేజీ లలో చెట్లు ముళ్ళ పొదలు వేస్టేజ్ ఎప్పటికప్పుడు క్లీనింగ్ గా ఉంచుకోవాలని అధికారులకు ఆదేశించారు జగిత్యాల మునిసిపాలిటీలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక కింద నగరంలో వ్యర్థ నివారణ డ్రెయిన్‌లు వాగులు ప్రభుత్వ భూముల శుభ్రపరిచే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అధికారులకు ఆదేశించారు రామాలయం పక్కన ఉన్న ప్రభుత్వ భూములు (18వ వార్డు) పెద్ద నాలా ఎస్సారెస్పీ కాలువ వద్ద (1వ వార్డు) శంకులపల్లి (14వ వార్డు) సోడా సెంటర్ ప్రాంతాల్లో ప్రధానంగా డ్రెయిన్‌లు వాగులు కలుషిత ప్రాంతాలను శుభ్రపరచడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ సూచించారు ఈ కార్యక్రమాలను డ్రైవ్ మోడ్‌లో తీసుకోవాలని మునిసిపల్ నీటిపారుదల రెవెన్యూ శాఖల మధ్య సమన్వయం కావాలని ఆదేశించారు ప్రైవేట్ భూముల యజమానులు తమ భూముల్లోని ముల్ల చెట్ల పొదలు తొలగించకపోతే జరిమానాలు విధించి ఆ మొత్తం డబ్బుతో శుభ్రత పనులు చేపట్టాలని కలెక్టర్ బి సత్యప్రసాద్ సూచించారు.

ఈ పనుల్లో అధికారులు అత్యంత చురుకుగా పాల్గొనాలని ప్రజలకు కనిపించేలా పర్యావరణ పరిశుభ్రత కనిపించాలన్నారు ఈ కార్యక్రమంలో కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ జగిత్యాల మున్సిపల్ కమిషనర్ స్పందన నీటిపారుదల శాఖ ఖాన్ జగిత్యాల అర్బన్ ఎమ్మార్వో రామ్మోహన్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ రవీందర్.

-ఒక మార్పు... అభివృద్ధికి మలుపు...



కోరుట్ల జూలై 17 (వుదయం ప్రతినిధి) ప్రభుత్వం చేపట్టిన వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గురువారం పట్టణంలోని పలు వార్డుల్లో పారిశుద్ధ్య పనులను కమిషనర్ రవీందర్ పరిశీలించారు పలు వార్డులలో తడి చెత్త పొడి చెత్త హానికార చెత్త వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందివ్వాలని కోరారు వానాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు కాలువల్లో పేరుకు పోయిన చెత్త వ్యర్థాలను జేసీబీతో తొలగించారు కాలనీల్లో రోడ్ల పక్కన పెరిగిన ముళ్ల పొదలు పిచ్చి మొక్కలను సిబ్బందిచే తొలగించి శుభ్రం చేపించారు రోడ్లపై అక్కడక్కడ నిలువ ఉన్న నీరుని తొలగించి భవన నిర్మాణాల నుంచి వచ్చే వ్యర్థాలతో పూడ్చడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ జవాన్లు వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు

# వ్యక్తిని కిడ్నాప్ చేసి, దాడి చేసిన ఘటనలో ముగ్గురు అరెస్ట్




కొత్తగూడ జులై 17 (వుదయం ప్రతినిధి ): వ్యక్తిని కిడ్నాప్ చేసి దాడి చేసిన ఘటనలో ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపారు. మహబూబాబాద్ జిల్లాలోని కేసముద్రం మండలం మర్రి తండాకు చెందిన వాంకుడోతూ సునీల్ ఈనెల 14న పై చదువుల నిమిత్తం కొత్తగూడ జూనియర్ కళాశాలలో ఇంటర్ మెమో కోసం రావడం జరిగింది. మేము కోసం కళాశాలకు వెళ్లగా ప్రిన్సిపాల్ మరుసటి రోజు తెల్లారి ఇస్తానని చెప్పడం జరిగింది. దాంతో తిరిగి వెంటనే వచ్చి బాయ్స్ హాస్టల్ వద్ద నిల్చొని ఉండగా ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి బైకు ఆపి, ఫోన్ కావాలంటూ మా నాన్నకు ఫోన్ చేస్తానని ఫోన్ అడగగా ఫోన్ ఇచ్చాడు, తర్వాత మరొక వ్యక్తి బైక్ పై నుండి దిగి బ్యాగు లాక్కుంటాడు. నీకు మొబైల్ మరియు బ్యాగు కావాలంటే మాతో రావాలని అతన్ని బ్లాక్మెయిల్ కు గురి చేసి బెదిరించి తమ టూవిలర్ పై ఎక్కించుకొని మండలంలోని పెగడపల్లి గ్రామ శివారులోని అడవిలోకి తీసుకువెళ్లి తన దగ్గర ఉన్న మొబైల్, నగదు, లాగేసుకొని తమకు డబ్బులు కావాలని బెదిరిస్తూ దాడికి దిగి తమకు ఇష్టం వచ్చిన రీతిలో కొట్టడం జరిగింది. దీంతో అదే ప్రాంతంలో మేకలు కాస్తున్న గొర్ల కాపరి గమనించి అక్కడికి వెళ్లే లోగా ముగ్గురు వ్యక్తులు అక్కడి నుండి పరారయ్యారు. దీంతో బాధితుడు సునీల్ అక్కడి నుండి పెగడపల్లి వరకు లిఫ్ట్ ద్వారా వచ్చి కొత్తగూడాకు చేరుకొని తమ తల్లిదండ్రులకు విషయాన్ని తెలియపరుచుతాడు. దీంతో తమ తల్లిదండ్రులు వచ్చి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా వెంటనే జిల్లా ఎస్పీ మరియు డీఎస్పీ ఆదేశాల వరకు గూడూరు సీఐ మరియు కొత్తగూడ గంగారం గూడూరు, స్టేషన్ ఎస్.ఐ సిబ్బందితో టీములుగా వీడి గాలించి ముగ్గురు వ్యక్తులను పోగుళ్లపెల్లి ఎక్స్ రోడ్, చర్చి వద్ద పట్టుకోవడం జరిగింది. పోలీసులు చెధించి పట్టుకున్న ముగ్గురు వ్యక్తులలో మండలంలోని పెగడపల్లి గ్రామానికి చెందిన మడిపల్లి వినయ్, తండ్రి / బాలయ్య, వయసు 21, చంద్రయ్య పేట నర్సంపేటకు చెందిన భోగి రఘు, తండ్రి /రవి, వయస్సు 20, భానోజు పేట నర్సంపేట ప్రాంతానికి చెందిన పెర్మండ్ల బాలాజీ , తండ్రి /రమేష్,వయస్సు 19 ఈ ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ చేసినట్టు గూడూరు సిఐ. సూర్య ప్రకాష్ తెలిపారు. ఆయన వెంట కొత్తగూడ ఎస్ఐ కుశకుమార్, గంగారం ఎస్సై రవికుమార్, గూడూరు ఎస్సై, గిరిధర్ రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నంగి దేవేందర్ రెడ్డి పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం.

-కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల జూలై 17 (వుదయం ప్రతినిధి) గల్ఫ్ ఎన్నారై అడ్వైజరీ బోర్డు సభ్యులు నంగి దేవేందర్ రెడ్డి పై బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అనుచరులు గురువారం దాడి చేసి కొట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు తెలిపారు స్థానిక పత్రిక విలేఖలతో జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ గల్ఫ్ దేశంలో మృతి చెందిన వారి కుటుంబీకులకు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదు లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తున్న విషయం తెలిసింది ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తన నియోజకవర్గంలో ఏ ఒక్కరికి కూడా గల్ఫ్ ఎన్ఆర్ఐ పాలసీ కింద డబ్బులు ఇవ్వలేదని అసత్య ఆరోపణలు చేయగా ఎన్నారై పాలసీ కమిటీ సభ్యులు నంగి దేవేందర్ రెడ్డి నియోజకవర్గంలో 18 మందికి ఈ పాలసీ కింద సాయం పొందిన వారి కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత్ రెడ్డి స్వగ్రామమైన వేల్పూర్ లోని వేముల ప్రశాంత్ రెడ్డి ఇంటికి బహిరంగ చర్చ కోసం వెళ్లగా స్థానిక ఎమ్మెల్యే అనుచరులు బిఆర్ఎస్ (టిఆర్ఎస్) గుండాలు ఆయనపై దాడి చేసి గాయపరిచారు దేవేందర్ రెడ్డి పై దాడి 15 లక్షల గల్ఫ్ కార్మికుల కుటుంబాలపై దాడి అని కృష్ణారావు తెలిపారు అధికారం కోల్పోవడంతో బిఆర్ఎస్ (టిఆర్ఎస్) ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పై అసత్యపు ఆరోపణలు చేసి లబ్ధి పొందాలని దురుద్దేశంతో గోబెల్స్ ప్రచారం చేస్తున్నాడని ఈ అబద్దపు ప్రచారాన్ని దేవేందర్ రెడ్డి తిప్పి కొట్టడంతో సైకోగా మారి దాడులకు పాల్పడుతున్నాడని అన్నారు ప్రభుత్వం ఈ దాడి పట్ల కఠినంగా వ్యవహరించి నిందితులను కఠినంగా శిక్షించాలని జువ్వాడి కృష్ణారావు కోరారు

# ప్రభుత్వ పాఠశాలలకు టీవీలు అందజేసిన దిక్సూచి ఫౌండేషన్



జన్నారం, జూలై 17(వుదయం విలేకరి) జన్నారం మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు దిక్సూచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎల్ఈడి టీవీలను అందజేశారు.గురువారం రోజున ఆ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు భూముల రంజిత్ కుమార్ ఆదేశాల మేరకు ఫౌండేషన్ సభ్యులు మండలంలోని కిష్టాపూర్, అక్కపల్లిగూడ ,చేరుకుగూడ, పోనకల్, కామన్ పల్లి,రెండ్లగూడ గ్రామాలలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు జన్నారం తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా గ్రామీణ ప్రాంతా విద్యార్థులకు కూడా విద్యను అందించాలని లక్ష్యంతో ఈ టీవీలను అందజేశామని అలాగే వీరికి ఆన్లైన్ ద్వారా క్లాసులు నిర్వహించడం జరుగుతుందని ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రంజిత్ కుమార్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి,ఎంఈఓ విజయ్ కుమార్, ఫౌండేషన్ సభ్యులు బండారు మారుతి రాజు, జక్కు రమేష్,అంకం మహేష్,గాజుల దేవేందర్, పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి రానున్న నేపథ్యంలో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు,

**నేడు కొల్లాపూర్ నియోజకవర్గంలో పెంటవెల్లి మండలం జటప్రోల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శంకుస్థాపన, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

నాగర్ కర్నూల్ జూలై 17(వుదయం ప్రతినిధి) రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాగర్కర్నూల్ జిల్లాలోని కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఈనెల 18వ తేదీన పలు అభివృద్ధి కార్యక్రమాలు, శంకుస్థాపనలు చేయనున్న నేపథ్యంలో అందుకు అవసరమైన ఏర్పాట్లను పూర్తి స్థాయిలో చేసినట్లు ఈ విషయంలో అధికారులకు అప్పగించిన బాధ్యతలను సమన్వయంతో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం ముఖ్యమంత్రి కొల్లాపూర్ నియోజకవర్గంలో పెంటవెల్లి మండలం జటప్రోల్లో, మదనగోపాల స్వామివారిని దర్శించుకుంటారు. అనంతరం సభస్థలికి చేరుకుని నూతన రేషన్ కార్డుల పంపిణీ, మహిళ సంఘాలకు రుణాలను అందజేయనున్నారు. కొత్త పనులకు శంకుస్థాపనలు, శ్రీకారం



చేయనున్న సందర్భంగా గురువారం జిల్లా కలెక్టర్ వెళ్ళి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పెంటవెల్లి మండలం జటప్రోల్లో నిర్వహించనున్న బహిరంగ సభకు సంబంధించి అవసరమైన ఏర్పాట్లను సైతం కలెక్టర్ సంతోష్ పరిశీలించి సభాస్థలి, మైక్, సౌండ్సిస్టమ్, మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు కూర్చునేందుకు అవసరమైన ఏర్పాట్లతో పాటు సభకు వచ్చే ప్రజలకు సంబంధించి బ్యారికేడ్స్, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు ముఖ్యమంత్రి సభాస్థలికి వచ్చేంత వరకు సాంస్కృతిక సారథులు, కళాకారులు పాటలు పాడేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాల్సిందిగా జిల్లా స్థాయి అధికారులకు అవసరమైన సలహాలు, సూచనలు చేశారు. అదే సమయంలో ముఖ్యమంత్రితో పాటు సభాస్థలిపై ఆసీనులయ్యే వారికి సంబంధించి ప్రొటోకాల్ తదితర వివరాలపై అధికారులతో కలెక్టర్ సంతోష్ చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ... శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కొల్లాపూర్ నియోజకవర్గంలో రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి పనులతో పాటు ఇప్పటికే పూర్తయిన పనులకు సంబంధించి ప్రారంభోత్సవాలు, నూతనంగా చేపట్టే అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారని ఇది ఎంతో ఆనందకరమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరయ్యే, ఈ కార్యక్రమానికి సంబంధించి గత ఐదు రోజుల నుంచే ఏర్పాట్లను మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు తాను స్వయంగా ఎప్పటికప్పుడు పరిశీలించడం జరుగుతుందని... అలాగే జిల్లా స్థాయి అధికారులకు సమన్వయం చేసుకుంటూ పనులు పూర్తి చేసినట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. దీంతో పాటు ముఖ్యమంత్రి వచ్చినప్పటి నుంచి శంకుస్థాపనలతో పాటు సభ విజయవంతంతంగా పూర్తయ్యేలా అన్ని రకాల చర్యలు తీసుకున్నామని ఈ విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఎంతో బాధ్యతాయుతంగా తమ విధులను నిర్వహిస్తున్నారని తెలిపారు.

# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



పెద్దవంగర, జులై 16 (వుదయం ప్రతినిధి): పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పెద్దవంగర మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 18 మంది లబ్దిదారులకు 6,15,700/ విలువ గల చెక్కులను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. పేద ప్రజలకు అవసరమైన కుటుంబాలకు ఈ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందించడం ఎంతో సంతోషకరమైన విషయం. ప్రతి ఒక్కరికి ప్రభుత్వంతో నేరుగా సహకారం అందించడానికి ఇది గొప్ప వేదికగా నిలుస్తోంది, అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్ , మండల బిసి సెల్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, మండల %ర్% సెల్ అధ్యక్షులు సీతారాం నాయక్, మండల సీనియర్ నాయకుడు తోటకూర శ్రీనివాస్, ఏఎంసి డైరెక్టర్ గోపాల్ నాయక్, మండల యూత్ ప్రధాన ఉపాధ్యక్షులు ఆవుల మహేష్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎరుకల సమ్మయ్య గౌడ్, విమల్ నాయక్, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు

# అమరుల ఆశయ సాధనకు కృషి చేయాలి: సిపిఐ నేతలు వెంకటేశ్వరరావు, ప్రకాష్ రావు



మధిర జూలై 17 (వుదయం ప్రతినిధి): ప్రజాసేవకు అంకితమై వారి కష్టాలు ఇబ్బందులు తీర్చేటందుకు ప్రజల పక్షాన భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) నిర్వహించిన అనేక ప్రజా ఉద్యమాల్లో పాల్గొని సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించే వ్యక్తి సీనియర్ కామ్రేడ్ అమరజీవి సంగేపు నరసింహారావు అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు,సిపిఐ జిల్లా సమితి సభ్యులు పెరుమాళ్ళపల్లి ప్రకాశరావు అన్నారు.ఈనెల 5న సంగేపు నరసింహారావు మృతి చెందగా గురువారం మున్సిపాలిటీ పరిధి మడుపల్లిలో నరసింహారావు సంస్మరణ సభ జరిగింది.ఈ కార్యక్రమానికి హాజరైన సిపిఐ నేతలు తాటి వెంకటేశ్వరరావు, పెరుమాళ్ళపల్లి ప్రకాష్ రావు ముందుగా నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ,మధిర ప్రాంతంలో సీపీఐ బలోపేతం కోసం ప్రజాప్రతినిధుల గెలుపు కోసం నిరంతరం నరసింహారావు కృషి చేశారన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన అనేక ఉద్యమాల్లో నరసింహారావు ముందు వరుసలో ఉండేవారని ఆయన ఆశయ సాధన కోసం ఈ ప్రాంత కమ్యూనిస్టులు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పంగా శేషగిరిరావు, తలారి రమేష్, శిలం వేరం శ్రీనివాసరావు,నీరుకొండ మురళి, కొండూరి నాగేశ్వరరావుతదితరులు పాల్గొన్నారు .

# రోడ్డు ప్రమాదంలో గొర్లఖాన్ దొడ్డి వాసి మృతి

అలంపూర్ జూలై 17 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా పుల్లూర్ టోల్ ప్లాజా సమీపంలో బుధవారం రాత్రి ఓ బైక్ , స్కూటీ ఢీకొన్నాయి. ఈ ఘటనలో గొర్లఖాన్ దొడ్డి వాసి రామాంజనేయులు(30) సంఘటన స్థలంలో మృతి చెందాడు. అదే గ్రామానికి చెందిన నర్సింహులకు, మరో బైక్ పై ఉన్న కర్నూల్ వాసులకు కూడా గాయాలయ్యాయి. గాయపడిన వారిని కర్నూల్ ఆసుపత్రికి తరలించారు. గొర్లఖాన్ దొడ్డికి చెందిన రామాంజనేయులు, నర్సింహులు పని నిమిత్తం ఇద్దరు కలిసి బైక్ పై కర్నూల్ కు వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో పుల్లూర్ టోల్ ప్లాజా సమీపంలో కర్నూల్ కు చెందిన టూ వీలర్ రాంగ్ రూట్ లో రావడంతో ఈ ఘటన చోటు చేసుకుందని స్థానికులు వెల్లడించారు.

## నాగార్జున సాగర్ జలాశయానికి స్వల్ప వరద

నాగార్జునసాగర్, జూలై 17(వుదయం ప్రతినిధి): నాగార్జున సాగర్ జలాశయానికి స్వల్ప వరద కొనసాగుతుంది. గురువారం ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో 66, 022 క్యూసెక్కులు ఉండగా ఔట్ ఫ్లో 1800క్యూసెక్కులు ఉంది. ఇక ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 590. 00 అడుగులకుగాను 559. 90 అడుగులు, పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312, 0450 టీఎంసీలకు గాను 232. 1418 టీఎంసీల నీటి నిల్వ ఉంది.

# పలువురిని పరమర్శించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దామెర రామ్ సుధాకర్

**-బాధితులకు ఆర్థిక సహాయం**



ధర్మపురి జులై 17(వుదయం విలేకరి):మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో గురువారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దామెర రామ్ సుధాకర్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో దూడ సతీష్ భార్య మృతి చెందగా సతీష్ కు వారి కూతురు కు తీవ్ర గాయాలు కాగా వారిని స్వగృహంలో కలిసి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి వారికి ఆర్థిక సాయం అందజేశారు.అదేవిధంగా మరో కుటుంబం రోడ్డు ప్రమాదంలో గాయాలు అయ్యి కోమాలోకి వెళ్లిన దూడ రాజన్న కుటుంబాన్ని పరామర్శించి అతనికి ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్ర మంలో మండల అధ్యక్షుడు కుమ్మరి .తిరుపతి, బెజ్జరపు.ల వన్,ఒరుగంటి.చంద్రశేఖర్ శ్రీధర్,అంజన్న, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఉత్పత్తి చేసిన విత్తనాలను కొనుగోలు చేయాలి

**జిల్లా కలెక్టర్ బి.ఎమ్.సంతోష్**





గద్వాల జులై 17 (వుదయం ప్రతినిధి)రైతులు ఉత్పత్తి చేసిన పత్తి విత్తనాన్ని పూర్తిగా కొనుగోలు చేయాలని, ఎలాంటి సమస్యలు రాకుండా విత్తన కంపెనీలు బాధ్యతతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తెలిపారు. గురువారం ఐడీఓసీ సమావేశ హాల్లో పత్తి విత్తన కొనుగులుపై వ్యవసాయ శాఖ అధికారులు, సీడ్ కంపెనీల ప్రతినిధులు, సీడ్ ఆర్గనైజర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని అధిక ప్రాధాన్యతను ఇస్తుందని, రైతులకు ఇబ్బంది కలగకుండా వారు పండించిన పత్తి విత్తనాలను కచ్చితంగా కొనుగోలు చేయాలని ఆదేశించారు. పత్తి విత్తనాలు జిల్లాలో ప్రధాన ఆదాయ మార్గమని జిల్లాలో 40 వేల ఎకరాల్లో రైతులు పత్తి విత్తన సాగు చేస్తున్నారని తెలిపారు. 35 కంపెనీల ద్వారా పంపిణీ చేసిన విత్తనాల ప్రకారంగా రైతులు పండించిన సీడ్ పత్తి విత్తనాలను వారికి లాభం చేకూరే విధంగా చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని సూచించారు. రైతుల అపోహలను తొలగించే విధంగా కంపెనీలు పండిన పూర్తి విత్తనాలను కొనుగోలు చేస్తున్నట్లు లిఖితపూర్వక హామీ పత్రం వెంటనే సమర్పించాలని ఆదేశించారు. రైతుల శ్రమను వృథా చేయకుండా వారు పండించిన పంట మొత్తాన్ని సీడ్ కంపెనీలు తప్పనిసరిగా కొనుగోలు చేయాలని ఆదేశించారు. గత రెండు రోజులుగా జిల్లాలో ఏర్పడిన సమస్యను పరిష్కరించే విధంగా పూర్తి సహకారం అందించాలని కంపెనీ ప్రతినిధులకు కలెక్టర్ సూచించారు. రైతుల హక్కులను కాపాడేందుకు జిల్లా యంత్రాంగం అంకితభావంతో పనిచేస్తోందని తెలిపారు. రైతులు ఎలాంటి అపోహాలను ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, గత రెండు రోజులుగా బింగి దొడ్డిలో నాలుగు గంటల పాటు రోడ్డుపై రైతుల ధర్నా వల్ల అనేక లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తాయని తెలిపారు. ఇలాంటి సమస్యలు మునుముందు జరగకుండా జాగ్రత్తలు వహించాలని లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

రైతులకు ఏవైనా సమస్యలు ఎదురైతే జిల్లా యంత్రాంగం, పోలీస్ శాఖకు ముందుగానే తెలియజేయాలన్నారు. గత 30 సంవత్సరాలుగా పాటించిన నిబంధనల ప్రకారం రైతుల పండించిన పత్తి విత్తనాలను కంపెనీ యజమానులు, విత్తన ఆర్గనైజర్లు కొనుగోలు చేసి సమస్య ఎ ్ రి ష ా ్ క ం ా ని క ి సహకరించాలన్నారు.అనంతరం ఐడీఓసీ కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతులకు అండగా నిలుస్తుందని, వారికి న్యాయం జరిగేలా ప్రతి సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈరోజు జరిగిన సంఘటనలపై అపోహాలు నమ్మరాదన్నారు. రైతులకు ఎటువంటి సమస్యలు తలెత్తిన జిల్లా యంత్రాంగానికి తెలియపరిచినట్లయితే తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సీడ్ కంపెనీలు, ఆర్గనైజర్లతో మాట్లాడి సీడ్ పత్తి రైతులు పండించిన చివరి గింజ వరకు కొనేలా కంపెనీల ప్రతినిధులను ఒప్పించడం జరిగిందన్నారు. వారి వద్ద నుండి ఈ మేరకు లిఖితపూర్వక హామీ పత్రం తీసుకోవడం జరిగిందన్నారు. అపోహాలను నమ్మవద్దని రైతులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ, వ్యవసాయ జాయింట్ డైరెక్టర్ సుచరిత, జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్,ఏ డి ఎ సంగీతలక్ష్మి, సీడ్ కంపెనీల ప్రతినిధులు, సీడ్ ఆర్గనైజర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ మేళా కు ప్రజల నుంచి మంచి స్పందన మున్సిపల్ కమిషనర్ బి నాగిరెడ్డి



నాగర్ కర్నూల్ జూలై 17 (వుదయం ప్రతినిధి) ఈనెల7నుంచి 17 వరకు మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన రెవెన్యూ మేళాకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని మున్సిపల్ కమిషనర్ బి. నాగిరెడ్డి శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు ఈ మేళలో 427 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని. వీటిలో నూతన ఇంటి నెంబర్ కొరకు - 197, అస్థి మార్పిడి - 130 , పేరు సవరణ - 46 , టాక్స్ రివిజన్ - 25 ఇతరులు-29. వీటిలో 105 దరఖాస్తులకు ప్రొసీడింగ్స్ జారీ చేయడం జరిగిందని తెలిపారు. మిగిలిన వారికి వచ్చే సోమవారం లోగా ప్రొసీడింగ్స్ జారీ చేయడం జరుగుతుందని అన్నారుజూలై 18 నుంచి 28 వరకు ట్రేడ్ లైసెన్స్ మరియు వాటర్,
టాక్స్ ఆన్లైన్ అప్డేషన్ చెల్లింపు ,సమస్యల కొరకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి సత్వర పరిష్కారం చేసేందుకు తగిన చర్యలు తీసుకు పడతాయని ఆయన తెలిపారు

# హైదరాబాద్లో ఇకపై పట్టపగలు కూడా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు

ఖైరతాబాద్, జూలై 17(వుదయం ప్రతినిధి): హైదరాబాద్లో మందుబాబుల కోసం పోలీసులు కఠిన నిర్ణయం తీసుకున్నారు. ఇకపై పగలు కూడా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించనున్నారు. ఇటీవల కొందరు స్కూల్ బస్సు డ్రైవర్లు ఉదయమే మద్యం సేవించి వాహనాలు నడిపినట్టు గుర్తించి, 24 గంటలూ తనిఖీలు చేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం రాత్రివేళల్లో వందల మందిని పోలీసులు పట్టుకుంటున్నారు.

## డిప్యూటీ కమిషనర్ రాజుకి కార్పొరేటర్ బన్నల శుభాకాంక్షలు

ఉప్పల్, జూలై 17(వుదయం ప్రతినిధి): చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన డిప్యూటీ కమిషనర్ రాజును శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డివిజన్ అభివృద్ధిలో సాయం చేయాలంటూ ఆయనను కోరారు.

## ఉప్పల్ సర్కిల్ కు నూతన డిప్యూటీ కమిషనర్ గా రాజు

ఎల్బీనగర్, జూలై 17(వుదయం ప్రతినిధి): ఉప్పల్ సర్కిల్ నూతన డిప్యూటీ కమిషనర్ రాజు గురువారం ఉదయం సైనిక్పూరి లోని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నివాసానికి వెళ్లి ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. వారు కొంతసేపు కలిసి మాట్లాడుతూ, సర్కిల్ సమస్యలు సహా వివిధ అంశాలపై చర్చించారు.

# ఎల్విఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో చిన్న పిల్లల వైద్య విభాగం ప్రారంభోత్సవం లో మాజీ ఎమ్మెల్యేలు సండ్ర, మెచ్చ



సత్తుపల్లి జులై 17 (వుదయం ప్రతినిధి) సత్తుపల్లి పట్టణంలోని వనమా వాసు ఎల్వీఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు చిన్న పిల్లల వైద్య విభాగా ప్రారంభంలో మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, మెచ్చ నాగేశ్వరరావు పాల్గొన్నారు . అనంతరం హాస్పటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. పరిసర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యేలు ను హాస్పటల్ యాజమాన్యం శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మాజీ గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, పట్టణ ప్రధాన కార్యదర్శి మల్లూరు అంకంరాజు, వల్లభనేని పవన్ పర్వతనేని వేణు, గంధ్ర రఘు, నడ్డి ఆనందరావు, మిద్దె శీను, అక్షింతల చంటి, పుచ్చ వెంకటేశ్వరరావు, జొన్నలగడ్డ కృష్ణ తదితరులున్నారు.

# డిఆర్డిఓ నరేష్ సేవలు అభినందనీయం

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి జులై 17(వుదయం ప్రతినిధి) డిఆర్డిఓ నరేష్ సేవలు అభినందనీయం %-% జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అని అన్నారు జిల్లాకు గత సంవత్సరం ఫిబ్రవరి 14న విధులలో చేరిన నరేష్ డిఆర్డీఓ విధుల నిర్వహణలో అమూల్యమైన సేవలు అందించారని అన్నారు. జగిత్యాల జిల్లాకు మే 28న వెళ్లిన సందర్భంలో గురువారం కలెక్టర్ కార్యాలయంలో నరేష్ను శాలువాతో సన్మానించి అభినందించారు.డిఆర్డిఓగా నరేష్ విధులు నిర్వర్తించిన కాలంలో ఉపాధిహామీ పథకం పనులు, మహిళా సంఘాలకు రుణాల పంపిణీ, ఇందిర మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటు, మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. అలాగే సరస్వతి పుష్కరాల నిర్వహణలో స్టాళ్లు ఏర్పాటు, గిరి వికాసం వంటి అభివృద్ధి కార్యక్రమాల్లో తనదైన శైలిలో చురుకుగా వ్యవహరించారని తెలిపారు. జిల్లా అభివృద్ధికి అందించిన సేవలకు నరేష్ను జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, పరిశ్రమల శాఖ జిఎం సిద్దార్థ, డిఆర్డీఓ బాలకృష్ణ, డిపిఆర్వో శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మెప్మా పిడి రాజేశ్వరి,డిఆర్డీఓ ఎస్బిఎం కో ఆర్డినేటర్ భాస్కర్, నాల్గవ తరగతి ఉద్యోగుల సంగం జిల్లా అధ్యక్షులు శంకరయ్య, స్వామి, ఉదయ్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## తెలుగు రాష్ట్రాల్లో గోల్డ్ రేట్స్




బంగారం కొనుగోలు చేసేవారికి తీపి కబురు. నేడు బంగారం ధరలు స్వల్పంగా తగ్గాయి. భారతదేశంలో బంగారినికి ఉన్న డిమాండ్ దేనికి ఉండదు. చాలా మంది ఎక్కువగా కొనుగోలు చేసే దానిలో బంగారమే ముందుంటుంది. మరీ ముఖ్యంగా మహిళలకు బంగారం చాలా ఇష్టం ఉంటుంది. అందుకే వారు ఏ చిన్న శుభ కార్యం జరిగినా సరే బంగారమే కొనుగోలు చేయాలి అనుకుంటారు. ఇక ప్రస్తుతం బంగారం ధరలు విపరీతంగా పెరుగుతూ లక్షకు చేరువ అవుతున్న విషయం తెలిసిందే. దీంతో సామాన్యులు బంగారం కొనుగోలు చేయడానికే భయపడుతున్న పరిస్థితులు నెలకొంటున్నాయి. కానీ నేడు ( గురువారం) బంగారం ధరలు అతి స్వల్పంగా తగ్గాయి. కాగా, మనం నేడు అంతర్జాతీయ మార్కెట్ ప్రకారం, తెలుగు రాష్ట్రల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర తులం రూ.99,270, 22 క్యారెట్ల బంగారం తులం రూ.90,990, 18 క్యారెట్ల బంగారం తులం రూ.74,450గా ఉంది. ఇక చెన్నైలో 24 క్యారెట్ల బంగారం ధర తులం రూ.99,270, 22 క్యారెట్ల బంగారం తులం రూ.90,990, 18 క్యారెట్ల బంగారం తులం రూ.74,450గా ఉంది. గుంటూరులో 24 క్యారెట్ల బంగారం ధర తులం రూ.99,270, 22 క్యారెట్ల బంగారం తులం రూ.90,990, 18 క్యారెట్ల బంగారం తులం రూ.74,450గా ఉంది. మిగతా అన్ని నగరాల్లోనూ దాదాపు ఇవే ధరలు కొనసాగుతున్నాయి. జూలై 17, 2025న 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.99,270 గా ఉండగా,22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.90,990గా ఉంది. జూలై 16, 2025 బుధ వారం (నిన్న)24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.99,780గా ఉండగా,నేడు రూ.10 తగ్గడంతో గోల్డ్ రేట్ రూ.99,270గా ఉంది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర నిన్న రూ.91,000గా ఉండగా, నేడు రూ.10 తగ్గడంతో గోల్డ్ రేట్ రూ.90,990గా ఉంది. ప్రముఖ నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే.. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.99,270 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.90,990 లుగా ఉంది. ఇక నేడు సిల్వర్ ధర స్వల్పంగా తగ్గింది. కిలో వెండి పై రూ.100 తగ్గడంతో కేజీ వెండి రూ.1,23,900గా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,270 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.90,990లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,23,900 లుగా ఉంది.వరంగల్ జిల్లాలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,270. 22 క్యారెట్ల ధర రూ.90,990లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,23,900లుగా ఉంది.




## స్వల్ప నష్టాల్లో స్టాక్‌మార్కెట్లు..

భారత్‌తో ఇండోనేసియా తరహా వాణిజ్యం ఒప్పందం చేసుకుంటామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొనడం మదుపర్లను కలవరపెడుతోంది. అలా అయితే దేశీయ తయారీ రంగానికి ఇబ్బందులు తప్పవని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అలాగే రష్యాతో వ్యాపారం చేస్తే వంద శాతం సుంకాలు విధిస్తామని భారత్, చైనాలకు నాటో దేశాలు హెచ్చరికలు చేయడం కూడా మర్కెట్లను కలవరపరుస్తోంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప నష్టాల్లో కదలాడుతున్నాయి. బుధవారం ముగింపు (82, 634)తో పోల్చుకుంటే గురువారం ఉదయం వంద పాయింట్లకు పైగా లాభంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత నష్టాల బాట పట్టింది. ఒక దశలో దాదాపు 100 పాయింట్లు కోల్పయి 82, 532 వద్ద కనిష్టానికి చేరింది. ప్రస్తుతం ఉదయం 10:00 గంటల సమయంలో సెన్సెక్స్ 69 పాయింట్ల నష్టంతో 82, 565 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 22 పాయింట్ల నష్టంతో 25, 189 వద్ద కొనసాగుతోంది. సెన్సెక్స్‌లో బ్లూ స్టార్, ఏంజెల్ వన్, ప్రెస్టీజ్ ఎస్టేట్, సోనా బీఎల్‌డబ్ల్యూ, కేఈఐ ఇండస్ట్రీస్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, యూనియన్ బ్యాంక్, మ్యాక్స్ ఫైనాన్సియల్, ఎల్‌టీఐ మైండ్ ట్రీ, ఇండియన్ బ్యాంక్ షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 5 పాయింట్ల స్వల్ప నష్టంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 73 పాయింట్ల నష్టంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 85.83గా ఉంది.

## మేక్ ఇన్ ఇండియాకు తూట్లు..!



కేంద్ర ప్రభుత్వం చేపట్టిన మేక్ ఇన్ ఇండియాకు అమెరికా తూట్లు పొడిచే ప్రయత్నంలో ఉంది. ఇప్పటికే దేశంలో మందగమనాన్ని ఎదుర్కొంటున్న తయారీ రంగం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చర్యలతో మరింత ఒత్తిడిని ఎదుర్కొనే సంకేతాలు కనబడుతున్నాయి. అమెరికా-భారత్ మధ్య జరుగుతున్న నాలుగు రోజుల వాణిజ్య చర్చలు గురువారం నాటితో ముగియనున్నాయి. ఆగస్టు 1 గడువు ముందు తాత్కాలిక ఒప్పందం కుదుర్చుకునే దిశగా చర్చలు వేగంగా సాగుతున్నాయి. జన్యు మార్పిడి విత్తనాలు, పాడి రంగం, స్టీల్, అల్యూమినియం, ఆటోమొబైల్ రంగాలు ఈ చర్చలలో కీలక అంశాలుగా ఉన్నాయి. ఈ చర్చల వివరాలను ఇరు దేశాలు చాలా రహస్యంగా ఉంచుతున్నాయి. భారత అధికారులు ఎలాంటి అంశాలను బయట పెట్టడం లేదు. ఈ సంప్రదింపుల్లో అమెరికా ఒత్తిడికి భారత్ తలొగ్గితే ముఖ్యంగా స్టీల్, ఫార్మా, ఆటో పరిశ్రమ రంగాలు సంక్షోభాన్ని ఎదుర్కోవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. యుఎస్‌లో పూర్తిగా తయారయిన విద్యుత్ వాహనాలు భారత్‌కు భారీగా దిగుమతి కానున్నాయి. దీంతో ఇక్కడి వాహన పరిశ్రమ గడ్డుకాలాన్ని ఎదుర్కొనే ప్రమాదం ఉంది. ఫార్మా రంగంపై యుఎస్ అధిక టారిఫ్‌లు విధిస్తే ఎగుమతులు తగ్గనున్నాయి. మరోవైపు స్టీల్ రంగంలో 50 శాతం టారిఫ్‌లు ఎగుమతులను దెబ్బతీయనున్నాయి. దీంతో భారత్‌లోని ఈ పరిశ్రమల్లో తయారీ తగ్గనుంది. స్టీల్ ఉత్పత్తులపై అధిక టారిఫ్‌ల వల్ల 2024-25లో ఆ రంగం ఎగుమతులు 2.8 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. ఈ టారిఫ్‌లను 20 శాతం కంటే తక్కువకు తగ్గించాలని భారత్ కోరుతోంది. మరోవైపు తనకు ఆకర్షణీయమైన ఒప్పందం కోసం అమెరికా అన్ని ఒత్తిడిలను చేస్తోందని సమాచారం. అమెరికా తన ఎలక్ట్రిక్ వాహనాల (ఇవి) కంపెనీలైన టెస్లా, ఫోర్డ్‌కోసం భారత మార్కెట్‌లో సులభమైన ప్రవేశం కోరుతోంది. ప్రస్తుతం వీటిపై ఉన్న 70-100 శాతం దిగుమతి సుంకాలను తగ్గించాలని డిమాండ్ చేస్తోంది. అదనంగా బ్యాటరీలు, సెమీకండక్టర్ తదితర ఆటో కాంపోనెంట్‌లపై 15-30 శాతం సుంకాలను తగ్గించాలని అడుగుతోంది. తక్కువ సుంకాలను విధిస్తే రెడీమేడ్ కార్లను భారత్‌కు ఎగుమతి చేయాలని యుఎస్ భావిస్తోంది. ఇందుకు టెస్లా కార్ల దిగుమతినే ముఖ్య ఉదాహరణ. కాగా.. భారత్ ఇక్కడి వాహనాల కంపెనీలకు మద్దతుగా మేక్ ఇన్ ఇండియా కార్యక్రమంలో భాగంగా స్థానిక ఉత్పత్తిని పెంచేలా ప్రోత్సాహాలను ఇస్తుంది. ఒక వేళ అమెరికా కంపెనీలకు సులభ మార్కెట్‌ను అనుమతిస్తే.. ఇక్కడి వాహన పరిశ్రమలు ఆర్థిక ఒత్తిడిలోకి జారుకునే ప్రమాదం ఉంది.

## ఎన్ఐఆర్ఎం- సిబీ మైనింగ్ మధ్య ఎంఓయూ

మైనింగ్, మౌలిక సదుపాయాల రంగంలో కంట్రోల్డ్ బ్లాస్టింగ్ టెక్నాలజీని ఉపయోగించేందుకు ఓ ముందడుగు పడింది. కేంద్ర ప్రభుత్వానికి చెందిన గనుల మంత్రిత్వశాఖ కింద పనిచేసే స్వతంత్ర పరిశోధన సంస్థ అయిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రాక్ మెకానిక్స్ (ఎన్ఐఆర్ఎం), సిబీ మైనింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రయివేట్ లిమిటెడ్ కలిసి దేశవ్యాప్తంగా ప్రాజెక్టులలో సహకరించుకోవడానికి ఒక ఎంఓయూ కుదుర్చుకున్నాయి. ఈ ఎంఓయూ మీద సిబీ సంస్థ వ్యవస్థాపకుడు, ఎండీ సిబీ లూకోస్, ఎన్ఐఆర్ఎం డైరెక్టర్ (అదనపు చార్జి) డాక్టర్ శ్రీపాద్ ఆర్ నాయక్ బుధవారం సంతకాలు చేశారు. ఈ రెండు సంస్థలకు ఉన్న సాంకేతిక నైపుణ్యంతో దేశవ్యాప్తంగా కీలకమైన ప్రాజెక్టులలో సురక్షితంగా, కచ్చితంగా, సరికొత్త సజనాత్మక పద్ధతుల్లో బ్లాస్టింగ్ పరిష్కారాలకు దారి చూపుతాయి. 2000 సంవత్సరంలో హైదరాబాద్ ప్రధాన కార్యాలయంగా ప్రారంభించిన సిబీ మైనింగ్ దేశంలో కంట్రోల్డ్ బ్లాస్టింగ్ విషయంలో నైపుణ్యం ఉన్న సంస్థల్లో ఒకటిగా మంచి గుర్తింపు పొందింది. జాతీయ రహదారులు, విద్యుత్ ప్రాజెక్టులు, మైనింగ్‌లో వ్యర్థాల తొలగింపు, ఉత్పత్తి పెంపుదల కోసం తవ్వకాలు, రాళ్ల బ్లాస్టింగ్ పనులను ఈ ఎన్ఐఆర్ఎం, సిబీ మైనింగ్ మధ్య ఒప్పందం ఈ ఒప్పందం సురక్షిత, ఖచ్చితమైన బ్లాస్టింగ్ పరిష్కారాలను అందించి, బొగ్గు తవ్వకాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధిని పెంచుతుందని ఆ సంస్థలు పేర్కొన్నాయి. ఈ ఒప్పందంపై సిబీ మైనింగ్ ఎండీ సిబీ లూకోస్, ఎన్ఐఆర్ఎం డైరెక్టర్ డాక్టర్ శ్రీపాద్ ఆర్. నాయక్ సంతకాలు చేశారు.




## కాకినాడ ఎల్ఎన్‌జీ టెర్మినల్ ప్రాజెక్టులో కదలిక



ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ వద్ద క్రౌన్ ఎల్ఎన్‌జీ హోల్డింగ్స్ లిమిటెడ్ కంపెనీ ఏర్పాటు చేసే ఎల్ఎన్‌జీ టెర్మినల్ ప్రాజెక్టుకు సంబంధించి మరో అడుగు ముందుకు పడింది. ఈ టెర్మినల్‌ను అనుసంధానం చేసన్తూ పైప్‌లైన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (పీఐఎల్) పైప్‌లైన్ ఏర్పాటు చేయనుంది. దీనికి సంబంధించిన అవగాహనా ఒప్పందం (ఎంఓయూ)పై ఇటీవల క్రౌన్ ఎల్ఎన్‌జీ హోల్డింగ్స్ సీఈఓ స్వపన్ కటారియా, పీఐఎల్ ఎండీ అఖిల్ మెహరోత్రా సంతకాలు చేశారు. క్రౌన్ ఎల్ఎన్‌జీ.. విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న ఎల్ఎన్‌జీని రీగ్యాసిఫికేషన్ చేసి దేశ ఉత్తర, పశ్చిమ ప్రాంతాల్లోని వినియోగదారులకు ఈ పైప్‌లైన్ ద్వారా సరఫరా చేస్తుంది. రూ.9,000 కోట్ల ప్రాజెక్టు: కాకినాడ ఎల్ఎన్‌జీ ప్లాంట్ కోసం క్రౌన్ ఎల్ఎన్‌జీ హోల్డింగ్స్ రూ.9,000 కోట్ల వరకు ఖర్చు చేయనుంది. వచ్చే ఏడాది నిర్మాణం ప్రారంభించి నాలుగేళ్లలో ప్రాజెక్టు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఏటా 72 లక్షల టన్నుల ఎల్ఎన్‌జీ దిగుమతి సామర్థ్యంతో ఏర్పాటు చేసే కాకినాడ ఎల్ఎన్‌జీ టెర్మినల్ కోసం కృష్ణ గోదావరి ఎల్ఎన్‌జీ టెర్మినల్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో ప్రత్యేక అనుబంధ కంపెనీని కూడా ఏర్పాటు చేసింది. కాగా ఎనర్జీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ట్రస్ట్ (ఇన్విట్).. స్పెషల్ పర్పస్ వెహికల్‌గా పీఐఎల్ ఉంది. ఈ సంస్థ గుజరాత్‌లోని బరూచ్ నుంచి కాకినాడ వరకు దాదాపు 1,400 కిలోమీటర్ల పైప్‌లైన్‌ను నిర్వహిస్తోంది. రిలయన్స్ ఇండస్ట్రీస్ సహా మరికొన్ని సంస్థలు ఇక్కడ క్షేత్రాల నుంచి సహజ వాయువును రవాణా చేసేందుకు ఈ పైప్‌లైన్‌ను ఉపయోగిస్తున్నాయి.

## క్రోమా భాగస్వామ్యంతో ఆఫ్‌లో

### విస్తరిస్తున్న డ్రీమ్ టెక్నాలజీ




డ్రీమ్ టెక్నాలజీ ఆఫ్ లైన్ ఉనికిని క్రోమా భాగస్వామ్యంతో ప్రకటించింది. అది మార్కెట్ లో దాని ఎదుగుదలకి సంబంధించిన ఒక ముఖ్యమైన అడుగు వేసింది. ఈ బలమైన డిమాండ్ ను అనుసరించి అమెజాన్ ఇండియా విజయంతో నిలకడతో విజయాన్ని సాధించాలని అనుకుంటుంది. ఈ బ్రాండ్ ఇప్పుడు తెలివైన శుభ్రత, గ్రూమింగ్ ఆధునీకరనలను నేరుగా వ్యక్తిగత రీటైల్ షాప్లలోకి తీసుకొని వస్తుంది. అది దాని ఉత్పత్తులను మరింత చేరువ చేస్తుంది. అది విస్తరిస్తూ వారి ఉత్పత్తులను భారత వినియోగదారులకు మరింత చేరువ చేస్తుంది. విస్తరణ ప్రణాళిక లో భాగంగా, డ్రీమ్ ఇండియా ఉత్పత్తుల రేంజ్ అనేది ఎంచుకున్న అన్ని క్రోమా స్టోర్స్ లో సుమారు 20ం నగరాల్లో మెట్రో లతో పాటు, టైర్ 1 & టైర్ 2 నగరాల్లో అందుబాటులో ఉంటుంది. ఈరోజు నుంచి మొదలుపెట్టి వినియోగదారులు "డ్రీమ్ జోన్" ని క్రోమా స్టోర్స్ ద్వార సందర్శించవచ్చు. మీరు డ్రీమ్ మెరుగైన, ఆధునిక ఉత్పత్తులను అనగా రోబోటిక్ వ్యాక్యూమ్లు, కార్డ్ లేని స్టిక్ వ్యాక్యూమ్, తడి - పొడి వ్యాక్యూమ్ లను, గ్రూమింగ్ ఉత్పత్తులను అందిస్తుంది. వినియోగదారులకు డ్రీమ్ ఆధునిక ఉత్పత్తుల ఎకో వ్యవస్థ ని అందించడం ద్వార, ఈ బ్రాండ్ గృహిణుల మనసులకు దెగ్గర వెళ్ళాలి అనుకుంటుంది. అది పనితీరుని మెరుగుపరుచుకోవడం లేదా లక్షణాలను అర్థం చేసుకోవడం అయినా సరే, వినియోగదారులు ఇప్పుడు డ్రీమ్ తెలివైన ఇంటి పరిష్కారాలను కొనుగోలు నిర్ణయం తీసుకునే ముందు అడిగి తెలుసుకోవచ్చు.

"అంతర్జాతీయంగా ఇండియా అనేది ఒక అత్యంత ఉత్తేజితకరమైన మార్కెట్. ఇండియాలో డ్రీమ్ యొక్క ప్రయాణంలో క్రోమాతో భాగస్వామ్యం అనేది చాలా ముఖ్యమైన మైలురాయి. మొదటిసారిగా వినియోగదారులు మా స్టోర్స్ కి వచ్చి మా ఉత్పత్తులను దెగ్గర నుంచ్చి అనుభూతి చెందవచ్చు.

# జాతీయం – అంతర్జాతీయం

## చైనా పర్యటనకు ప్రధాని మోడీ!



న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోడీ ఆగస్టులో చైనాకు వెళ్లనున్నారు. ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకూ చైనాలోని టియాంజిన్‌లో జరిగే షాంఘై సహకార సంస్థ(ఎన్‌సిఒ) సదస్సులో భారతదేశం తరపున ప్రధాని మోడీ హాజరయ్యే అవకాశం ఉంది. రష్యా అధినేత పుతిన్ ఇతర ప్రముఖ నేతలు హాజరయ్యే సమ్మిట్‌లో భారత ప్రధాని ప్రాతినిధ్యం కీలక పరిణామం కానుంది. 2019 తరువాత మోడీ చైనాకు వెళ్లడం ఇదే తొలిసారి అవుతుంది. 20 దేశాల నేతలు పాల్గొనే సదస్సు నేపథ్యంలోనే భారత్ చైనా ద్వైపాక్షిక సంబంధాల విషయం కూడా ప్రస్తావనకు వచ్చే వీలుంది. గల్వాన్ లోయ వివాదం ఇప్పుడు దలైలామా ఉదంతం ఇతర విషయాల దశలో ప్రధాని మోడీ చైనా పర్యటనకు వెళ్లడం కీలక పరిణామమే కానుంది. ప్రస్తుత అంతర్జాతీయ పరిణామాలు, ఉద్రిక్తతలు, ట్రంప్ సుంకాల మోతల దశలో షాంఘై సదస్సు కీలక అంతర్జాతీయ స్థాయి సమ్మేళనం అవుతుందని భావిస్తున్నారు. ప్రత్యేకించి ఆసియాలో పరస్పర సహకారం దిశలో చైనా బీ భారత్‌లు ముందుకు సాగేందుకు కూడా ఈ సమ్మిట్ ఓ వేదిక అవుతుందని భారత దౌత్యవర్గాలు విశ్లేషించాయి. చైనా పర్యటనకు ముందు ప్రధాని మోడీ జపాన్‌లో పర్యటిస్తారు. ఆగస్టులోనే ఈ పర్యటన ఉంది. ఆసియా దౌత్య రంగంలో ప్రధాని మోడీ చైనా జపాన్ పర్యటన పట్ల అంతర్జాతీయ ఆసక్తి ఏర్పడింది.

## రష్యాతో వ్యాపారం చేస్తే

### భారత్‌పై 100 శాతం సుంకం



ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధాన్ని ఆపేందుకు రష్యాను ఆర్థికంగా దెబ్బతీసేలా అమెరికా ప్రయత్నిస్తోంది. అందులో భాగంగా ఆ దేశంతో వ్యాపార సంబంధాలు కొనసాగిస్తున్న దేశాలపై సుంకాలు విధిస్తామని బెదిరింపులకు పాల్పడింది. ఈ క్రమంలో మాస్కో వ్యాపార సంబంధాలు కొనసాగిస్తే 100 శాతం సుంకం విధిస్తామని భారత్‌తో సహా చైనా దేశాలను నాటో హెచ్చరించింది. నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టె అమెరికా సెనెటర్లతో సమావేశమయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చైనా అధ్యక్షుడు, భారత ప్రధాని , బ్రెజిల్ అధ్యక్షుడు, ఎవరైనా రష్యాతో వ్యాపారం చేస్తూ వారి నుంచి చమురు, గ్యాస్ కొనుగోలు చేస్తే తీవ్రంగా పరిగణిస్తాం. ఆయా దేశాలపై 100 శాతం సుంకం విధిస్తాం. మాస్కో లోని ఆ వ్యక్తి (పుతిన్‌ను ఉద్దేశిస్తూ) శాంతి చర్చలకు రాకపోతే పరిస్థితి తీవ్రంగా ఉంటుంది. మా పరిణామాలు ఈ దేశాలనూ తీవ్రంగా దెబ్బతీస్తాయి. కాబట్టి పుతిన్‌కు వెంటనే ఫోన్ చేసి శాంతి చర్చలను సీరియస్‌గా తీసుకోవాలని ఒత్తిడి తీసుకురండి. లేకుంటే మూడు దేశాలకు భారీ ఎదురుదెబ్బలు తగులుతాయి." అని హెచ్చరికలు చేశారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడుట్రంప్ ఉక్రెయిన్‌కు ఎయిర్‌డిఫెన్స్‌లు మాత్రమే కాకుండా క్షిపణులు భారీగా సరఫరా చేయనున్నారని వెల్లడించారు. ఇక రష్యాపై ట్రంప్ తీసుకుంటున్న చర్యలను యూఎస్ రిపబ్లికన్ సెనేటర్‌థామ్ టిల్లిస్ ప్రశంసించారు. కానీ 50 రోజుల వరకు సమయం ఇవ్వడం తనను ఆందోళనకు గురి చేస్తుందన్నారు. ఈ సమయంలో పుతిన్ యుద్ధంలో గెలవడానికి ప్రయత్నిస్తారన్నారు. హత్యలు చేసి, మరింత భూభాగాన్ని కాజేసి, ఆ తర్వాత శాంతి చర్చలకు వచ్చేందుకు ముందుకొస్తారన్నారు. ఇదిలా ఉండగా, ఉక్రెయిన్ యుద్ధం ముగింపు వ్యవహారంలో రష్యా వైఖరిపై ట్రంప్ సీరియస్‌గా ఉన్నారు. ఈ సందర్భంగా యుద్ధం ముగింపునకు 50 రోజుల్లో ఒప్పందం కుదుర్చుకోకపోతే పెద్ద ఎత్తున టారిఫ్‌లు విధిస్తామని మాస్కోను హెచ్చరించారు. అయితే ఈ బెదిరింపులను రష్యా కొట్టి పారేసింది. అదనపు ఆంక్షలను ఎదుర్కొనేందుకు తాము సన్నద్ధంగా ఉన్నట్టు ఆ దేశ విదేశాంగ శాఖ మంత్రి సెర్గెయ్ లావ్రోవ్ పేర్కొన్నారు.

## జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హెూదా కల్పించాలి..

### మోడీకి ఖర్గే, రాహుల్ విజ్ఞప్తి



న్యూఢిల్లీ : జమ్మూ కశ్మీర్‌కు పూర్తి స్థాయి రాష్ట్ర హెూదా కల్పించాలని కాంగ్రెస్ నాయకులు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోడీకి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఓ లేఖ పంపించారు. ఇది హెూదా పునరుద్ధరణే అవుతుందని వివరించారు. 21 నుంచి ఆరంభమమయ్యే పార్లమెంట్ వర్షాకాల సమావేశాలలోనే కేంద్ర ప్రభుత్వం స్పందించాల్సి ఉంది. జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హెూదాసంపూర్ణ స్థాయిలో దక్కేలా చేసేందుకు తగు బిల్లు తీసుకువచ్చి, చట్టం రూపొందించాలని ఈ లేఖలో వీరిరువురు తెలిపారు. రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా ఖర్గే, లోక్‌సభలో విపక్ష నేతగా రాహుల్ ఉన్నారు. బుధవారం వారు పంపించిన లేఖ రాజకీయ వర్గాలలో ప్రాధాన్యతను సంతరించుకుంది. ఆర్టికల్ 370 రద్దు తరువాత జెకె స్వరూపం మారింది. కేంద్ర పాలిత ప్రాంతం అయింది. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాల్సి ఉంది. లడఖ్‌ను రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్‌లో చేర్చాలని కూడా ఈ లేఖలో తెలిపారు. ప్రధాని మోడీ ఈ విషయాలలో స్పందించాల్సి ఉందన్నారు. గడిచిన ఐదేళ్లుగా జమ్మూ కశ్మీర్ ప్రజలకు రాష్ట్ర హెూదా లేకుండా పోయింది. అక్కడి జనం ఆకాంక్షలకు అనుగుణంగా కేంద్రం స్పందించాల్సి ఉందని, జనాభిప్రాయం మేరకు ఇందుకోసం చట్టం తీసుకురావడమే ప్రధాన అంశం అవుతుందని తెలిపారు.

జమ్మూకశ్మీరీల డిమాండ్‌లో నిజాయితీ ఉంది. పైగా రాష్ట్రహెూదా చట్టబద్ధం. వారి రాజ్యాంగ , ప్రజాస్వామిక హక్కుగా రాష్ట్ర హెూదా ఉందని తెలిపారు. గతంలో కేంద్ర పాలిత ప్రాంతాలకు రాష్ట్రాల హెూదా కట్టబెట్టిన సందర్భాలు ఉన్నాయి. జమ్మూ కశ్మీర్ విషయంలో ఇందుకు విరుద్ధంగా జరిగిందిం.

స్వాతంత్ర్య భారతదేశంలో తొలిసారిగా ఓ ప్రాంతం రాష్ట్రప్రతిపత్తిని కుదించి కేంద్ర పాలిత ప్రాంతం (యుటి) చేసేశారని విమర్శించారు. ప్రధాని మోడీ పలు సార్లు రాష్ట్ర హెూదా కల్పించడం జరుగుతుందని చెప్పారని, 2024 మే 19న భువనేశ్వర్‌లో జరిగిన సభలో ఈ రాష్ట్ర హెూదా కల్పిస్తామని చెప్పారని, దీనిని తాము గుర్తు చేస్తున్నామని లేఖలో తెలిపారు.

## 'బ్లడ్ మనీకి అంగీకరించం..

### నిమిష ప్రియకు శిక్ష పడాల్సిందే'



కేరళ నర్సు నిమిష ప్రియ కేసులో తీవ్ర ఉత్కంఠ కొనసాగుతోంది. బుధవారం అమలు కావాల్సిన ఆమె మరణశిక్షను యెమెన్ ప్రభుత్వం తాత్కాలికంగా వాయిదా వేయడంతో కాస్త ఊరట లభించింది. అయితే మృతుడు తలాల్ అదిబ్ మెహది కుటుంబం మాత్రం ఆమెకు శిక్ష పడాల్సిందేనని పట్టుబడుతోంది. నేరానికి క్షమాపణ ఉండదని మృతుడు సోదరుడు అబ్దుల్ ఫత్తా మెహది స్పష్టం చేశారు. ఆమెకు శిక్షపడాల్సిందేనని, బ్లడ్ మనీకి అంగీకరించబోమని వెల్లడించారు. శిక్ష అమలు వాయిదా అనంతరం అతడు ఫేస్‌బుక్‌లో పోస్టు పెట్టారు. "మధ్యవర్తిత్వం, సయోధ్య కోసం ప్రస్తుతం జరుగుతోన్న ప్రయత్నాలు కొత్తవేమీ కావు. మాకు ఎలాంటి ఆశ్చర్యాన్ని కలిగించడం లేదు. అలాగే మేం ఎదుర్కొన్న ఒత్తిళ్లు మా అభిప్రాయాన్ని మార్చవు. ఈ వాయిదాను మేం ఊహించలేదు. డబ్బుతో మనిషి ప్రాణానికి వెలకట్టలేం. మాకు న్యాయం దక్కాల్సిందే'' అని అర్థం వచ్చేలా పోస్టులో రాసుకొచ్చారు. అలాగే దోషిని బాధితురాలిగా చిత్రీకరించే ప్రయత్నం చేయొద్దని వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా నిమిష మరణశిక్ష వాయిదా పడిన విషయాన్ని భారత విదేశీ వ్యవహారాల శాఖ మంగళవారం ప్రకటించింది. యెమెన్ జైలు అధికారులతోపాటు ప్రాసిక్యూషన్ కార్యాలయంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్టు తెలిపింది.

నిమిష, బాధిత కుటుంబాలు పరస్పర అంగీకారానికి వచ్చి కేసును పరిష్కరించుకునేందుకు మరింత సమయం ఇవ్వాలని గత కొన్ని రోజులుగా యెమెన్ ప్రభుత్వాన్ని భారత్ కోరుతోంది.

## రౌడీషీటర్ హత్యకేసులో బిజెపి ఎమ్మెల్యే అరెస్టు




బెంగళూరు : మంగళవారం రాత్రి భారతీనగర్‌లో రౌడీషీటర్ శివప్రకాష్ అలియాస్ బిక్లుశివును కారులో వచ్చిన ఆగంతకులు హత్య చేశారు. శివప్రకాష్ తల్లి ఎదుటే ఈ హత్య జరిగింది. మృతుడి తల్లి ఫిర్యాదుపై బీజేపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి భారతి బసవరాజ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. శివప్రకాష్ తల్లి విజయలక్ష్మి తన ఫిర్యాదులో ఎనిమిది నుంచి తొమ్మిది మంది ఇనుపరాడ్లతో తన కుమారుడిని చావ బాదారని, శివప్రకాష్ స్నేహితుడు అడ్డుకోవడానికి ప్రయత్నించగా అతడిపై కూడా దాడి చేశారని ఆరోపించింది. తాను గట్టిగా అరవగానే చుట్టూ ఉన్న జనం వచ్చారని,హంతకులు తెల్లని స్కార్పియో వాహనం, టూవీలర్‌పై పరారయ్యారని పేర్కొంది. వారిని చూస్తే తాను గుర్తు పడతానని ఆమె పోలీసులకు చెప్పింది. డిజిపి డి దేవరాజ్, జాయింట్ కమిషనర్ రమేష్ బనోథ్, సంఘటన ప్రదేశాన్ని పరిశీలించారు. నిందితులు బసవరాజ్‌తోపాటు జగదీష్ , కిరన్, విమల్ , అనిల్ తదితరులపై పోలీసులు కేసు నమోదు చేశారు.బసవరాజ్‌ను ఎఫ్ఐఆర్‌లో ఐదో నిందితునిగా నమోదు చేశారు. ఫిబ్రవరి 11న కిటానూర్ లోని శివప్రకాష్ ఆస్తిని జగదీష్, కిరణ్ ఆక్రమించుకున్నారు. అక్కడ ఉన్న ఇద్దరు మహిళా సెక్యూరిటీ గార్డులను తరిమికొట్టారు. నిందితులు తన కుమారుడికి ఫోన్ చేసి బెదిరించేవారని విజయలక్ష్మి ఆరోపించింది.

## గాజాలో ఆహార కేంద్రం వద్ద తొక్కిసలాట

దక్షిణ గాజాలో జీహెచ్‌ఎఫ్ ఆహారం పంపిణీ చేస్తున్న కేంద్రాల వద్ద తాజాగా జరిగిన మారణహెూమంలో 21మంది పాలస్తీనియన్లు మరణించారు. వీరిలో చాలామంది తొక్కిసలాటలోనే చనిపోయినట్టు తెలుస్తోంది. ఖాన్ యూనిస్ నగరంలోని రేషన్ సెంటర్ వద్ద బుధవారం ఉదయం ఈ సంఘటన చోటు చేసుకుంది. సాయుధులైన ఆందోళనకారులే ఈ సంఘటనకు బాధ్యులని జీహెచ్‌ఎఫ్ చేసిన ఆరోపణలను గాజా ఆరోగ్య శాఖ తీవ్రంగా ఖండించింది. జీహెచ్‌ఎఫ్ కేంద్రం వద్ద బుధవారం 21మంది పాలస్తీనియన్లు మృతిచెందగా, వారిలో తొక్కిసలాట కారణంగా 15మంది చనిపోయారని,, ఆహారం కోసం వచ్చిన వారిపై బాష్పవాయు గోళాలను ప్రయోగించడంతో ఊపిరాడక ఉక్కిరిబిక్కిరై మరికొంతమంది చనిపోయారని గాజా ఆరోగ్య శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. మొదటిసారిగా ఆహార పంపిణీ కేంద్రాల వద్ద తొక్కిసలాటలో ఊపిరాడక మరణాలు సంభవించాయని ఆ ప్రకటన పేర్కొంది. అక్కడున్న గుంపుపై బాష్పవాయు గోళాలను ప్రయోగించడం తాము చూసినట్టు ప్రత్యక్ష సాక్షి తెలిపారు. దీంతో ఒక్కసారిగా గందరగోళ పరిస్థితులు నెలకొని తొక్కిసలాటకు దారితీసిందని చెప్పారు. ఆహారం కోసం సుదూర ప్రాంతాల నుంచి వ్యయ ప్రయాసలకోర్చి బాధితులు వచ్చారని, వారు వచ్చిన తర్వాత ఆహార కేంద్రం ప్రధాన గేటు కూడా మూసివేశారని, అది కూడా కొంత కారణమైందని నాజర్ ఆస్పత్రి వర్గాలు తెలిపాయి.

## ఇజ్రాయిల్ ఓ క్యాన్సర్ కణితి లాంటిది



అమెరికా, ఇజ్రాయిల్‌లపై ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇజ్రాయిల్ నేరాల్లో అమెరికా భాగస్వామి అని మండిపడ్డ ఆయన.. టెల్ అవీవ్ ఓ క్యాన్సర్ కణితి వంటిదన్నారు. వాషింగ్టన్ చెప్పుచేతల్లో నడుచుకుంటుందని ధ్వజమెత్తారు. ఇజ్రాయిల్‌తో కాల్పుల విరమణ ఒప్పందం జరిగి, అటు అమెరికాతో అణు చర్చలు జరపనున్న వేళ సుప్రీం లీడర్ ఈ విధంగా స్పందించారు. అమెరికా, ఇజ్రాయిల్‌తో గొప్పగా పోరాటం చేశామన్న సుప్రీం లీడర్.. మళ్లీ ఎలాంటి దాడులు జరిగినా దీటుగా ప్రతిస్పందించేందుకు ఇరాన్ సిద్ధంగా ఉందన్నారు. ఇటీవల 12 రోజుల పాటు జరిగిన యుద్ధంలో జోక్యం చేసుకున్న అమెరికా.. ఇరాన్‌లో అణు కేంద్రాలే లక్ష్యంగా దాడులు జరిపిన సంగతి తెలిసిందే. అదే సమయంలో ఇరాన్‌కు చెందిన అనేక మంది అణు శాస్త్రవేత్తలు, వందలాది మంది పౌరులను నెతన్యాహు సైన్యం అంతమొందించింది. మొత్తంగా దాదాపు 1060 మంది చనిపోయినట్టు అంచనా. వీటికి ప్రతిస్పందనగా ఇరాన్ కూడా ఇజ్రాయిల్‌పై డ్రోన్లు, క్షిపణులతో దాడులు జరిపింది. ఆ ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా దాడులు చేయడం, అనంతరం ఇజ్రాయిల్–ఇరాన్‌లు కాల్పుల విరమణకు అంగీకరించిన విషయం తెలిసిందే.

## అన్నదాత కోసం మరో కేంద్ర పథకం

న్యూఢిల్లీ : కేంద్ర క్యాబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. 'పీఎం ధన్ ధాన్య కృషి యోజన'కు ఆమోదం తెలిపింది. వ్యవసాయ, అనుబంధ రంగాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఏటా రూ. 24 వేల కోట్ల వ్యయంతో దేశ వ్యాప్తంగా 100 జిల్లాల్లో ఈ ప్రోగ్రామ్‌ని అమలు చేయనున్నారు. 202526 నుంచి ఆరేళ్ల కాలానికి 100 జిల్లాలను కవర్ చేసేలా దీన్ని చేపట్టనున్నారు. అలాగే పునరుత్పాదక ఇంధనంలో ఎన్‌టీపీసీకి రూ. 20 వేల కోట్ల పెట్టుబడులకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలాగే రోదసీలో 18 రోజులు గడిపి అనేక ప్రయోగాలను నిర్వహించి విజయవంతంగా భూమికి తిరిగి వచ్చిన వ్యోమగామి శుభాంశు శుక్లాను అభినందిస్తూ క్యాబినెట్ తీర్మానం చేసింది. కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలను కేంద్ర సమాచార ఐటీశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. వ్యవసాయ రంగంలో ఉత్పాదకతను పెంచడం, పంటల్లో వైవిధ్యీకరణ , స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం, పంటకోత తర్వాత గ్రామస్థాయిల్లో దిగుబడులను నిల్వ చేసేందుకు గోదాముల సదుపాయం, నీటిపారుదల సౌకర్యాలను మెరుగుపరచడం, రుణ లభ్యతను సులభతరం చేయడమే లక్ష్యంగా పీఎం ధన్‌ధాన్య కృషి యోజనను రూపొందించారు. ఈ కార్యక్రమం కోసం ఏటా రూ. 24 వేల కోట్ల వ్యయం చేయనున్నారు. మొత్తం 11 శాఖల్లో 36 పథకాలు , రాష్ట్రం లోని ఇతర పథకాలు, ప్రైవేటు రంగంతో స్థానిక భాగస్వామ్యం ద్వారా దీన్ని అమలు చేయనున్నారు. ఉత్పాదకత తక్కువగా ఉండటం, అన్ని రుతువుల్లోనూ పంట సాగుబడి చేయకపోవడం , రుణ లభ్యత అత్యంత తక్కువగా ఉండటం అనే మూడు కీలక సూచికల ఆధారంగా 100 జిల్లాలను గుర్తిస్తారు. ఈ పథకం సమర్థవంతంగా అమలు జరిగేలా పర్యవేక్షించేందుకు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయనున్నారు. ప్రతిధన్‌ధాన్య జిల్లాలో ఈ పథకం పురోగతిని 117 పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ల ద్వారా పర్యవేక్షిస్తారు. దీని ద్వారా ఏటా 1.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం కలిగే అవకాశం ఉన్నట్టు అంచనా.

## పెరుగుతున్న మహిళా ఐఏఎస్‌లు

న్యూఢిల్లీ : ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసుల (ఐఏఎస్)లో మహిళా అధికారుల ప్రాతినిధ్యం పెరుగుతోంది. గత సంవత్సరం అక్టోబరులో విడుదలైన డేటా ప్రకారం కేంద్ర ప్రభుత్వంలో 236 మంది జాయింట్ సెక్రటరీలు పనిచేస్తుండగా వారిలో 64 మంది%ూ%అంటే 27 శాతం మహిళలే ఉండడం గమనార్హం. గత నెలలో కేంద్ర ప్రభుత్వం 1994 బ్యాచ్ ఐఏఎస్ అధికారి అనురాధా ఠాకూర్‌ను ఆర్థిక వ్యవహారాల శాఖ (డీఈఏ) కార్యదర్శిగా నియమించింది. గతంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, ప్రణాళికా సంఘం మాజీ డిప్యూటీ ఛైర్మన్ మాంటెక్ సింగ్ అహ్లువాలియా వంటి నిపుణులు ఈ బాధ్యతను నిర్వర్తించారు. ఇప్పుడు తొలిసారిగా ఈ ఉన్నత స్థాయి పదవిని ఓ మహిళ నిర్వహిస్తున్నారు. అయితే ఠాకూర్ వంటి వ్యక్తులు ఈ రోజులలో చాలా అరుదుగానే ఉంటారు. కేంద్రంలో ప్రస్తుతం ఉన్న 90 మంది కార్యదర్శులలో 16 మంది.. అంటే 18 శాతం మంది మాత్రమే మహిళలు. అయినప్పటికీ గతంతో పోలిస్తే ఈ సంఖ్య ఎక్కువగానే ఉన్నదని రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు గుర్తు చేశారు. 1982 బ్యాచ్‌కు చెందిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అరుణా శర్మ మాట్లాడుతూ అప్పట్లో మహిళా అధికారులు 10–12 శాతానికి మించి లేరని చెప్పారు. ఇప్పుడు ఆరోగ్యం, కార్పొరేట్ వ్యవహారాలు, వినియోగ వ్యవహారాలు, సిబ్బంది–శిక్షణ విభాగం, జల వనరులు, న్యాయ వ్యవహారాలు వంటి కీలకమైన పరిపాలనా విభాగాలకు మహిళా కార్యదర్శులే నేతృత్వం వహిస్తున్నారు.

## అలస్కాలో భారీ భూకంపం..

అలస్కా రాష్ట్రంలోని ఆలూషియన్ ద్వీపకల్పం సమీపంలో భారీ భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 7.3 నమోదైనట్లు యుఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది. ఈ భూకంప కేంద్రం శాండ్ పాయింట్‌కు దక్షిణంగా 54 మైళ్ల (87 కిలోమీటర్లు) దూరంలో.. ఎపిసెంటర్ 12.5 నుండి 20.1 కిలోమీటర్ల లోతులో ఉన్నట్లు యుఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది. ఈ భారీ భూకంపం సంభవించిన వెంటనే, దక్షిణ అలస్కా, అలస్కా ద్వీపకల్పంలోని కోడియాక్, కోల్డ్ బే, హెూమర్ వంటి ప్రాంతాలకు సునామీ హెచ్చరిక జారీ చేశారు. ఈ హెచ్చరిక 700 మైళ్ల సుదీర్ఘ తీరప్రాంతంలో, కెన్నెడీ ఎంట్రన్స్ (హెూమర్‌కు 40 మైళ్ల దక్షిణపశ్చిమం) నుండి యునిమాక్ పాస్ (ఉనలస్కాకు 80 మైళ్ల ఈశాన్యం) వరకు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. నేషనల్ సునామీ వార్నింగ్ సెంటర్ ఈ హెచ్చరికను కొన్ని గంటల తర్వాత సునామీ అడ్వైజరీగా డౌన్‌గ్రేడ్ చేసింది.

## బోయింగ్ ఇంధన స్విచ్చుల్లో ఎలాంటి సమస్యల్లేవ్

అహ్మదాబాద్ విమాన దుర్ఘటన తర్వాత విమానాల భద్రతపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈనేపథ్యంలో బోయింగ్ విమానాల్లో ఇంధన స్విచ్చులపై తనిఖీ చేపట్టాలని అన్ని విమానయాన సంస్థలకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) గత సోమవారం ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 21 నాటికి నిర్దిష్ట బోయింగ్ విమాన నమూనాల ఫ్యుయల్ కంట్రోల్ స్వీచ్ (%ఖీజూ%)ను తనిఖీ చేయాలని ఆదేశించింది. ఈమేరకు తనిఖీలు చేపట్టిన ఎయిరిండియా, తాము నడుపుతున్న బోయింగ్ విమానాల ఇంధన స్విచ్ఛులలో ఎలాంటి సమస్యలు లేవని వెల్లడించింది.

మెయింటనెన్స్ షెడ్యూల్‌లో భాగంగా బోయింగ్ 787–8 విమానంలో కంట్రోల్ మాడ్యూల్‌లను మార్చినట్టు పేర్కొంది. "బోయింగ్ నిర్వహణ షెడ్యూల్ ప్రకారం మా అన్ని బోయింగ్ 787–8 విమానాలు థ్రోటెల్ కంట్రోల్ మాడ్యూల్ (%ుజవీ%) రిప్లేస్‌మెంట్ చేశాం. ఎఫ్‌సీఎస్ ఈ మాడ్యూల్‌లో భాగం" అని ఎయిర్ ఇండియా అధికారి ఒకరు తెలిపారు. వారాంతంలో మా ఇంజనీరింగ్ బృందం మా బోయింగ్ 787 విమానాలన్నింటిలోనూ ఎఫ్‌సీఎస్ లాకింగ్ మెకానిజంపై ముందు జాగ్రత్త తనిఖీలను ప్రారంభించింది. తనిఖీలు పూర్తయ్యాయి. ఎటువంటి సమస్యలు బయటపడలేదు" అని అధికారి పేర్కొన్నారు. అంతకుముందు, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్‌లోని దాదాపు మొత్తం బోయింగ్ 737 మాక్స్ విమానాలను కూడా తనిఖీ చేశామని, ఎటువంటి సమస్యలు లేవని ఆ అధికారి తెలిపారు.

## పాకిస్థాన్‌లో భారీ వర్షాలు, వరదలు..

పాకిస్థాన్‌లో భారీ వర్షాలతోపాటు వరదలు ముంచెత్తుతున్నాయి. వర్షాల సంబంధిత సంఘటనల కారణంగా గత 24 గంటల్లో పంజాబ్ ప్రావిన్స్‌లో 24 మంది ప్రాణాలు కోల్పోయారు. 150 మంది గాయపడ్డారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా మృతుల సంఖ్య ఇప్పటికి 140 కు పెరిగింది. గత రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా లాహెూర్, పంజాబ్ లోని కొన్ని జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయని, గురువారం వరకు ఇవి కొనసాగుతాయని అధికారులు చెప్పారు. లాహెూర్‌లో పిడుగు పడి ఇళ్ల పైకప్పులు కూలిన మూడు సంఘటనల్లో 12 మంది చనిపోయారు.

వీరిలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు ఉన్నారు. థోకర్ నియాజ్ బెయిగ్ ఏరియాలో ఈ సంఘటన జరిగింది. ఫైసలాబాద్‌లో ముగ్గురు, పాక్‌పట్టమ్‌లో ఒకామె, ఇద్దరు పిల్లలు చనిపోయారు. షేక్‌పుర, భక్కర్, బాహవలినగర్, షక్కోట్‌ల్లో ఒక్కొక్కరు వంతున ఒకారోలో ఇద్దరు ఇళ్లు కూలి చనిపోయారు. మంగళవారం నేషనల్ డైసాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ (ఎన్‌డిఎంఎ) వర్షాల వల్ల కలిగే నష్టాలను అంచనా వేసింది. జూన్ 26 నుంచి ఈ సంఘటనల్లో 116 మంది చనిపోయారని తెలిపింది. పంజాబ్ ముఖ్యమంత్రి మర్యం నవాజ్ మృతుల కుటుంబాలకు తీవ్ర సంతాపం తెలిపారు. సహాయ కార్యక్రమాలు సరిగ్గా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

# చక్కని ఆరోగ్యం

## మైగ్రేన్ సమస్యతో ఇబ్బంది పడుతున్నారా..

డబ్బు డబ్బు అంటూ డబ్బు సంపాదన కోసం నేటి మనిషి అల్లాడుతున్నాడు కానీ.. వాస్తవంగా చెప్పాలంటే.. ప్రపంచంలో అత్యంత ధనవంతుడు ఎవరంటే ఆరోగ్యంగా జీవించే వ్యక్తి అని చెప్పవచ్చు. అందుకనే మన పెద్దలు ఆరోగ్యమే మహా భాగ్యం అని చెప్పారు. అయితే ప్రస్తుతం మనిషి జీవనశైలిలో వచ్చిన అనేక మార్పులతో రకరకాల వ్యాధుల బారిన పడుతున్నారు. అటువంటి వ్యాధులలో ఒకటి మైగ్రేన్. ఈ సమస్య తలెత్తినప్పుడు ఎన్ని రకాల మందులు తీసుకున్నా ఉపశమనం లభించదు. ఒత్తిడి లేదా నిరాశ, మైగ్రేన్ ఉండటం సాధారణం. ఈ మైగ్రేన్ ని తెలుగులో పార్శ్వపు నొప్పి అంటారు. సాధారణంగా తలలో ఒక పక్క తీవ్రమైన నొప్పి వస్తుంది. ఆ సమయంలో తలపై ఎవరో కొడుతున్నట్లు, లేదా సూదులతో గుచ్చుతున్నట్లు ఉంటుంది. అందుకనే మైగ్రేన్ బారిన పడిన వారు పడే బాధ గురించి ఎంత చెప్పినా తక్కువే అంటారు. అప్పుడు వైద్యుడి సలహా మేరకు వెంటనే చికిత్స తీసుకుంటారు. ఇది తాత్కాలికంగా ఉపశమనం ఇస్తుంది. అయితే ఇంట్లో కొన్ని పద్ధతులను ప్రయత్నించడం ద్వారా కూడా మైగ్రేన్ నుంచి ఉపశమనం పొందవచ్చని మీకు తెలుసా.. మైగ్రేన్ కేవలం తలనొప్పి అని ప్రజలు అనుకుంటారు.. అయితే చీజదీ× నివేదిక ప్రకారం.. ఇది మెదడులోని వివిధ భాగాలలో తీవ్రమైన నొప్పిని కలిగించే నాడీ సంబంధిత రుగ్మత. తలలో సగం భాగంలో నొప్పి ఈ ఆరోగ్య సమస్య అంటే మైగ్రేన్ అతిపెద్ద లక్షణం అని చెబుతారు. ఎవరికైనా మైగ్రేన్ వస్తే తలనొప్పి మాత్రమే కాదు వికారం, వాంతులు, చూడటంలో, మాట్లాడటంలో ఇబ్బంది పడతాడు. మైగ్రేన్‌ను పూర్తిగా నిర్మూలించడం అంత సులభం కాదని అంటారు. అయితే తగిన మందులు లేదా పద్ధతులను ప్రయత్నించడం ద్వారా ఖచ్చితంగా ఈ సమస్య నుంచి ఉపశనం పొందవచ్చు. మైగ్రేన్ ప్రభావాన్ని తగ్గించాలంటే ఒత్తిడిని తగ్గించుకోవాలని నిపుణులు అంటున్నారు. దీనితో పాటు జీవనశైలిలో కూడా చాలా మార్పులు



చేసుకోవాలి. వేడి లేదా చల్లని కంప్రెస్ ఉపశమనం ఇస్తుంది. ఈ రెండు రకాల కంప్రెస్‌లు తలనొప్పికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయని నిరూపించబడ్డాయి. నుదిటిపై, గొంతు వెనుక కోల్డ్ కంప్రెస్‌ను అప్లై చేస్తే నొప్పి చాలా వరకు తగ్గుతుంది. మరోవైపు గొంతు, భుజంపై హాట్ కంప్రెస్‌ను అప్లై చేస్తే కండరాలను సడలిస్తుంది. మైగ్రేన్ నొప్పి నుంచి

మంచి ఉపశమనం కలిగిన అనుభూతి చెందుతారు. శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుకోండి శరీరంలో నీరు లేకపోయినా నాడీ సంబంధిత సమస్యలు వస్తాయని..

వాటిల్లో మైగ్రేన్ ఒకటి అని చాలా తక్కువ మందికి తెలుసు. శరీరంలో తగినంత నీరు లేకపోతే శరీరం ఆక్సిజన్ లేకపోవడంతో బాధపడాల్సి వస్తుందని చెబుతారు. దీనివల్ల మైగ్రేన్ లేదా ఇతర ఆరోగ్య సమస్యలు వస్తాయి. హెల్త్‌లైన్ ప్రకారం మనం రోజూ కనీసం 2.5 లీటర్లు లేదా 8 నుండి 10 గ్లాసుల నీరు త్రాగాలి. కొబ్బరి నీళ్ళు కూడా తాగవచ్చు. ఒత్తిడిని నిర్వహించడం నేర్చుకోండి ఒత్తిడి అనేది మైగ్రేన్‌కు ప్రధాన కారణం. ఒత్తిడిని తగ్గించుకునే విధానం చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. ప్రతిరోజూ యోగా లేదా ధ్యానం చేయడం వల్ల ఒత్తిడి నిర్వహణలో సహాయపడుతుందని మానసిక ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఒత్తిడిని నియంత్రించడం వల్ల అనేక ఇతర ప్రయోజనాలు ఉన్నాయి. వంధ్యత్వంతో బాధపడుతున్న వ్యక్తులు ఒత్తిడి నిర్వహణను తెలుసుకుంటే.. ఈ సమస్యను తక్కువ సమయంలోనే నయం చేసుకోవచ్చు. లేదా వంధ్యత్వాన్ని అధిగమించవచ్చు. తగినంత నిద్ర నిద్రకు.. మైగ్రేన్‌కు మధ్య అవినావభావ సంబంధం ఉంది

. ప్రతిరోజూ 7 నుంచి 9 గంటలు నిద్రపోతే చాలా వరకు మైగ్రేన్ సమస్యను నివారించవచ్చు. మంచి నిద్ర కోసం బెడ్ రూమ్ కి వెళ్లి ఫోన్‌ను దూరంగా పెట్టి.. లైట్లు ఆఫ్ చేయండి. పడుకునే ముందు గదిని సౌకర్యవంతంగా ఉంచుకోవడానికి ప్రయత్నించండి. తలనొప్పి నుంచి ఉపశమనం పొందేందుకు ఔషధాలు అల్లం వాడటం ద్వారా మైగ్రేన్ నుండి ఉపశమనం పొందవచ్చు. మైగ్రేన్ సమస్య బారిన పడినప్పు అల్లం టీ తయారు చేసుకుని త్రాగండి. దీనితో పాటు పిప్పరమింట్ ఆయిల్ కూడా ఉపయోగించవచ్చు. ఈ ఆయిల్ చల్లగా ఉంటుంది. దీన్ని నుదుటికి అప్లై చేయడం వల్ల నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. మైగ్రేన్ నివారించడానికి ఒత్తిడి లేకుండా ఉండటం చాలా ముఖ్యం. ఆరోగ్యకరమైన ఆహారం, జీవనశైలి ఈ సమస్య నుంచి ఉపశమనం కలిగిస్తుంది. ఈ 5 ఇంటి నివారణలు ఈ సమయంలో తలనొప్పి నుంచి చాలా వరకు ఉపశమనం కలిగిస్తాయి. అయితే ఈ పద్ధతులను ప్రయత్నించడంతో పాటు, నిపుణుడు లేదా వైద్యుడి సలహా తీసుకోవడం కూడా చాలా ముఖ్యం.



## చిలకడదుంప.. తింటే ఉండదు చింత

చిలకడ దుంప చాలా మంచిది. పెద్దల నుంచి పిల్లల వరకు అందరూ దీన్ని తినొచ్చు. ఇందులోని పీచు పదార్థం వల్ల.. ఉదర సమస్యలు దరిచేరవు. వీటీల్లోని పొటాషియం, మెగ్నీషియం బీపీని అదుపు చేస్తాయి. దీన్ని డైట్‌లో చేర్చుకుంటే ఐరన్ లోపాన్ని అధిగమించవచ్చు. చిలకడదుంపలు రుచికరమైనవే కాకుండా ఆరోగ్యానికి ఎంతో మేలైనవి. ఇవి పోషక విలువలతో నిండి ఉండటంతో శరీరానికి ఎనర్జీతో పాటు రోగ నిరోధక శక్తిని కూడా ఇస్తాయి. కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండటంతో శరీరానికి తక్షణ శక్తిని అందిస్తుంది. వ్యాయామం చేసే వారి కోసం ఇది మంచి ఆహారం. జీర్ణవ్యవస్థకు మేలు : చిలకడదుంపలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరిచి మలబద్ధకాన్ని నివారిస్తుంది. మధుమేహ నియంత్రణలో సహకారం: చిలకడదుంపలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండటంతో రక్తంలో చక్కెర స్థాయిని సమతుల్యం చేస్తుంది. విషపదార్థాల నివారణ : ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌కి విరుద్ధంగా పనిచేసి క్యాన్సర్ వంటి జబ్బులను నిరోధిస్తాడు. మెరుగైన కళ్ల ఆరోగ్యం : చిలకడదుంపలో బీటా–కెరోటిన్ అధికంగా ఉంటుంది. ఇది విటమిన్ ‌ఞాగా మారి కళ్ల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. రక్తపోటు నివారణ: ఇందులో ఉన్న పొటాషియం, మెగ్నీషియం రక్తపోటును నియంత్రించి హృదయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. చర్మం, జుట్టు ఆరోగ్యానికి తోడ్పాటు: విటమిన్ జ, విటమిన్ జు వంటి విటమిన్లు చర్మం మెరుస్తూ ఉండేందుకు, జుట్టు ఆరోగ్యంగా ఉండేందుకు సహాయపడతాయి. చిలకడదుంపలను మితంగా తీసుకోవడం ఉత్తమం. వాటిని ఆయిల్‌లో వేపితే పోషక విలువలు తగ్గిపోవచ్చు, కాబట్టి ఉడికించి లేదా స్టీమ్ చేసి తినడం మంచిది.

## ఈ దుంప తింటే అనారోగ్యం దూరం..

ప్రకృతిలో మనకు అనేక రకాల దుంపలు దొరుకుతున్నాయి. ఒక్కో దుంప ఒక్కో ప్రయోజనం ఉంటుంది. వాటిల్లో కంద దుంప ఒకటి. దీన్ని పులగంద అని కూడా పిలుస్తారు. ఎలిఫెంట్ ఫుట్ లేదా ఎలిఫెంట్ యామ్ అంటారు. దీంతో కంద పులుసు, వేపుడు, టమాటా కూర అంటూ అనేక రకాల కూరలు చేసుకొని తింటారు. ఈ దుంప పొట్టు తీసి బాగా కడిగి అప్పుడే వండాలి. 100 గ్రాముల ఉడకబెట్టిన కందలో చాలా తక్కువ మొత్తంలో క్యాలరీలు ఉండటం వల్ల ఆరోగ్యానికి లాభదాయకం. అలాగే ఇందులో పిండి పదార్థాలు, ఫైబర్, ప్రోటీన్లు, విటమిన్లు బి6, సి, బి9, బి1, బి2, బి3లతోపాటు పొటాషియం, మెగ్నీషియం, ఫాస్ఫరస్, ఐరన్, జింక్, కాపర్, మాంగనీస్, ఫ్లేవనాయిడ్స్, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు సమృద్ధిగా లభిస్తాయి. ఫైబర్ సమృద్ధిగా ఉండే కందను ఆహారంలో చేర్చుకొంటే జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అలాగే మలబద్దకం దూరం చేస్తుంది. ఇది ప్రీ బయోటిక్ ఆహారంగా కూడా పనిచేస్తుంది. దీన్ని తింటే మంచి బ్యాక్టీరియా వృద్ధి చెంది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీంతో అజీర్తి సమస్య ఉండదు. గ్యాస్ తగ్గిపోతుంది. పైల్స్ ఉన్నవారికి మేలు చేస్తుంది. జీర్ణాశయం, పేగుల్లో ఉండే అల్సర్లు కూడా నయమవుతాయి. కంద గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉన్నందున రక్తంలో షుగర్ స్థాయిలు పెరగవు.

ఇందులో ఉన్న ఆల్లన్‌టోయిన్ అనే సమ్మేళనం శరీరం ఇన్సులిన్‌ను మెరుగ్గా ఉపయోగించుకునేలా చేస్తుంది. దీంతో షుగర్ స్థాయిలు తగ్గి డయాబెటిస్ అదుపులో




ఉంటుంది. డయాబెటిస్ ఉన్నవారికి కంద ఎంతగానో మేలు చేస్తుంది. కందలో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. శరీరంలో సోడియం స్థాయిలను నిర్వహిస్తాయి.

దీంతో కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గడంతోపాటు రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ తగ్గుతుంది. హైబీపీ, గుండె జబ్బులు ఉన్నవారికి కంద ఎంతగానో మేలు చేస్తుంది. కందను పేరుకు దుంప అయినప్పటికీ క్యాలరీలు చాలా తక్కువగా ఉంటడంతో పాటు ఫైబర్ అధికంగా లబిస్తుంది. ఇది ఎక్కువ సేపు కడుపు నిండిన భావనతో ఉంటారు.

దీంతో తక్కువగా తినడం వల్ల బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. దీనిలో ఫ్లేవనాయిడ్స్ యాంటీ ఇన్ ఫ్లామేటరీ కారకాలుగా పనిచేస్తాయి. దీనివల్ల శరీరంలో వాపులు, నొప్పులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు చేస్తుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి, బీటా కెరోటిన్, ఫినోలిక్ సమ్మేళనాలు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలించి క్యాన్సర్, గుండె జబ్బులు నుంచి రక్షిస్తాయి. రోగ నిరోధక శక్తిని పెంచుతాయి.

## పుచ్చకాయ గింజలను పడేస్తున్నారా.?

పుచ్చకాయలను తిన్న వెంటనే దాదాపుగా అందరు కూడా విత్తనాలను పడేస్తారు. అయితే పుచ్చకాయల్లో ఉండే విత్తనాలతో కూడా ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు నిపుణులు. పుచ్చకాయ విత్తనాల్లో ఉన్న పప్పు తింటే అనేక లాభాలు కలుగుతాయి. పుచ్చ గింజల్లోని పప్పులో మనకి కావల్సిన అనేక ముఖ్యమైన పోషకాలు ఉన్నాయి. ఈ పప్పును తింటే పలు వ్యాధులు నయం అవుతాయి. ఒక గుప్పెడు పుచ్చ గింజల పప్పును తింటే సుమారుగా 150 క్యాలరీల మేర శక్తి లభిస్తుంది. అలాగే ఇవి తీసుకొంటే 14 గ్రాములు ఆరోగ్యకరమైన కొవ్వులు, 5 గ్రాములు పిండి పదార్థాలు, 3 గ్రాములు ఫైబర్, బి విటమిన్లు నియాసిన్, ఫోలేట్, థయామిన్, బి6, విటమిన్ ఇ, మెగ్నీషియం, ఐరన్, జింక్, ఫాస్ఫరస్, మాంగనీస్, కాపర్, పొటాషియం పుష్కలంగా లభిస్తాయి. పుచ్చ గింజల పప్పులో ప్రోటీన్లు అధికంగా ఉన్నందున నాన్ వెజ్ తినని వారికి ప్రోటీన్లకు మంచి మూలం. ఇవి కండరాల మరమ్మత్తు, నిర్మాణానికి ఎంతగానో సహాయపడతాయి. అలాగే కోల్పోయిన శక్తిని తిరిగి పొందడానికి కూడా ఉపయోగపడతాయి. కణజాల అభివృద్ధికి దోహదం పడతాయి. అలాగే కండరాలు ఆరోగ్యంగా ఉంటాయి. ఈ పప్పులో మోనో అన్‌శాచురేటెడ్, పాలీ



అన్‌శాచురేటెడ్ అనే ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రిస్తాయి. బీపీ సమస్య తగ్గుముఖం పడుతుంది. రక్త నాళాల్లో అడ్డంకులు తొలగి గుండె ఆరోగ్యంగా ఉంటుంది. దీని హార్ట్ ఎటాక్ రాదు. హైబీపీ ఉన్నవారికి ఈ పప్పు ఎంతగానో మేలు చేస్తుంది. బీపీని నియంత్రణలో ఉంచుతుంది. పుచ్చ గింజల పప్పులోని అధికంగా లభించే జింక్, ఐరన్, విటమిన్ ఇ రోగ నిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తాయి. ఇది శరీరం ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా రోగాలను దూరం చేస్తుంది. అలాగే గాయాలు, పుండ్లు కూడా త్వరగా నయం అవుతాయి. సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు, జ్వరం సమస్యలు కూడా తగ్గుతాయి. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. డయాబెటిస్ ఉన్నవారు కూడా పుచ్చ గింజల పప్పును రోజూ గుప్పెడు మోతాదులో తినవచ్చు. పుచ్చగింజల పప్పులో మెగ్నీషియం, ఫాస్ఫరస్, కాపర్ అధికంగా ఉన్నందున ఎముకల సాంద్రత పెరుగుతుంది. ఏదైన ప్రమాదంలో విరిగిన ఎముకలు ఇది తింటే త్వరగా అతుక్కుంటాయి. ఎముకలు దృఢంగా మారుతాయి. అలాగే వృద్ధాప్యంలో వచ్చే ఆర్థరైటిస్, ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల సంబంధ వ్యాధులు రాకుండా జాగ్రత్త పడవచ్చు. అందులో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థను మెరుగుపరిచి మలబద్దకం దూరం చేస్తుంది. ఇవి రాత్రంతా నీటిలో నానబెట్టి బ్రేక్ ఫాస్ట్‌లో తింటే శక్తి లభిస్తుంది. అలగే ఉత్సాహంగా, చురుగ్గా ఉంటారు.

## గుండె ఆరోగ్యం నుండి జుట్టు దాకా.. వీటిని తినడం అస్సలు మిస్ అవ్వకండి..!



కరివేపాకు కేవలం మనం వండుకునే కూరలకి రుచిని ఇవ్వడమే కాదు.. మన ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. ఇందులో ఎన్నో రకాల విటమిన్లు, ఖనిజాలు, అలాగే మన శరీరాన్ని కాపాడే యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మన శరీరానికి కావాల్సిన పోషకాలను అందిస్తాయి. కరివేపాకు మన వంటకాల్లో కేవలం సువాసన కోసం మాత్రమే కాదు.. ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పోషకాలు కూడా ఇందులో పుష్కలంగా ఉన్నాయి. వీటిలో విటమిన్లు ఞా, దీ, జ, జు, ఖ.. అలాగే ఐరన్, కాపర్, కాల్షియం, ఫాస్ఫరస్, ఫైబర్ వంటి ముఖ్యమైన పదార్థాలు ఉన్నాయి. ఇవి మన శరీరానికి సంపూర్ణ పోషణను అందిస్తాయి. హార్ట్ హెల్త్.. కరివేపాకు తినడం వల్ల చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గే ఛాన్స్ ఉంది. ఇది గుండెను హెల్తీగా ఉంచడంలో హెల్ప్ చేస్తుంది. జీర్ణశక్తి.. ఈ ఆకుల్లో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను బలోపేతం చేస్తుంది. పేగుల ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా.. పచ్చి ఆహారానికి సహాయకంగా ఉంటుంది. ఇమ్యూనిటీ బూస్ట్.. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరానికి రక్షణ కల్పించి వ్యాధులపై పోరాడే శక్తిని పెంచుతాయి. కళ్ళకు రక్షణ.. విటమిన్ ఞా సమృద్ధిగా ఉండే కరివేపాకు కళ్లకు మేలు చేస్తుంది. దీన్ని ప్రతిరోజూ తీసుకోవడం వల్ల చూపు బలంగా మారుతుంది. రక్తహీనతకు చెక్.. ఈ ఆకుల్లో ఐరన్, ఫోలిక్ యాసిడ్ ఉండటంతో రక్తంలో హీమోగ్లోబిన్ స్థాయిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. లంగ్స్ హెల్త్‌కు బెటర్.. యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు కలిగిన కరివేపాకు శ్వాసవ్యవస్థకు బలాన్నిస్తుంది. శ్వాస సంబంధిత ఇబ్బందులు తగ్గుతాయి. వెయిట్ లాస్ ఫ్రెండ్లీ.. కరివేపాకు తక్కువ క్యాలరీలతో ఉండటంతో బరువు తగ్గాలనుకునే వారి ఆహారంలో చేర్చడానికి చాలా మంచిది. హెయిర్ హెల్త్‌కు బెస్ట్.. బీటాకెరోటిన్, ప్రొటీన్లు, యాంటీ ఆక్సిడెంట్లు కలిగిన ఈ ఆకులు జుట్టును బలంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. స్కిన్ గ్లో.. కరివేపాకులో ఉన్న యాంటీ ఆక్సిడెంట్లు చర్మానికి కొత్త మెరుపును ఇస్తాయి. ముడతలు, పింపుల్స్ వంటి సమస్యలను తగ్గించగలవు.

# సినిమా



## రష్మిక 'గర్ల్‌ఫ్రెండ్' నుంచి తొలి పాట రిలీజ్

సాధారణంగా డ్యాన్స్ అనగానే గంతులు వేయడం లాంటి స్టెప్స్ చాలా వరకు ఉంటాయి. కానీ రష్మిక మాత్రం కాస్త డిఫరెంట్ సాంగ్‌లో కనిపించింది. డ్యాన్స్ కూడా అందుకు తగ్గట్లే ఉంది. ఈమె ప్రధాన పాత్రలో నటించిన 'ద గర్ల్ ఫ్రెండ్' మూవీ త్వరలో థియేటర్లలోకి రానుంది. ఈ క్రమంలోనే తొలి పాటని రిలీజ్ చేసి ప్రమోషన్స్ మొదలుపెట్టారు. 'నదివే' అంటూ సాగిన ఈ పాట.. ప్రేమ సాహిత్యం తరహాలో వెరైటీగా ఉంది. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో రష్మిక లీడ్ రోల్ కాగా, 'దసరా' ఫేమ్ దీక్షిత్ శెట్టి ఈమె సరసన నటిస్తున్నాడు. యానిమల్, పుష్ప 2, ఛావా తదితర సినిమాలతో పాన్ ఇండియా వైడ్ బ్లాక్ బస్టర్స్ అందుకున్న రష్మిక చేసిన లేడీ ఓరియెంటెడ్ మూవీ ఇది. అల్లు అరవింద్ నిర్మించారు. తాజాగా రిలీజ్ చేసిన పాట చూడటానికి వినటానికి బాగానే ఉంది. మూవీని సెప్టెంబరు 5న విడుదల చేయాలనే ఆలోచనలో నిర్మాతలు ఉన్నట్లు తెలుస్తోంది.

## బ్లాక్ డ్రెస్సులో శ్రద్ధా దాస్ అందాల విందు





## 'స్పిరిట్' కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నా

ఇంటర్నెట్ డెస్క్: ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు నటి త్రిప్తి డిమ్రి ఆమె నటించిన 'ధడక్ 2' ఆగస్టు 1న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన అప్‌కమింగ్ చిత్రాల గురించి పంచుకున్నారు. సందీప్ వంగా దర్శకత్వంలో తాను నటించిన 'స్పిరిట్' కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. "విభిన్నమైన కథల్లో నటించినప్పుడే నటిగా ఎదుగుదల ఉంటుంది. ఇండస్ట్రీలోని టాలెంటెడ్ డైరెక్టర్ల సినిమాల్లో నటించే అవకాశం రావడం గొప్ప బహుమతి. వేర్వేరు వ్యక్తులతో పనిచేయడం మంచి అనుభవం. వారి నుంచి ఎన్నో కొత్త విషయాలు నేర్చుకోవచ్చు. అవి కెరీర్‌కు ఎంతో ఉపయోగపడతాయి. నేను విశాల్ భరద్వాజ్ దర్శకత్వంలో ఓ సినిమాలో నటిస్తున్నాను. ఈ ఏడాదిలోనే అది విడుదల కానుంది. దానితో పాటు 'స్పిరిట్'లో నటిస్తున్నా. దీన్ని సందీప్ వంగా గొప్పగా తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రం విడుదల కోసం ఉత్సాహంగా ఉన్నాను. 'స్పిరిట్' ఓ అందమైన చిత్రం" అని త్రిప్తి తెలిపారు. జాన్వీ కపూర్ తొలి సినిమా 'ధడక్'. విజయవంతమైన ఈ రొమాంటిక్ ఫిల్మ్‌కు సీక్వెల్‌గా 'ధడక్ 2' రూపొందింది. అయితే ఈ సీక్వెల్‌లోనూ జాన్వీ నటిస్తారని అనుకున్నారు. అయితే ఆమెకు బదులుగా త్రిప్తిని తీసుకున్నారు దర్శకుడు. షాజియా ఇక్బాల్ దర్శకత్వంలో తెరకెక్కిన 'ధడక్'లో సిద్ధాంత్ చతుర్వేది సరసన త్రిప్తి కనిపించనున్నారు. ఇక ప్రభాస్ హీరోగా రానున్న 'స్పిరిట్' సినిమా కోసం సందీప్ వంగా మొదట దీపికా పదుకొణెను సంప్రదించినట్లు వార్తలు వచ్చాయి. తర్వాత కొన్ని రోజులకు ఈ ప్రాజెక్ట్‌లో త్రిప్తిని తీసుకుంటున్నట్లు టీమ్ ప్రకటించడం గమనార్హం.



## అవకాశాల వేటలో సక్సెస్‌ఫుల్ హీరోయిన్

ఒక్కోసారి సక్సెస్‌ఫుల్ నటి అని ముద్ర వేసుకున్నా అవకాశాలు ముఖం చాటేస్తుంటాయి. నటి ప్రియాంక మోహన్ పరిస్థితి ఇప్పుడు ఇలానే ఉంది. ఈ కన్నడ భామ మాతృభాషతో పాటు తెలుగు, తమిళం భాషల్లోనూ నటిస్తూ దక్షిణాది కథానాయకిగా పేరు తెచ్చుకున్నారు. ఈమె 2019లో కన్నడ చిత్రంతో కథానాయకిగా ఎంట్రీ ఇచ్చారు. ఆ తరువాత తెలుగులో నాని గ్యాంగ్‌లీడర్ చిత్రంలో నటించే అవకాశాన్ని అందుకున్నారు. ఆ చిత్రం ఓకే అనిపించుకుంది. ఆ తర్వాత తమిళంలో శివకార్తికేయన్‌కు జంటగా డాక్టర్, డాన్ చిత్రాల్లో వరుసగా నటించి మంచి విజయాన్ని అందుకున్నారు. అంతేకాకుండా గ్లామర్‌కు దూరంగా పక్కింటి అమ్మాయి ఇమేజ్‌ను సంపాదించుకున్నారు. ఇలా సూర్యతో ఎదర్కుమ్ తుణిందవన్ (ఈటీ), ధనుష్ సరసన కెప్టెన్ మిల్లర్ వంటి చిత్రాల్లో నటించి పాపులర్ అయ్యారు. ఆ మధ్య తెలుగులో నాని సరసన 'సరిపోదా శనివారం' చిత్రంలో నటించి మరో హిట్‌ను తన ఖాతాలో వేసుకున్నారు. అలాంటిది ఆ తరువాత అవకాశాలు కరువయ్యాయి. నటుడు ధనుష్ దర్శకత్వం వహించి నిర్మించిన 'జాబిలమ్మా నీకు అంత కోపమా' చిత్రంలో ప్రత్యేక పాటలో నటించారు. అంతే ఆ తరువాత తమిళంలో మరో అవకాశం రాలేదు. తెలుగులోనూ ఓజీ అనే ఒకే ఒక్క చిత్రం చేతిలో ఉంది. దీంతో మడి కట్టుకొని కూర్చుంటే ప్రయోజనం ఉండదని గ్రహించారో ఏమోగానీ గ్లామర్‌కు తెర రేపింది. తాజాగా వివిధ భంగిమల్లో ఫొటోలు తీయించుకుని సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసింది. అందులో కొన్ని బ్లాక్ అండ్ వైట్ ఫొటోలు చోటు చేసుకున్నాయి. ఈ ఫొటోలు ఇప్పుడు నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి.

## క్రైమ్ థ్రిల్లర్ 'ఆ గ్యాంగ్ రేపు 3' ట్రైలర్ రిలీజ్



వైరల్ షార్ట్ ఫిల్మ్ 'ఆ గ్యాంగ్ రేపు' సిరీస్ నుంచి మూడో భాగం, 'ఆ గ్యాంగ్ రేపు-3' ట్రైలర్ విడుదలైంది. ఇది త్వరలోనే ప్రముఖ ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. ఇంతకు ముందు 45 మిలియన్లకు పైగా వ్యూస్‌తో 'ఆ గ్యాంగ్ రేపు' వైరల్ అవగా, దానికి కొనసాగింపుగా వచ్చిన 'ఆ గ్యాంగ్ రేపు-2' కూడా విమర్శకుల ప్రశంసలు పొందింది. దర్శకుడు యోగి కుమార్ ఈ క్రైమ్ థ్రిల్లర్‌ను ఎంతో భావోద్వేగంగా, వాస్తవానికి దగ్గరగా, ప్రేక్షకుల హృదయాలకు హత్తుకునేలా తెరకెక్కించారు. గతంలో ఆయన దర్శకత్వం వహించిన తొలి ఫీచర్ ఫిల్మ్ 'లవ్ యూ టూ' కూడా ఓటీటీలో మంచి ఆదరణ పొందింది. 'ఆ గ్యాంగ్ రేపు-3'తో దర్శకుడిగా తనకు మరింత గుర్తింపు వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ చిత్రంలో నరేన్ అన్నసాగరం మరియు ప్రీతి సుందర్ హీరో హీరోయిన్లుగా నటించారు. సహచర ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నోక్షియస్ నాగ్స్ నిర్మించిన ఈ చిత్రానికి, నాని ఐనవెల్లి అందించిన హ్యాండ్ హెల్డ్ స్టైల్ సినిమాటోగ్రఫీ విజువల్స్‌ను మరింత ఆకర్షణీయంగా మార్చింది. కథన వేగం, మూడ్‌ను పక్కాగా నిలబెట్టిన ఎడిటర్ అనిల్ కుమార్ జల్లు ఎడిటింగ్, సినిమా టెన్షన్‌ను అద్భుతంగా పటిష్టం చేసింది. 2017లో మొదటి షార్ట్ ఫిల్మ్ అవార్డు గెలుచుకున్న, కన్నడ హిట్ 'షుగర్ ఫ్యాక్టరీ'కి సంగీతం అందించిన కబీర్ రఫీ అందించిన నేపథ్య సంగీతం ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది. స్ట్రీమింగ్ ప్లాట్‌ఫారమ్, విడుదల తేదీ త్వరలో ప్రకటించబడతాయి. ఈ సందర్భంగా జరిగిన పాత్రికేయుల సమావేశంలో నటుడు, కొరియోగ్రాఫర్ ఆటా సందీప్ మాట్లాడుతూ.. 'ఆ గ్యాంగ్ రేపు' షార్ట్ ఫిల్మ్‌గా వైరల్ అయ్యింది. దాని రెండో భాగంలో నేను నటించాను, అది కూడా బాగా హిట్టయ్యింది. 'ఆ గ్యాంగ్ రేపు 3' కోసం కూడా అడిగారు, కానీ నేను ఒప్పుకోలేదు. నేను కొరియోగ్రాఫర్‌గానే ఉండాలనుకుంటున్నాను. ఇంత బోల్డ్‌గా ఉన్న పాత్రను చేయాలనుకోలేదు. అందుకే ఈ సినిమా చేయలేదు. చాలా కారణాలతో ఈ సినిమా చేయలేదు. ఈ టీమ్‌తో నాకు చాలా మంచి స్నేహం ఉంది. ఫీచర్ ఫిలిం చేసి, కథ నచ్చి ఓటీటీ కోసం మంచి ప్యాషన్‌తో ఈ సినిమా చేశారు. ఈ ట్రైలర్ చాలా బోల్డ్‌గా ఉంది. నేడు సమాజంలో జరుగుతున్న పరిణామాలను కూడా ఈ సినిమాలో దర్శకుడు చర్చిస్తున్నాడు.

# నక్సల్స్‌కు ఛత్తీస్ ఘడ్ ఓపెన్ ఆఫర్

# సంసార జీవితం ఇస్తామని హామీ



**రాయ్ పూర్ :** నమ్మిన సిద్ధాంతం కోసం.. దోపిడీ లేని సమాజం కోసం.. నక్సల్స్ సంవత్సరాలుగా అజ్ఞాత జీవితాన్ని గడుపుతున్నారు. అడవుల్లో బతుకుతూ.. సభ్య సమాజంలో మార్పుకు కృషి చేస్తున్నారు. దీనికోసం ఎంచుకున్న వారి పోరాటం కొన్ని సందర్భాల్లో సత్ఫలితాలను.. మరి కొన్ని సందర్భాలలో దుష్ఫలితాలను ఇస్తోంది. వీటి గురించి చర్చ పక్కన పెడితే.. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను ఏరిపారేస్తోంది. ఇటీవలి కాలంలో మావోయిస్టు పార్టీకి చెందిన అగ్ర నాయకులను కేంద్ర బలగాలు మట్టు పెడుతున్నాయి. వరుస ఆపరేషన్లతో ఊపిరి ఆడకుండా చేస్తున్నాయి. ఇప్పటికే కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా కీలక ప్రకటన చేశారు. వచ్చే ఏడాది మార్చి నెలాఖరుకు నక్సల్స్ లేని దేశంగా భారత్ ను మార్చుతామని పేర్కొన్నారు. ఇది ఇలా ఉండగానే చత్తీస్ గడ్ ప్రభుత్వం సరికొత్త పథకానికి శ్రీకారం చుట్టింది..చత్తీస్ గడ్ ప్రభుత్వం నక్సలైట్లకు సంసార జీవిత యోగాన్ని కల్పించేందుకు ఒక కొత్త పథకానికి రంగం సిద్ధం చేసింది. అయితే సంసారపు జీవితానికి మావోయిస్టులు ఆకర్షితులవుతారా? తిరిగి జనజీవన స్రవంతిలోకి వస్తారా? అనే ప్రశ్నలకు సమాధానాలు లభించాల్సి ఉంది. సంసార జీవితానికి ఆకర్షితులు కాని వారంటూ ఉండరు.. ఎందుకంటే 1990లో తిప్పారపు రాములు అనే నక్సలైట్ వరంగల్ నగరాన్ని తన కంటిచూపుతో శాసించేవాడు. ఎంతోమందిని మట్టుపెట్టాడు. వరంగల్ జాయింట్ కలెక్టర్ ను చూస్తుండగానే కిడ్నాప్ చేశాడు. అయితే ఇతడిని హన్మకొండలోని గుడిమండల్ అనే ప్రాంతంలోని సుధా నగర్ ఏరియాలో పోలీసులు ఎన్కౌంటర్ చేశారు. సుధా నగర్ ఏరియాలో రాములు ఉన్న ఇల్లు ఓ మహిళకు చెందింది. ఆ మహిళతో అతడికి సన్నిహిత సంబంధం ఉంది. అతడికి ఉన్న ఈ వీక్నెస్ ను పోలీసులు గుర్తించి.. ఆమె ఇంటికి వచ్చేది కనిపెట్టి.. చివరికి లేపేశారు.1996లో ఉమ్మడి ఆదిలాబాద్ లో నస్పూర్ ఏరియాలో ఒక పెద్ద ఎన్కౌంటర్ జరిగింది. నాటి పీపుల్స్ వార్ గ్రూపుకు అనుబంధంగా ఉండే సింగరేణి కార్మిక సమాఖ్య అగ్ర నాయకుడు రమాకాంత్ అలియాస్ మాదిరెడ్డి సమ్మిరెడ్డి పోలీసులతో ఏకంగా 36 గంటల పాటు పోరాడాడు. నాడు అతడి చేతిలో సిఐ చక్రపాణి, ఇంకా చాలామంది కానిస్టేబుళు చనిపోయారు.. రమాకాంత్ అత్యంత తెలివిగా తప్పించుకోవడంతో.. ఒకానొక దశలో పోలీసులు ఏమీ చేయలేక చేతులెత్తేశారు. చివరికి రమాకాంత్ ఒక మహిళతో ఉన్నాడని తెలుసుకున్నారు. అతడు ఆమెతో ఉన్న ఇంటి పై కప్పుకు రంధ్రం చేసి.. అందులో నుంచి పెట్రోల్ పోశారు. నిప్పు అంటించి అంతం చేశారు. ఈ ఉదాహరణలు సంసార జీవితానికి దూరంగా ఉన్న అగ్రనేతల వీక్నెస్ పాయింట్లను బయటి ప్రపంచానికి తెలిసేలా చేశాయి.ఇప్పుడు మావోయిస్టులకు చత్తీస్ గడ్ ప్రభుత్వం ఓపెన్ ఆఫర్ ఇవ్వడంతో ఏం చేస్తారనేది చూడాల్సి ఉంది. మరోవైపు ఇటీవల కాలంలో ఆ రాష్ట్రంలో దొరికిపోతున్న మావోయిస్టులు పోలీసులు నిర్వహించిన ప్రెస్ మీట్ లలో సంచలన విషయాలు చెబుతున్నారు.. దళంలో ఆడవాళ్లకు రక్షణ లేకుండా పోతుందని.. అత్యాచారాలు నిరాటంకంగా జరుగుతున్నాయని మహిళా నేతలు చెబుతున్నారు. ఈ ప్రచారాన్ని మావోయిస్టు నేతలు ఖండిస్తున్నారు.. ఈ ప్రచారం ఎలా ఉన్నప్పటికీ.. సంసార జీవితాన్ని కోరుకొని మనిషి ఉండడు. సంసార జీవితానికి ఆకర్షితుడు కాని వ్యక్తి ఉండడు.. అలాంటప్పుడు చత్తీస్ గడ్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సత్ఫలితాలను ఇస్తుందని చెబుతున్నారు.ఇక ప్రస్తుతం చత్తీస్ గడ్ రాష్ట్ర విషయానికి వస్తే బస్తర్ జిల్లాలోని కాంకేర్ ప్రాంతంలో 2010లో దాదాపు ఆరడజను మంది నక్సలైట్లు వివాహానికంటే ముందు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించుకున్నారు. ఈ విషయాన్ని అక్కడ పోలీసులు గుర్తించారు. బస్తర్ పోలీసుల పరిశీలనలో 26 కేసులు వెలుగులోకి వచ్చాయి. అయితే ఇందులో 12 మందికి వైద్యుల పర్యవేక్షణలో తిరిగి సంసార జీవితాన్ని ప్రసాదించారు. మిగతా వారికి కూడా ఆ యోగాన్ని కల్పించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇది మాత్రమే కాకుండా లొంగిపోయే మావోయిస్టులకు గృహాలు.. వివాహాలు.. ఐవీఎఫ్ విధానంలో తల్లిదండ్రులయ్యే అవకాశాన్ని కల్పిస్తామని చత్తీస్ గడ్ హోం శాఖ మంత్రి విజయవర్మ ఇప్పటికే చెప్పడం గమనార్హం.

# నిమిష ప్రియ కేసులో ఎన్నెన్నో మలుపులు



**న్యూఢిల్లీ :** సినిమాలలో ఏవైనా నేరాలకు పాల్పడిన వారికి ఉరి శిక్షలు విధిస్తుంటారు.. ఒకవేళ చేయని నేరానికి కథానాయకుడు లేదా కథా నాయక పాల్పడితే చివరి క్షణం వరకు కథను నెట్టుకొస్తుంటారు. వారికి ఉరిశిక్ష అమలు చేసే క్రమంలో అప్పటికప్పుడు కీలక నిర్ణయం వెలువడుతుంది. చివరికి ఉరి శిక్ష రద్దు అవుతుంది..యెమెన్ దేశంలో ఉరిశిక్ష కరారైన నిమిషప్రియ విషయంలో కూడా ఇలాంటిదే ఏదైనా అద్భుతం జరుగుతుందని అందరూ అనుకున్నారు. కానీ అలాంటిదేమీ చోటు చేసుకోలేదుకేరళ రాష్ట్రానికి చెందిన నిమిషప్రియ ఇక్కడ నర్సింగ్ కోర్స్ చదువుకుంది. ఆ తర్వాత ఉన్నత ఉద్యోగం నిమిత్తం యెమెన్ దేశానికి వెళ్లిపోయింది. అక్కడ ఓ ఆసుపత్రిలో పనిచేస్తోంది. అంతా బాగుంటుందనుకుంటున్న తరుణంలో ఒక్కసారిగా ఆమె ఓ వ్యక్తి మరణానికి కారణం కావలసి వచ్చింది. ఆమె కావాలని చేసిందా? పొరపాటున జరిగిందా? అనే విషయాలను పక్కన పెడితే అక్కడ పోలీసులు ఆమెను అరెస్ట్ చేశారు. న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచారు. ఆమె ఆ నేరం చేసిందని పోలీసులు నిరూపించడంలో విజయవంతమయ్యారు. న్యాయ స్థానానికి కూడా కావలసింది సాక్ష్యాలు మాత్రమే కాబట్టి ఆమె ఒక వ్యక్తి మరణానికి కారణమైందని భావిస్తూ.. అక్కడి చట్టాల ప్రకారం మరణ దండన విధించింది.. దీంతో నిమిష ప్రియ రోజులు లెక్క పెట్టాల్సి వచ్చింది.నిమిష ప్రియను కాపాడేందుకు అనేక వ్యవస్థలు పనిచేయడం మొదలుపెట్టాయి. కేంద్ర ప్రభుత్వం యెమెన్ ప్రభుత్వ పెద్దలతో సంప్రదింపులు జరిపింది. అయినప్పటికీ అవి విజయవంతం కాలేదు. నిమిష ప్రియాను కాపాడేందుకు ఒక యాక్షన్ కౌన్సిల్ కూడా ఏర్పాటు అయింది. దానికి శామ్యూల్ జెరోన్ నాయకత్వం వహిస్తున్నాడు.. అతడు కూడా అనేక దఫాలుగా యెమెన్ ప్రభుత్వంతో చర్చలు జరిపాడు.. చనిపోయిన వ్యక్తి కుటుంబ సభ్యులతో కూడా మాట్లాడాడు. జరిగిన ఘటన బాధాకరమని.. తనవంతుగా పరిహారం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని.. క్షమాభిక్ష ప్రసాదిస్తే మిలియన్ డాలర్ల పరిహారాన్ని ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామంటూ అతడు తన సంసిద్ధతను వ్యక్తం చేశాడు. అయితే శామ్యూల్ చేసిన ప్రతిపాదనను చనిపోయిన వ్యక్తి కుటుంబ సభ్యులు ఆమోదించారా? లేదా? అనేది తెలియ రాలేదు.. దీంతో నిమిషప్రియకు ఉరి తప్పదు అనే వార్తలు రావడం మొదలైంది.న్యాయస్థానం వెలువరించిన తీర్పు ప్రకారం నిమిష ప్రియకు బుధవారం ఉరి శిక్ష అమలు చేయాలి. కానీ ఉరి శిక్షను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్టు యెమెన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కేంద్ర విదేశాంగ శాఖ జరుపుతున్న చర్చల వల్ల ఉరిశిక్ష వాయిదా పడిందని తెలుస్తోంది.. సోమవారం నిమిషప్రియ ఉరిశిక్ష పై సుప్రీంకోర్టులో ఒక పిటిషన్ దాఖలు చేయగా.. ఆ పిటిషన్ ను విచారించిన సుప్రీంకోర్టు.. కేంద్ర ప్రభుత్వాన్ని వివరణ అడిగింది.."ఇప్పటికే చేయాల్సింది మొత్తం చేసేసాం. నిమిష ప్రియ విషయంలో అనేక దఫాలుగా చర్చలు జరిగినప్పటికీ ముందడుగు పడలేదు. అక్కడ షరియా చట్టాలు అమలవుతుంటాయని" కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. అయితే అలా చెప్పిన ఒక్కరోజులోనే కేంద్ర విదేశాంగ శాఖ యెమెన్ ప్రభుత్వంతో నిరంతరం చర్చలు జరపడం వల్ల నిమిషప్రియ ఉరిశిక్ష వాయిదా పడింది.. అయితే ఈ ఉరిశిక్ష వాయిదా పడుతుందా.. లేకుంటే పూర్తిగా రద్దు అవుతుందా అనేది మరికొద్ది రోజుల్లో తేలుతుంది.

## గల్వాన్ ఘర్షణల తర్వాత తొలిసారి..

# చైనా పర్యటనకు మోదీ..!

**దిల్లీ:** లద్దాఖ్ సరిహద్దుల్లో సైనికుల మధ్య ఘర్షణతో భారత్–చైనా మధ్య స్తంభించిన దౌత్య సంబంధాలను పునరుద్ధరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ తరుణంలో ఓ కీలక పరిణామం చోటుచేసుకోనుంది. మరికొన్ని రోజుల్లో భారత ప్రధాని నరేంద్రమోదీ చైనా పర్యటనకు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. వచ్చే నెలలో జరిగే ఎస్‌సీఓ సదస్సుకు ప్రధాని హాజరుకానున్నట్లు సమాచారం. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఆగస్టు 31–సెప్టెంబరు 1 తేదీల్లో తియాంజిన్ వేదికగా షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్ శిఖరాగ్ర సదస్సు జరగనుంది. ఈ భేటీలో మోదీతో పాటు రష్యా అధినేత పుతిన్, ఇతర దేశాధినేతలు పాల్గొనున్నట్లు సమాచారం. బీజింగ్ పర్యటనలో భాగంగా చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ దేశాధినేతలిద్దరూ గతేడాది అక్టోబరులో రష్యాలో జరిగిన బ్రిక్స్ సదస్సు సందర్భంగా ముఖాముఖీగా సమావేశమైన సంగతి తెలిసిందే.



### భద్రత సవాళ్లకు దీటుగా ఎస్‌సీవో

2020 తర్వాత నుంచి మోదీ చైనాకు వెళ్లడం మళ్లీ ఇప్పుడే కానుంది. తొలిసారిగా 2015లో బీజింగ్‌కు వెళ్లిన భారత ప్రధాని.. ఇప్పటివరకు ఐదుసార్లు ఆ దేశంలో పర్యటించారు. అయితే, ఐదేళ్ల క్రితం తూర్పు లద్దాఖ్‌లోని గల్వాన్ లోయలో ఇరుదేశాల మధ్య సైనికుల ఘర్షణతో సంబంధాలు దెబ్బతిన్నాయి. వీటిని పునరుద్ధరించేందుకు ఇప్పుడు చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే ఇటీవల భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ చైనాలో పర్యటించి జిన్‌పింగ్‌తో భేటీ అయ్యారు. ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాల్లో ఇటీవలి పరిణామాల గురించి వీరివురూ చర్చించారు. అంతకుముందు ఎస్‌సీవో సభ్యదేశాల విదేశాంగ మంత్రుల సదస్సులో జైశంకర్ ప్రసంగిస్తూ.. ఉగ్రవాద సవాళ్లను ఎదుర్కొనే విషయంలో ఏమాత్రం రాజీ పడకూడదని గట్టిగా చెప్పారు. జమ్మూకశ్మీర్‌ను పర్యాటకంగా దెబ్బతీసి, మతపరమైన విభజన తెచ్చేందుకే పహల్గాంలో ఉగ్రవాదులు దాడి చేశారని.. పాక్, చైనా మంత్రుల సమక్షంలోనే తెలిపారు. సభ్యదేశాల ప్రాదేశిక సార్వభౌమత్వాన్ని అందరూ గౌరవించాల్సిందేనన్నారు.

## ఈ నెల 21 నుంచి
## పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు



ఈ నెల 21 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో ప్రభుత్వం ఎనిమిది కొత్త బిల్లులను పార్లమెంట్‌కు సమర్పించనున్నది. ఇందులో మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనకు సంబంధించిన బిల్లు సైతం ఉన్నది. మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను పొడిగించాలని ప్రభుత్వం పరిశీలిస్తోంది. ప్రస్తుతం ఈ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనను తొలగించే ఉద్దేశం కేంద్రానికి లేదని తెలుస్తోంది. ఈ ఏడాది ఫిబ్రవరి 13న మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించిన విషయం తెలిసిందే. రాష్ట్రపతి పాలన కోసం ప్రభుత్వం ప్రతి ఆరునెలలకోసారి పార్లమెంట్ ఆమోదం పొందాల్సి ఉంటుంది. ప్రస్తుతం రాష్ట్రపతి పాలన గడువు ఆగస్టు 13తో ముగియనున్నది. అలాగే పార్లమెంట్ సమావేశాల్లో ప్రభుత్వ మణిపూర్ వస్తువులు, సేవల పన్ను (సవరణ) బిల్లు 2025, పబ్లిక్ ట్రస్ట్ (నిబంధనల సవరణ) బిల్లు 2025, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (సవరణ) బిల్లు 2025, పన్ను చట్టాలు (సవరణ) బిల్లు 2025, జియో–హెరిటేజ్ సైట్స్ అండ్ జియో–రిమైన్లు (సంరక్షణ–నిర్వహణ) బిల్లు 2025, గనులు–క్వారీలు (అభివృద్ధి–నియంత్రణ) సవరణ బిల్లు 2025, జాతీయ క్రీడా పరిపాలన బిల్లు 2025, జాతీయ డోపింగ్ నిరోధక (సవరణ) బిల్లు 2025లను కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టి ఆమోదం పొందాలని చూస్తున్నది. దాంతో పాటు గోవా రాష్ట్ర శాసనసభ నియోజకవర్గాల్లో షెడ్యూల్డ్ తెగల ప్రాతినిధ్య పునర్వ్యవస్థీకరణ బిల్లు 2024, మర్చంట్ షిప్పింగ్ బిల్లు 2024, ఇండియన్ పోర్ట్స్ బిల్లు 2025, ఆదాయపు పన్ను బిల్లు 2025 కూడా లోక్‌సభలో ఆమోదం పొందే అవకాశాలున్నాయి. ఏప్రిల్ నెలలో ముగిసిన పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ఉభయ సభల్లో కేంద్రం 16 బిల్లులను ఆమోదించాయి. బడ్జెట్ సమావేశాల్లో గందరగోళం నెలకొన్న విషయం తెలిసిందే, కానీ, జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) నివేదిక సమర్పించిన తర్వాత.. వక్ఫ్ (సవరణ) బిల్లు 2025 ఆమోదం పొందింది.

## బెంగాలీల పట్ల బీజేపీ వైఖరికి సిగ్గుపడుతున్నా



**కోల్‌కతా:** బెంగాలీల పట్ల బీజేపీ వైఖరికి తాను సిగ్గుపడుతున్నానని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో బెంగాలీ మాట్లాడే ప్రజలపై జరుగుతున్న వేధింపులకు వ్యతిరేకంగా బుధవారం కోల్‌కతాలో భారీ నిరసన ర్యాలీ జరిగింది. సీఎం మమతా బెనర్జీ నేతృత్వంలో జరిగిన నిరసన ర్యాలీలో టీఎంసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ, ఆ పార్టీ సీనియర్ నేతలతోపాటు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాగా, ఈ సందర్భంగా మమతా బెనర్జీ ప్రసంగించారు. బెంగాలీ మాట్లాడే వారందరినీ బంగ్లాదేశీ రోహింగ్యాలు అని బీజేపీ పిలుస్తున్నదని విమర్శించారు. రోహింగ్యాలు మయన్మార్‌లో నివసిస్తారని తెలిపారు. పశ్చిమ బెంగాల్ పౌరులందరికీ సరైన గుర్తింపు కార్డులు, గుర్తింపు ఉన్నాయని అన్నారు. 'బెంగాల్ బయటకు వెళ్లిన కార్మికులు స్వయంగా వెళ్లలేదు. వారికి నైపుణ్యాలు ఉన్నందున వారిని నియమించారు. బెంగాలీ మాట్లాడే వారిని అరెస్టు చేసి జైలులో పెడుతున్నారు. ఎందుకు? పశ్చిమ బెంగాల్ భారతదేశంలో భాగం కాదా?' అని ప్రశ్నించారు. బెంగాలీల పట్ల బీజేపీ వైఖరికి తాను సిగ్గుపడుతున్నానని అన్నారు. మరోవైపు ఆ రాష్ట్రంలోని జిల్లాల్లో కూడా టీఎంసీ ఆధ్వర్యంలో ఇలాంటి నిరసన కార్యక్రమాలు జరిగాయి. ప్రధాని మోదీ పశ్చిమ బెంగాల్ పర్యటనకు ఒక రోజు ముందు ఈ నిరసనలు జరుగడం ప్రాధాన్యత సంతరించుకున్నది. బెంగాల్‌లో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరుగనుండటంతో రాజకీయాలు వేడెక్కుతున్నాయి.

## కోట్లలో మరణాలు..
## యాక్టివ్‌లోనే ఆధార్ కార్డులు

### వాటిలో కేవలం 10 శాతం కార్డులను మాత్రమే డీయాక్టివేట్ చేస్తున్నట్టు వెల్లడి



**ఢిల్లీ:** మన దేశంలో ఆధార్ కార్డుల విషయమై భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ సంచలన వ్యాఖ్యలు చేసింది. దేశంలో కోట్ల మంది చనిపోయినప్పటికీ వారి ఆధార్ కార్డులు యాక్టివ్‌గానే ఉన్నాయని ఉడాయ్ తెలిపింది. వాటిలో కేవలం 10 శాతం కార్డులను మాత్రమే డీయాక్టివేట్ చేస్తున్నట్టు వెల్లడించింది. దీని వల్ల ఆధార్ నంబర్లు దుర్వినియోగం అయ్యే అవకాశం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆధార్ కార్డుల విషయమై.. జాతీయ మీడియా 'ఇండియా టుడే' దాఖలు చేసిన సమాచార హక్కు దరఖాస్తు నేపథ్యంలో ఉడాయ్ సమాధానం ఇచ్చింది. ఈ క్రమంలో కీలక విషయాలను బయటపెట్టింది. ఈ సందర్భంగా ఉడాయ్.. దేశంలో గత 14 సంవత్సరాల్లో సుమారు 11.7 కోటి మంది మరణించినప్పటికీ కేవలం 1.15 కోట్ల ఆధార్ నంబర్లను మాత్రమే డీయాక్టివేట్ చేసిందని తెలిపింది. ఇది దేశ మరణాల రేటుతో పోలిస్తే చాలా తక్కువగా ఉంది. అయితే, సిటిజన్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ (సీఆర్ఎస్) డేటా ప్రకారం.. 2007 నుంచి 2019 వరకు సంవత్సరానికి సగటున 83.5 లక్షల మరణాలు చోటుచేసుకుంటున్నాయి. అయినప్పటికీ 10 శాతం కార్డులను మాత్రమే డీయాక్టివేట్ చేస్తున్నారు. ఈ ప్రక్రియ మరణ ధ్రువీకరణ పత్రం, కుటుంబ సభ్యులు ఇచ్చే సమాచారం ఆధారంగా జరుగుతుందని ఉడాయ్ వెల్లడించింది. ఇదే సమయంలో గత ఐదు సంవత్సరాల్లో సంవత్సరం వారీగా ఎన్ని ఆధార్ నంబర్లు మరణాల ఆధారంగా డీయాక్టివేట్ చేయబడ్డాయని ఆర్టీఐ ద్వారా అడిగినప్పుడు.. అటువంటి సమాచారం తమ వద్ద లేదు అని యూఐడీఏఐ సమాధానమిచ్చింది. డిసెంబర్ 31, 2024 నాటికి మరణాల ఆధారంగా మొత్తం 1.15 కోట్ల ఆధార్ నంబర్లు డీయాక్టివేట్ చేయబడ్డాయని మాత్రమే యూఐడీఏఐ తెలిపింది. ఈ అసమానత ఆధార్ వ్యవస్థలో మరణాల రిజిస్ట్రేషన్, డీయాక్టివేషన్ ప్రక్రియలో లోపాలను ఎత్తిచూపుతున్నదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అలాగే, ఆధార్ నంబర్లు దుర్వినియోగం అ?య్యే అవకాశం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.